ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్ కార్యకలాపాలు

ANDHRA PRADESH
LEGISLATIVE COUNCIL DEBATES

అధికార నివేదిక

# OFFICIAL REPORT

**బుధవారము, ఆగస్టు 27, 2008**

**ఐదవ సమావేశము, సంపుటము V నంబరు 2**

**సర్వధారి నామ సంవత్సర శ్రావణ బ. 11.**

**WEDNESDAY, THE 27th AUGUST, 2008**

**FIFTH SESSION, VOLUME V, NO.2**

**5 BHADRA, 1930 SE**

* * * * *

శాసన పరిషత్తు, సచివాలయము
పబ్లిక్ గార్డెన్స్,
హైదరాబాద్ – 500 004.

**LEGISLATURE SECRETARIAT,
PUBLIC GARDENS,
HYDERABAD - 500 004.**

# ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| చైర్మన్ | : | డా. ఎ. చక్రపాణి |
| డెప్యూటీ చైర్మన్ | : | శ్రీ మహ్మద్ జానీ |
| ఉపాధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ వాసిరెడ్డి. వరద రామారావు |
| | | శ్రీ వి. కమలాకర రావు |
| | | డా. రాయపాటి శ్రీనివాస్ |
| | | డా. మసాల పద్మజ |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| ప్రత్యేక కార్యదర్శి | : | శ్రీ కె. గోపాల కృష్ణయ్య |
| అదనపు కార్యదర్శి | : | శ్రీ ఎస్. రాజ సదారామ్ |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ ఎన్ అంజయ్య |
| | | శ్రీ డి. శివరావు |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ ఎం. పాండురంగాచార్య |
| | | శ్రీ ఎం.వి.వి. సత్యానందం |
| | | శ్రీ పి. సీతారాములు |
| | | శ్రీ కె.ఎ. నరసింహరాజు |
| | | శ్రీ డి. నర్శింహులు |
| | | శ్రీ పి. సత్యనారాయణ |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ కె. సుభాష్ చంద్రబోస్ |
| | | శ్రీ డి. సత్యనారాయణ |
| | | శ్రీ ఎ. రాంరెడ్డి |
| | | శ్రీ టి. రాంచందర్ |
| | | శ్రీమతి వి. గిరిజాసుందరి |
| | | శ్రీ ఎస్. జయరాం |
| | | శ్రీ కె. సత్యనారాయణరావు |
| | | శ్రీ కె. జగన్నాథరావు |
| | | శ్రీ మహ్మద్ జహీరుద్దీన్ |
| | | శ్రీమతి ఎ. సాయి లక్ష్మి |
| | | శ్రీమతి ఎస్.ఎ. జ్యోతి |
| | | శ్రీ జి. వెంకట కృష్ణ |
| | | శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు |
| | | శ్రీ జి.ఎల్. నరసింహారావు |
| మార్షల్ | : | శ్రీ ఆర్. సీతారామారావు |
| చీఫ్ రిపోర్టర్ | : | ఎల్. తిరుమలరావు |

* * * * *

# ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు కార్యకలాపములు
## అధికార నివేదిక

### బుధవారము, ఆగస్టు 27, 2008

### విషయ సూచిక

1. సభా కార్యక్రమము ః

వాయిదా తీర్మానము అనుమతి గురించి.

2. నక్షత్రపు గుర్తు గల ప్రశ్నలు – వాగ్రూప సమాధానాలు ః

3. సంతాప ప్రతిపాదన ః

మాజీ శాసన పరిషత్తు సభ్యులు శ్రీ ముదుగంటి కృష్ణారెడ్డి మృతి పట్ల

4. సభా సమక్షంలో ఉంచిన పత్రములు.

5. సభా సమక్షంలో పెట్టిన పత్రము.

6. అర్జీల సమర్పణ ః

7. ప్రత్యేక ప్రస్తావన ః

చేనేత కార్మికుల సమస్యల గురించి.

8. ప్రభుత్వ బిల్లులు ః

I. 2008 ఆంధ్రప్రదేశ్ విశ్వవిద్యాలయాల (సవరణ) బిల్లు

II. 2008 జవహర్‌లాల్ నెహ్రూ వాస్తు శిల్ప శాస్త్ర మరియు లలిత కళల విశ్వవిద్యాలయ బిల్లు.

III. 2008 జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయాల బిల్లు.

9. స్వల్ప వ్యవధి చర్చ ః

ఆరోగ్యశ్రీ మరియు ఇతర ఆరోగ్య కార్యక్రమాల గురించి.

10. అనుబంధము.

* * * * *

**ఆంధ్ర ప్రదేశ్ శాసన పరిషత్తు**
**బుధవారం, తేది. 27, ఆగస్టు, 2008.**

**(సభ ఉ. 10.00 గం. లకు ప్రారంభమైనది. మిస్టర్ ఛైర్మన్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు).**
**సభా కార్యక్రమము**
**వాయిదా తీర్మానము అనుమతి గురించి**

* * *

శ్రీ దాడి వీరభద్రరావు: సార్, ఎడ్జార్న్మెంట్ మోషన్ ఇచ్చాం. చట్ట సభలో బి.సి. కులాలకు 33% రిజర్వేషన్ కల్పించే విషయం గురించి మాట్లాడే అవకాశం ఇవ్వండి. ఒక ప్రత్యేకమైనటువంటి తీర్మానాన్ని ప్రవేశపెట్టాలని కోరుతున్నాం.

మిస్టర్ ఛైర్మన్: రోజు షరామామూలే కదా. ఆ విషయాన్ని మనం తదుపరి take up చేద్దాం. I allowed question on this subject. You can take part on this.

శ్రీ దాడి వీరభద్రరావు: సార్, ప్రభుత్వం కూడా శాసన సభలో తీర్మానం ప్రవేశపెడుతున్నది. 1996లో ఇదివరకే చేయబడినది. మండలిలో ఇప్పుడు చేయాల్సిన అవసరమున్నది. శాసన మండలిలో తీర్మా నం ప్రవేశపెట్టడానికి ముందుకు రావాలని కోరుతున్నాం. ఇది ఎవరి దయాదాక్షిణ్యాలపై ఆధారపడకుండా రాజ్యాంగబద్ధంగా బి.సి. కులాలకు రిజర్వే షన్ కల్పించాలని అన్ని పార్టీలు కలిసి ఆమోదించాలని మేము మా పార్టీ తరుపున కోరుతున్నాం.

మిస్టర్ ఛైర్మన్: బి.సి. రిజర్వేషన్ జి.ఓ. ఏదైతే అమలులో వుందో దాన్ని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు కొట్టేసినప్పుడు, I carried an appeal to the Hon'ble Supreme Court. I put a case in 1971,when Bangladesh war was going on. I stayed eight days in Delhi and got the reservation for G.O. implemented. కాబట్టి ఇది పాతదే. Any how, I admitted the question on this. It is coming before the House within two or three days.

శ్రీ దాడి వీరభద్రరావు: ఈరోజు రిజర్వేషన్పై తీర్మానం చేస్తామని ప్రభుత్వం తరపున చెప్పమనండి సార్.

మిస్టర్ ఛైర్మ న్: త్వరలో దానిపై చర్చిద్దాం. No discussions. I am not allowing this. I will go to next item. I suspend the Question Hour. You have given sufficient focus to the issue. That is enough. Mr. Veerabhadra Rao garu, I have disallowed this motion in the chambers before coming to this. అయినా ఆ విషయాన్ని షరామామూలే చేసారు. Because the issue is so important to every one to the Government and to the people, you have focussed the issue. It is enough. I admitted the Question. It is coming before the House. You can take part. Mr. N.Chinna Rajappa put your Question.

శ్రీ దాడి వీరభద్రరావు: సార్ ప్రభుత్వం ప్రేక్షక పాత్ర పోషిస్తే ఎలా?

(అంతరాయం)

మిస్టర్ ఛైర్మన్ : వీరభద్రరావు గారు, ఈ గయోపాఖ్యానం వద్దండి. Yesterday, we had one hour Meeting in B.A.C. నేను ప్రభుత్వంతో చర్చిస్తాను.

(అంతరాయం)

శ్రీ దాడి వీరభద్రరావు: సార్, ఏది ఏమైనా ఈ విషయంలో ప్రభుత్వం ప్రేక్షక పాత్ర వహిస్తున్నందుకు నిరసనగా మేము సభలో కూర్చుంటున్నాం. వాకౌట్ చేయడం లేదు.

(సభలో నవ్వులు)

**నక్షత్రపు గుర్తు గల ప్రశ్నలు - వాగ్రూప సమాధానాలు**
**కాకినాడ ఓడరేవు భూముల అమ్మకం**

ప్రశ్న నెంబరు. 11 (1443)
శ్రీ నిమ్మకాయల చిన రాజప్ప, శ్రీ మల్లుల లక్ష్మీనారాయణ,

గౌరవనీయులైన మౌలిక సదుపాయాలు, పెట్టుబడులు, ఓడరేవుల శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) కాకినాడ ఓడరేవుల భూములను కొన్ని ప్రైవేటు సంస్థలకు లీజుకిస్తున్న లేదా విక్రయిస్తున్న విషయం వాస్తవమేనా?
ఆ) అయినట్లయితే, ఉద్దేశంతోపాటు భూమిని కేటాయించిన సంస్థ వారీ వివరాలేమిటి?
ఇ) భూముల కేటాయింపు కోసం ఏవేని ఇతర ప్రతిపాదనలున్నాయా? అయితే, ఆ వివరాలేమిటి?

<u>మౌలిక సదుపాయాలు, పెట్టుబడులు, ఓడరేవులు, విమానాశ్రయాలు, సహజవాయువు శాఖ మంత్రి</u>
<u>(శ్రీ ఎం. వెంకట రమణారావు).</u>

అ) లేదండి. కేవలం ఓడరేవుల భూములను కొన్ని ప్రైవేటు సంస్థలకు లీజుకివ్వడమయింది.
ఆ) సంస్థ వారీ వివరాలను సభా సమక్షమందుంచబడినవి. **(అనుబంధం)**
ఇ) లేదండి.

* * *

శ్రీ ఎన్. చిన రాజప్ప: సార్, కాకినాడ పోర్టుకు సంబంధించి పోర్టునానుకొని 240 ఎకరాల భూమి వుంది. 240 ఎకరాలకు కూడా నోటిఫికేషన్ ఇవ్వడం జరిగింది. అందులో 145 మంది కేటాయింపుకు దరఖాస్తు పెట్టుకోవడం జరిగింది. దరఖాస్తులను కూడా సరిగ్గా పరిశీలించకుండా కావల్సిన వాళ్లకు భూమి ఇచ్చారు. అందులో 13 దరఖాస్తులు మాత్రమే కరెక్టుగా వున్నాయి. పోర్టు బేసిన్‌కు సంబంధించిన వారున్నారు. మిగిలినవి బినామీ పేర్లతో వున్నాయి. అందులో ముఖ్యంగా శాసన సభ్యులు,

మంత్రుల తాలుకు వాళ్లకు కేటాయింపులు చేయడం జరిగింది. ఇది చాలా దారుణం. ఆ భూమి విలువ దాదాపు కోటి రూపాయలు వుంటుంది. దాన్ని రూ. 70,000/-లకు లీజ్‌కు ఇవ్వడం జరిగింది. అక్కడ కనీసం లీజు రూ. 3.00 లక్షల వరకు రావడం జరుగుతుంది. దయవుంచి ప్రభుత్వానికి నష్టం కల్గించే విధానాన్ని రద్దు చేసి, లీజ్ రద్దు చేసి మరల అవసరమైతే టెండర్లు పిలువవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎం. వెంకట రమణారావు:సార్, కాకినాడ పోర్టుకు సంబంధించిన భూములకు గతంలో ప్రభుత్వం 2004వ సంవత్సరానికి ముందు ఎవరైతే దరఖాస్తు చేశారో, ఒక నియమ నిబంధన ఏమి లేకుండా దరఖాస్తు చేసిన వారందరికి కేటాయింపు జరిగింది. ఆ విధంగా కేటాయింపు జరిగిన భూములతో పాటుగా దానికి continuity గా 2004వ సంవత్సరం నుండి దాదాపు చాలా దరఖాస్తులు different activitiesకు సంబంధించి ఆ భూములను కేటాయింపు చేయమని చెప్పి, దరఖాస్తులు రావడంతో, రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో ఆ భూములన్నింటిని దరఖాస్తు చేసిన వాళ్లకు vagueగా అలాట్‌మెంట్ చేయడ మనేది కాకుండా, దీనికి సంబంధించి, ఒక కమిటిని ఏర్పాటు చేసి, నియమ నిబంధనలను పాటిస్తే బాగుంటుందని ప్రభుత్వం ఆలోచించి దానిపై గౌరవ ముఖ్యమంత్రి గారి సమక్షంలో నిర్ణయం తీసుకోవడం జరిగింది. దానికి అనుగుణంగానే పరిశ్రమల శాఖ ముఖ్య కార్యదర్శి, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అండ్ ఇన్‌వెస్టుమెంట్ శాఖ ముఖ్య కార్యదర్శి అలాగే పోర్టుకు సంబంధించిన ప్రత్యేక కార్యదర్శి గారు, పోర్ట్ ఆఫీసర్‌లతో కూడిన ఒక కమిటీని ఏర్పాటు చేసి, ఆ భూముల కేటాయింపునకు సంబంధించి కొన్ని గైడ్ లైన్స్‌కూడా ఇవ్వడం జరిగింది. దాని ప్రకారంగా గౌరవ సభ్యులు చెప్పినట్లు సుమారు 145 మంది భూమి కేటాయింపునకు దరఖాస్తులు చేసుకోవడం జరిగింది. దరఖాస్తు చేసుకున్న వాళ్లలో business transactions, bank balance, I.T. turn over తదిత ర అంశాలను పరిగణనలోనికి తీసుకుని, దరఖాస్తులను పరిశీలించి అర్హత వున్నటువంటి కొంత మందికి భూముల కేటాయింపు చేయడం జరిగింది. భూముల కేటాయింపు విషయంలోనూ గతంలో 2004కు ముందు long lease basis మీద రూ. 55,650/-లకు ఎకరం చొప్పున ఫిక్స్ చేసి వుంటే, ఈరోజున అది ఎకరం రూ. 73,000/-లు గా ఫిక్స్ చేయడం జరిగింది. అదే తరహాలో annual leaseకు సంబంధించిన వాళ్లకు మాత్రం గతంలో రూ. 75,000/-లకు ఇచ్చినటువంటి దాన్ని, ఇప్పుడు రూ. 1,21,000/-లకు అక్కడ వున్నటువంటి మార్కెట్ విలువను పరిగణనలోనికి తీసుకుని ఈ రెంటల్ ఫిక్స్ చేయడం జరిగింది. ఈ విధంగా దరఖాస్తులను scrutiny చేసి అర్హత వున్న వాళ్లకే భూమి కేటాయింపు జరిగిందిగాని, అంతకు మించి అక్కడ వేరేవిధమైనటువంటి అవకతవకలు గాని, political influenceకు గాని ఆస్కారం లేకుండా భూమికేటాయింపు జరిగిందని కూడా మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేయుచున్నాను.

శ్రీ ఎన్. చిన రాజప్ప: అధ్యక్షా, మంత్రి గారు చెప్పినది వాస్తవం కాదు. ఎందుకంటే ప్రభుత్వం కేటాయించిన భూములన్నీ ఆ రోజున పది లక్షల విలువ కూడా లేనటువంటి భూములు, ఈ రోజున కోటి రూపాయలు విలువ చేస్తాయి. ప్రస్తుతం మార్కెట్ విలువ ప్రకారం రూ. 3.00 లక్షలు ఎకరం చొప్పున లీజ్ రావడానికి వీలుంటే, కేవలం ప్రభుత్వానికి రూ. 75,000/- లు మాత్రమే ఎకరానికి లీజ్ రావడం జరుగుతుంది. అంతే గాకుండా మంత్రిగారు ముఖ్యమంత్రి గారి ఆధ్వర్యంలో కమిటి అని చెప్పారు. కానీ, అక్కడ కేటాయింపులు జరిగినవన్నీ కూడా బోగస్ కంపెనీలు, అడ్రస్సులు సరిగాలేని కంపెనీలని మీ దృష్టికి తీసుకువస్తున్నాను. మేము వాటిని తగిన ఆధారాలతో సహా బుజువు చేయడానికి సిద్ధంగా వున్నాం.

శ్రీ ఎం. వెంకట రమణా రావు : అధ్యక్షా, ఎవరెవరికైతే భూములను అలాట్ చేశామో, వాళ్లకు సంబంధించిన సమాచారం గౌరవ సభ్యులకు అందజేయడం జరుగుతుంది. దాని ప్రకారం అందులో అవకతవకలు జరిగినట్లు వుంటే వారు ప్రాపర్ వే లో వాటిని మా దృష్టికి తీసుకువచ్చినట్లయితే మేము విచారణ జరిగి తప్పనిసరిగా చర్య తీసుకోవడానికి మాకు ఏ విధమైనటువంటి అభ్యంతరం లేదని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. అలాగే రెంటల్ ఫిక్జేషన్‌కు సంబంధించి గతంలో వున్నటువంటి దాన్నే బేరీజు వేసుకుని చేయడం జరిగింది. అప్పుడు ఫిక్స్ చేసిన రేట్లు చాలా తక్కువగా వున్నాయని, రేట్లు పెంచితే బాగుంటుందని కమిటి సూచించడంతో, ఆ రేట్లను రివైజ్ చేసే విషయమై ప్రస్తుతం ఫైల్ సర్క్యులేషన్‌లో వున్నది. సాధ్యమైనంత త్వరలోనే గతంలో కేటాయింపు చేసిన వాళ్లకు గానివ్వండి, క్రొత్తగా భూములు కేటాయింపు చేసిన వాళ్లకు గానివ్వండి, అక్కడ ప్రస్తుతం వున్నటువంటి మార్కెట్ విలువ ఆధారంగా రెంటల్‌ను పెంచడం జరుగుతుందని గౌరవ సభ్యులకు మీ ద్వారా తెలియజేస్తున్నాను.

శ్రీ ఎ. రేవంత్ రెడ్డి : అధ్యక్షా, మంత్రి గారిని మేము సూటిగా అడిగేదేమిటంటే పోర్టు భూములకు సంబంధించి అలాట్ చేసిన కంపెనీలన్నీ తప్పుడు చిరునామాలు ఇచ్చాయి. అంటే కాకినాడలో పనిచేస్తున్నట్టు, కాకినాడ చుట్టుప్రక్కల గ్రామాల్లో వున్నట్టు ఇచ్చిన చిరునామాలతో కంపెనీలు అక్కడ వున్నాయి. మేము స్పష్టమైన ఆధారాలతో లిఖితపూర్వకంగా మంత్రి గారి దృష్టికి తీసుకువస్తాం. అట్లా తప్పుడు చిరునామాలు ఇచ్చినటువంటి కంపెనీల లీజ్‌ను రద్దుపరుస్తారా ? అనే విషయంలో స్పష్టమైన సమాధానం చెప్పవలసిందిగా మీ ద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాం.

శ్రీ ఎం. వెంకట రమణా రావు : అలాంటి సమాచారాం ఏదైనా వుంటే, దాన్ని మా దృష్టికి తెచ్చినట్లయితే దాన్ని సంబంధించిన కమిటీకి రెఫర్ చేసి, అవకతవకలు వున్నట్లు తేలితే చర్య తప్పనిసరిగా తీసుకోవడానికి ప్రభుత్వానికి ఏ విధమైన అభ్యంతరం లేదని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

MR. CHAIRMAN : Next Question by Mr. B.Kamalaker Rao.

## CREATION OF DISASTER RESPONCE FORCE

Starred Question No.12(1498) Sri B.Kamalaker Rao

Will the Chief Minister be pleased to state:

a) Whether there is any proposal to create a State Disaster Response Force to come to the rescue of the public when cyclones, earthquakes and bomb blasts occur; and

b) If so, state at which the said proposal stands at present ?

Minister for Revenue (Sri Dharmana Prasada Rao)

a) No Sir,

b) Does not arise.

SRI B.KAMALAKER RAO: Sir, the Central Government has advised the State Government for creation of 'Disaster Management Force' of the States at its own, because the Central Government has got such force with 8 Battalions. They have advised the State Government also to create 'Disaster Response Force' for taking care of eventualities like Bomb blasts, heavy floods , cyclone and such other things. We are aware that in the State Government an authority has been created, where Chief Minister is the Chairman. But, this is the specific force, we have got greyhounds force in Police which is taking care of extremist activities and set an example to other states. why are we lagging behind in creating this force , when there is a strong suggestion from the Central Government?

MR.CHAIRMAN: Mr.Kamalaker Rao, you have named 'State Disaster Response force: The word that is in circulation is "Management".

SRI B.KAMALAKER RAO: Right Sir, This is the word suggested by the Central Government. The Central Government specifically created a force, which is called 'Disaster Response Force' with 8 Battalion under the Home Ministry. They have advised State also to create such force at the State level. It is still pending, I just want to know from the Government why it is pending and why they are delaying it?

ఉ. 10.10

శ్రీ ధర్మాన ప్రసాద రావు : సార్, కేంద్ర ప్రభుత్వం డిసాస్టర్స్ మేనేజ్‌మెంటు యాక్టు అని 2005 లో ఒక యాక్టు తీసుకువచ్చింది. ఈ యాక్టు తాలూకు లక్ష్యం సమర్ధవంతంగా ఈ విపత్తులను ఎదుర్కోవడం. నేషనల్ స్థాయిలో ఒక సంస్థ ఏర్పడింది. ఆ చట్టానికి అనుబంధంగా రాష్ట్రంలో కూడా ఈ మేనేజ్‌మెంట్ సంస్థలను ఏర్పాటు చేయడం జరిగింది. జిల్లాలలో కూడా ఏర్పాటు చేయడం జరిగింది. ఈ చట్టం ఆంధ్రప్రదేశ్‌లో శీఘ్రంగా అమలు జరుగుతోంది. గౌరవ సభ్యులు కమలాకర రావు గారు అడిగింది, స్టేట్ లెవెల్లో రెస్పాన్స్ ఫోర్సును ఏర్పాటు చేస్తారా అని. 2006 నవంబరులో కేంద్ర ప్రభుత్వం ఉన్నతాధికారులతో సమావేశం జరిపినపుడు వారు సలహా ఇచ్చారు. నేషనల్ లెవెల్లో ఉండే డిసాస్టర్స్ రెస్పాన్స్ ఫోర్సు రీజినల్ స్థాయిలో చెన్నయ్‌లో ఉందని, దానిని ఉపయోగించుకుంటూ జిల్లాలలో సిబ్బందికి శిక్షణ ఏర్పాటు చేసుకోవాలనీ అన్నారు. వారి సలహాను అనుసరించి జిల్లాలలో ఐదుగురు సభ్యులతో ఒక ఫోర్సును ఏర్పాటు చేయడానికి, స్టేట్ లెవెల్లో కాకుండా జిల్లాలలో ఫస్టు ఫేజ్‌లో చేస్తున్నాము. సభ్యులు చెప్పింది, స్టేట్ లెవెల్లో పరిశీలనలో ఉంది. హోమ్ డిపార్టుమెంటు సీరియస్‌గా దీనిని పరిశీలన చేస్తోంది. తగిన సిఫారసులు వచ్చేక ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుంది. జిల్లా స్థాయిలో మాత్రం ఇలాంటి టీమును ఏర్పాటు చేసి ఐదుగురు సభ్యులతో రెవెన్యూ, ఫైర్ సర్వీస్, పోలీసు డిపార్టుమెంట్సుతో ఏర్పాటు చేసి, శిక్షణ ఇచ్చి , జిల్లాలలో దీనిని ఉపయోగించుకుంటున్నాం. నేషనల్ లెవెల్లో డిసాస్టర్స్ ఫోర్సు ఏదైతే ఉందో ఆ ఫోర్సును ఉపయోగించుకోమని సలహా ఇచ్చారు. ఆ సలహాను పాటిస్తున్నాము. స్టేట్ లెవెల్లో ఏర్పాటు చేయడానికి ఫినాన్షియల్ బర్డెన్స్ ఉంటాయి. అది సీరియస్ కన్సిడరేషనులో ఉంది. తగిన సందర్భంలో సభ్యులకు తెలియజేస్తాము.

SRI B.KAMALAKER RAO: Sir, in fact, it is a special force. What Minister is talking about is general force at district level. There it is an authority, which gives

directions and guidances and all that. Here, this force is consisting of specialists, who can take care of bomb blasts, with great swimmers, who can take care of floods, when people get into water, like it happened in Polavaram. So, there these people are involved in taking care of the emergency situations. What I understand from this is, there is some delay from the Finance Minister's side, because it involves some financial expenditure. For every new avenue, for every new creation of organizations, certainly finances are needed. We have unforeseen dangers, like bomb blasts and floods in Hyderabad.

MR.CHAIRMAN: Come to the supplementary.

SRI B. KAMALAKER RAO: What is the time frame for creation of this force, I only request the Minister, because in that three Ministries are involved, Home Ministry, Revenue Ministry as well as Finance Ministries. I would only ask through you sir, that whether our Minister would take care of coordinating these Ministries and put forward the case forcibly to the Government and get it cleared in a couple of months, or does it takes more time.

శ్రీ ధర్మాన ప్రసాదరావు : రాష్ట్ర స్థాయిలో ఏర్పడిన సంస్థలో ముఖ్యమంత్రి గారే ఛైర్‌పర్సన్‌గా ఉన్నారు కనుక సందర్భం వచ్చినపుడు ఆ స్థాయిలో డిస్కస్ చేసి, తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ప్రభుత్వ సీరియస్ కన్సిడరేషనులో ఉంది. దీనిని సీరియస్ కన్సిడరేషనులో తీసుకుంటున్నామని మనవి చేస్తున్నాను.

శ్రీ చుక్కా రామయ్య : డిసాస్టర్స్ మేనేజ్‌మెంట్ కోసమై ముఖ్యమంత్రి గారి ఆధ్వర్యంలో ఒక కమిటీ వేశామని చెబుతున్నారు. ఢిల్లీ తర్వాత హైదరాబాదు చాలా సెన్సిటివ్ ఏరియాగా పరిగణింపబడుతోంది కాబట్టి, ఈ పరిస్థితులను గమనించి ఒక వైస్ ఛైర్మన్ పోస్టును ఒకదానిని క్రియేట్ చేసి, పెరమనెంటుగా ఈ డిసాస్టర్స్ మేనేజ్‌మెంట్‌ను చూసే ఉద్దేశ్యం ప్రభుత్వానికి ఉందా అని నేను అడుగుతున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాదరావు : నేషనల్ డిసాస్టర్స్ మేనేజ్‌మెంటు యాక్ట్‌కు అనుబంధంగా వచ్చింది ఇది. ఆ చట్టంలో ఏది వుంటే అదే చేయాల్సి వుంటుంది. నేషనల్ అథారిటీ ఒకటి, స్టేట్ అథారిటీ ఒకటి. ఛైర్ పర్సన్‌గా ముఖ్యమంత్రి గారు ఉండి రెవెన్యూ, హోం మరియు ఇతర మినిస్ట్రీస్ సబ్ కమిటీస్ ఉంటారు. చట్టానికి అనుబంధంగా ఉంటుందే తప్ప, చట్టంలో లేని దానిని ఇన్‌కార్పొరేట్ చేయడానికి స్కోప్ ఉండదు. మినిస్ట్రీస్ ఉంటాయి కాబట్టి వాటిని ఉపయోగించుకోడానికి సిద్ధంగా ఉన్నాం.

శ్రీ చుక్కా రామయ్య : చట్టంలో ఉన్న విషయమే నేను ఉదహరిస్తున్నాను. వైస్ ఛైర్మన్ అంటే అందరితో కోఆర్డినేట్ చేయాల్సి ఉంటుంది. పెరమనెంటుగా ఈ పోస్టును క్రియేట్ చేసే అభిప్రాయం మీకు ఉందా అని అడుగుతున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాదరావు : ఈ విషయాన్ని ఎగ్జామిన్ చేస్తాము.

<u>ఎ.పి.ఎల్. కార్డు ఉన్న వారికి నిత్యావసర వస్తువుల సరఫరా</u>

ప్రశ్న నెం. 13(1847)

శ్రీ దాచూరి రామిరెడ్డి, డా. కె. నాగేశ్వర్, శ్రీ విటాపు బాలసుబ్రమణ్యం :

గౌరవనీయులైన ఆహార, పౌర సరఫరాల శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ. దారిద్ర్య రేఖకు ఎగువన (ఎ.పి.ఎల్) ఉన్న కార్డుదారులకు ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా నిత్యావసర వస్తువులు పంపిణీ చేసేందుకు ప్రభుత్వం పరిశీలిస్తున్నదా;

ఆ. అయి తే, ఆ వివరాలేమిటి?

**<u>వినియోగదారు వ్యవహారాలు, ఆహార, పౌర సరఫరాల శాఖ మంత్రి (శ్రీ కాసు వెంకట కృష్ణారెడ్డి) :</u>**

అ. అవునండీ.

ఆ. దారిద్ర్య రేఖకు ఎగువన ఉన్న కార్డుదారులకు కేజి ఒక్కింటికి రూ.7.00 వంతున గోధుమలను సరఫరా చేయడమవుతున్నది. తలకు 10 కేజీల చొప్పున.

శ్రీ దాచూరి రామిరెడ్డి : అధ్యక్షా, మంత్రి గారిచ్చిన సమాధానంలో కేవలం గోధుమలను మాత్రమే ఇస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో కొత్తగా తీసుకున్న నిర్ణయం వల్ల 80 శాతం మంది పాపులేషన్ వైట్ కార్డులలోకి మారిపోయారు. గ్రామాలలోను, డీడీఆర్సీ మీటింగ్సులోనూ చూసినపుడు, బోగస్ కార్డులు పోగా కేవలం ఎంప్లాయీస్ మాత్రమే ఈ కేటగిరిలోకి వస్తున్నారు. పెరిగిన ధరలు అందరికీ సమానంగానే ఉన్నాయి. కాబట్టి మీరు ఎ.పి.ఎల్. వాళ్లకిచ్చే వస్తువులు డిఫరెంట్ రేట్సు అయినా ఉద్యోగులకు ఉపయోగపడే విధంగా గోధుమలతో బాటు, బియ్యం, పప్పులు, నూనె, చక్కెర ఇచ్చే ఆలోచన చేస్తారా?

శ్రీ కాసు వెంకట కృష్ణారెడ్డి : తప్పకుండా ఈ సూచనను పరిశీలిస్తాము. ప్రస్తుతం అయితే రాష్ట్రంలో పేద వర్గాలు ఎస్సి, ఎస్టి, బిసి, మైనారిటీ వర్గాలు అందరినీ దృష్టిలో ఉంచుకుని ఆహార భద్రత కల్పించాలనే ఉద్దేశ్యంతో కిలో రెండు రూపాయల బియ్యం పథకం తేది 9-4-2008 నుంచి ప్రవేశపెట్టడం జరిగింది. ఈ పథకం ద్వారా ఒక కోటీ 88 లక్షల కుటుంబాల వారికి ప్రయోజనం కల్పించే కార్యక్రమం చేశాము. 2 లక్షల 97 వేల లక్షల టన్నుల బియ్యం రాష్ట్రం నలుమూలలా పంపిణీ చేస్తున్నాము. రాష్ట్ర ప్రభుత్వ బడ్జెట్‌లో ప్రత్యేకంగా రూ.1980 కోట్లు కేటాయించడం జరిగింది. అంతేకాకుండా దారిద్ర్యరేఖకు ఎగువ, దిగువ ఉన్న వారికి పట్టణాలలో గోధుమలను రూ.7 కు పంపిణీ చేయడమే కాకుండా ఈ మధ్య జాయింట్ కలెక్టర్స్‌కు ఆర్డరు చేయడం జరిగింది. సంబంధిత మిల్లర్సుతో మాట్లాడి, 100 సెంటర్సు రైతు బజార్లలో ప్రత్యేక కౌంటర్సు ఏర్పాటు చేసి, ఎగువ తరగతి వారు కూడా కొనుగోలు చేసే సౌకర్యం కల్పించడం జరిగింది. APL వారికి కూడా.

డా. కె. నాగేశ్వర్ : అ ధ్యక్షా, మంత్రి గారిచ్చిన సమాధానంలో గోధుమలు ఇస్తున్నామన్నారు. రాష్ట్రంలో బియ్యం తింటున్నారు. మరి గోధుమలు ఇస్తే, డైట్ కంట్రోల్ కోసం ఏమన్నా ఇస్తున్నారేమో నాకు తెలియదు. దయచేసి మేము అడిగేది అర్థం చేసుకోండి. పదేళ్లలో పెరగాల్సిన ధరలు ఏడాదిలో పెరిగాయి. ఏడాదిలో పెరగాల్సిన ధరలు నెలలో పెరిగాయి. ఒక లిస్ట్ ఆఫ్ థింగ్స్, నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ న్యూట్రిషన్ వాళ్లు సమతుల్య ఆహారం ఏమిటనేది డైట్ లిస్ట్ ఇచ్చారు. ఆ డైట్ కి కావలసిన పప్పుదినుసులు, నూనె వంటివి, మంత్రి గారు ఆహార భద్రత అని చెప్పారు కాబట్టి, ఆ ఆహార భద్రత ఎలా వస్తుందనేది నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ న్యూట్రిషన్ వారు చెప్పారు. అందులో ప్రిస్క్రైబ్ చేసినవైనా మీరు ఎ.పి.ఎల్. వారికిస్తారా? లేకపోతే ఎ.పి.ఎల్. వారు బి.పి.ఎల్. వారుగా మారే ప్రమాదం ఉంది అధ్యక్షా.

శ్రీ కాసు వెంకట కృష్ణారెడ్డి : ఈ మధ్యకాలంలో ముఖ్యమంత్రి గారు ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి, రాష్ట్రంలో ఉన్న ఇంకా కొన్ని కుటుంబాలకు ఈ ప్రక్రియ ద్వారా ఆహార భద్రత కల్పించాలన్న సదుద్దేశ్యంతో ఇన్‌కం పెంచడం కూడా జరిగింది. రూ.75 వేలు పట్టణాలలో, రూ.60 వేలు గ్రామాలలో పెంచడం జరిగింది.

ఉ.10.20

తద్వారా ప్రాసెసింగ్ జరుగుతోంది. ఈ ప్రాసెస్ ద్వారా పింక్ కార్డ్‌లను వైట్ కార్డులుగా మార్చడానికి అవకాశం ఉందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. రాష్ట్రంలో అన్ని జిల్లాలో కలిపి 925 సెంటర్లను, రైతు బజారు కౌంటర్స్‌కి అదనంగా ఓపెన్ చేశాము. శ్రీకాకుళంలో 51 కౌంటర్లు, విజయనగరంలో 91 కౌంటర్లు, విశాఖపట్టణంలో 119 కాంటర్లు, ఈస్ట్ గోదావరిలో 129 కౌంటర్లు వెస్ట్ గోదావరిలో 230 కౌంటర్లు, కృష్ణా జిల్లాలో 32 కాంటర్లు, గుంటూరులో 18 కౌంటర్లు ప్రకాశంలో 3కౌంటర్లు, నెల్లూరులో మూడు కౌంటర్లు, చిత్తూరులో 5కౌంటర్లు, కడపలో 16 కౌంటర్లు, అనంతపూర్‌లో 7కౌంటర్లు, మహబూబ్‌నగర్‌లో 6కౌంటర్లు, , రంగారెడ్డి జిల్లాలో47కౌంటర్లు, హైదరాబాద్‌లో 35కౌంటర్లు, మెదక్‌లో 6కౌంటర్లు, , నిజామాబాద్‌లో 14కౌంటర్లు, అదిలాబాద్‌లో 11కౌంటర్లు, వరంగల్‌లో 14కౌంటర్లు, ఖమ్మంలో 55కౌంటర్లు, నల్గొండలో20కౌంటర్లు మొత్తం 925 కౌంటర్స్‌ని ప్రారంభించడం జరిగింది. సూపర్‌ఫైన్ వెరైటీ బియ్యాన్ని 18 రూపాయలకు, గ్రేడ్ ఏ వెరైటీ బియ్యం 16 రూపాయలకు, కామన్ వెరైటీ బియ్యం 14 రూపాయలకు పంచడం జరుగుతోంది. సుమారు 10049 క్వింటాళ్ల సూపర్‌ఫైన్ బియ్యం పంచడం జరిగింది. 14,879 క్వింటాళ్ల బియ్యం 16 రూపాయలకు పంచడం జరిగింది. 8044 క్వింటాళ్ల కామన్ వెరైటీ పండడం జరిగింది. It is a beginning process. ఇది ఉన్నతమైన సభ. ఈ సభ సభ్యులు శని, ఆది వారాలైన శెలవు రోజుల్లో హైదరాబాద్‌లోని మీ మీ ప్రాంతాల రైతు బజార్లకు వెళ్లి చూసి, అక్కడ చిన్న చిన్న లోటుపాట్లు ఏవైనా ఉంటే వాటిని గమనించి తెలియజేస్తే, వాటిని సరిదిద్దుతాము. అప్పుడు వినియోగ దారునికి వెసలు బాటు కల్పించినట్లు అవుతుందని తెలియజేస్తున్నాను.

మిస్టర్ ఛైర్మన్ : అబౌవ్ బి.పి.ఎల్. వారికి సంబంధించి, నాగేశ్వర్ గారు అడిగిన మిగతా ఎస్సెన్షియల్ కమాడిటీస్ గురించి సమాధానం చెప్పండి.

SRI KASU VENKATA KRISHNA REDDY : We will examine it. ఒక కోటి 85 లక్షల కుటుంబాల వారికి మేము ఆల్‌రెడీ 930 సెంటర్స్‌లో రెడ్ గ్రామ్ దాల్ ఇస్తున్నాము. పామ్ ఆయిల్ ఇస్తున్నాము.

(అంతరాయం)

ఇప్పటి వరకు 33,770 క్వింటాళ్ల బియ్యాన్ని పంపిణీ చేయడం జరిగింది. అలాగే 28101 క్వింటాళ్ల రెడ్ గ్రామ్ దాల్‌ని పంపిణీ చేయడం జరిగింది. 20890 క్వింటాళ్ల పామ్ ఆయిల్‌ని, బ్లాక్ గ్రామ్ దాల్ 54268 క్వింటాళ్లు, గ్రీన్ గ్రామ్ 34,262 క్వింటాళ్లు, బెంగాల్ గ్రామ్ ఒక లక్షా14వేల83 క్వింటాళ్లను పంపిణీ చేయడం జరిగింది.

శ్రీ దాచూరి రామిరెడ్డి : అధ్యక్షా, జిల్లా మొత్తంలో రెండు మూడు సెంటర్స్‌లోనే బియ్యం అమ్ముతున్నారు. ఆ రెండు, మూడు సెంటర్లలోనే అమ్మితే ప్రజలు ఆ బియ్యాన్ని కొనుగోలు చేసుకొంటారా? ఈ విధంగా చేయడం వల్ల బ్లాక్ మార్కెట్ పెరుగుతుంది. ప్రతి చౌక ధరల డిపోలో కేలో రూ.17కో, రూ.18కో పెట్టి అమ్మితే బాగుంటుంది.

శ్రీ డి.రాజేశ్వరరావు : తెలంగాణా ప్రాంతంలోని నిజామాబాద్, కరీంనగర్, నల్గొండ జిల్లాలో సోనా మసూరి పండుతోంది. రైస్ మిల్లర్లు సూపర్‌ఫైన్ రైస్‌ని మాత్రమే మిల్లింగ్ చేస్తున్నారు. ఆ మిల్లర్స్, ఆ రైస్‌ని పర్చేజ్ చేయడం లేదు. అది రైతుల దగ్గరే ఉంటోంది. పేరే రైస్ ఎక్స్‌పోర్ట్ చేయడం వల్ల వాటి రేటు పెరుగుతోంది. ఈ సోనా మసూరి, వడ్లు కర్నూలు, తెలంగాణా ప్రాంతంలో పండుతున్నాయి. వాటిని పర్చేజ్ చేసి మిల్లింగ్ చేయడానికి, డైరెక్టుగా మార్కెట్‌లో అమ్మడానికి మిల్లర్లు సిద్ధంగా ఉన్నారు.

మీరు బ్యాన్ పెట్టడం వల్లే ఈ సోనా మసూరి బియ్యాన్ని చేయడం లేదు. దీన్ని మిల్లర్స్ పర్చేజ్ చేసుకొని ఓపెన్ మార్కెట్‌లోకి తెస్తే బాగుంటుందని మంత్రి గార్ని కోరుతున్నాను.

SRI KASU VENKATA KRISHNA REDDY : We will examine it.

ప్రశ్న1677

14

ఆంధ్రప్రదేశ్ శాసనపరిషత్తు
5వ సమావేశం, 2008.

ప్రశ్న నెం. 1677 శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి,
ఎం.ఎల్.సి.,

గౌరవనీయులైన హోం శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

ఎ) రాష్ట్రంలో వైట్‌కాలర్ నేరాలు పెరుగుతున్న విషయం వాస్తవమేనా;

బి) గోల్డ్‌క్వెస్ట్ అనే పేరుతో అనేక అమాయక ప్రజలను మోసం చేసిన విషయం కూడా వాస్తవమేనా;

సి) అయితే, వేరే ఇతర వైట్‌కాలర్ నేరాలు ప్రభుత్వ దృష్టికి వచ్చాయా;

డి) ఈ విషయంలో తీసుకున్న చర్య ఏమిటి?

హోం శాఖ మంత్రి (శ్రీ కె. జానారెడ్డి)

సమాధానం

ఎ) అవునండీ.

బి) అవునండీ.

సి) అవునండీ.

--2--

డి) గోల్డ్‌క్వెస్ట్ కంపెనీపై ఈ క్రింద పేర్కొన్న విధంగా క్రిమినల్ కేసులు నమోదు చేయడమయింది.

| సంవత్సరం | నమోదు అయిన కేసుల సంఖ్య | అరెస్ట్ చేయబడిన వ్యక్తుల సంఖ్య | విచారణలో ఉన్న కేసుల దశ. |
|---|---|---|---|
| 2007 | 1 | -- | 1 |
| 2008 | 17 | 47 | 17 |

* వైట్‌కాలర్ నేరాలు (గోల్డ్‌క్వెస్ట్ కంపెనీ) చేసిన నేరస్తులపై కేసులు నమోదు చేసి వారిని తక్షణమే అరెస్టు చేయాలని యూనిట్ అధికారులందరికీ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.

* రాష్ట్రంలోని వైట్‌కాలర్ నేరస్తులపై నిఘా ఉంచడమయింది.

* ఐజిపి ర్యాంకు ఆఫీసర్ నేరు పర్యవేక్షణలో ప్రజా ప్రాముఖ్య వైట్‌కాలర్ నేరాల నమోదు, పరిశోధన కోసం సిఐడిలో వేరుగా ఒక ఆర్థిక నేరాల విభాగం పని చేస్తున్నది.

(పై సమాధానం గౌరవనీయులైన హోంశాఖ మంత్రిగారి ఆమోదం పొందింది.)

యు.ఓ.నోటునెం. 26046/న్యాయ.II/ఎ2/2008, తేది: 25.8.2008.

D3.270808

శ్రీ పొంగులేటి సుధాకరరెడ్డి: అధ్యక్షా, రాష్ట్రంలో వైట్ కాలర్ నేరాలపైన గోల్ క్వెస్ట్ సంస్థకుసంబంధించిన విషయాల గురించి చెప్పారు. విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వారితో నిఘాపెట్టి వీటిని అరికట్టాలి. ఆకర్షణీయమైన ఫైనాన్స్ మరియు ఇంట్రస్ట్ రేట్లు అని చెప్పి కొద్ది రోజుల తరువాత బోర్డు తిప్పేస్తున్నారు. ఆమ్‌వే, వీ కేర్ నెట్‌వర్కింగ్ వంటి తదితర సంస్థలు మల్టీ లెవల్ మార్కెటింగ్ కంపెనీలు నిర్వహిస్తున్నాయి. ఇవన్నీ Insurance Regulatory Development Authority (IRDA) తో టై అప్ చేసుకొని, ఇన్స్యూరెన్స్‌ని దొంగ ఇన్స్యూరెన్స్ ద్వారా క్లేమ్ చేస్తూ, దొంగ ఇన్స్యూరెన్స్ కంపెనీలు లబ్ది పొందుతున్నాయి. ఇవి ప్రజలతో ఆడుకొంటున్నాయి. హోం శాఖ మంత్రి గారు ఎస్.పి. సిటీ పోలీసు కమీషనర్స్‌తో ప్రతి నెల సమావేశాలు నిర్వహించి, వీటిపై రెవ్యూ చేసి చర్యలు గైకొనాలని కోరుతున్నాను. శ్రీ ఎక్విప్‌మెంట్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ, ఏజిల్ అనే ఒక మోడల్‌ని తీసుకువచ్చి శిల్ప కళావేదికలో నృత్యం చేయించింది. సంస్థ పేరు మేము ఎప్పుడూ వినలేదు. వీరు ఫైనాన్స్ మీద హౌసింగ్, టు వీలర్, కార్, కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్ వంటి వస్తువులు కొనుక్కున్నా, వస్తువుకు మీరే వడ్డీ రేట్లు నిర్ణయించుకోవచ్చని పెట్టారు. దీనికి గాను 800 మంది బిడ్డర్స్ రాగా అందు ఆరు వందల కోట్లకు పైగా బిజినెస్ జరిగింది. మీరు వైట్ కాలర్ నేరాలపై పోలీసు శాఖ పెద్ద ఎత్తున చర్యలు చేపట్టి నిరోధించాల్సిన అవసరం ఉంది. హోం మంత్రి గారు పోలీస్ శాఖను అలర్ట్ చేసి మానీటరింగ్ చేసి వైట్ కాలర్ అఫెన్సెస్‌పై చర్యలు చేపట్టాలని కోరుతున్నాను.

డా. కె. నాగేశ్వర్ : అధ్యక్షా, ఆమ్‌వే నుండి గోల్డ్ క్వెస్ట్ వరకు మనీ సర్క్యులేషన్ స్కీమ్స్, మల్టీ లెవల్ మార్కెటింగ్ గా తయారై సోషల్ డిజార్డర్‌గా మారిపోయింది. 80,90 దేశాల్లో ఇదో పెద్ద సమస్యగా తయారైంది. మన రాష్ట్ర ప్రభుత్వం చాలా కష్టపడి, వీటి విషయమై పోరాటం చేస్తే, లీగల్ లూప్‌హోల్స్‌ని వినియోగించుకొని వారు బ్రతుకుతున్నారు. మీరు మల్టీ లెవల్ మార్కెటింగ్ సిస్టం కంపెనీలను నిషేధించండి. మనీ సర్క్యులేషన్ చట్ట విరుద్ధం. వీటిని పూర్తిగా నిషేధించడానికి మీరు ఏమి చేస్తున్నారు. మీరు కొత్తగా ఒక సమగ్ర చట్టాన్ని తీసు కువచ్చి, మల్టీ లెవల్ మార్కెటింగ్ ని పూర్తిగా నిషేధించే ఆలోచన ప్రభుత్వానికి ఉందా? మీరు చట్టం చేస్తేనే వాటిని నిషేధించే పరిస్థితి వస్తుందని తెలియజేస్తున్నాను.

ఉ.10.30

శ్రీ చుక్కా రామయ్య : అధ్యక్షా, వైట్ కాలర్ క్రైమ్సును విచారణ చేయడంలో చాలా ఆలశ్యం జరుగుతున్నది. దీనికి ప్రధానమైన కారణం పోలీసు వారికి ఈ వైట్ కాలర్ క్రైమ్సుకు సంబంధించి ఎక్కువ పరిజ్ఞానం లేకపోవడం మూలంగా దానిని తెలుసుకుని విచారణ చేసే సరికి చాలా సమయం పడుతున్నది. కాబట్టి డిపార్టుమెంటులోపట ఈ విషయమై ఒక ప్రొఫెషనల్ నిఘా పెట్టడానికి ఒక స్పెషలైజ్‌డ్ ఏజెన్సీని ఏదైనా సృష్టించాలని ప్రభుత్వానికి ఏమైనా అభిప్రాయం వున్నదా ?

శ్రీ కె. జానారెడ్డి : అధ్యక్షా, క్షమించాలి. సభ్యులు ఇచ్చిన సూచనలన్నీ కూడా ఆల్‌రెడీ చేస్తున్నట్లుగా నా సమాధానంలో వున్నది. కాని అది నేను చెప్పడంలో నేను పూర్తి చేయలేదు. ఈ గోల్డు క్వెస్టు కంపెనీ విషయానికి సంబంధించి యిచ్చిన ప్రశ్నకు ఇచ్చిన సమాధానంలో , నేను గోల్డు క్వెస్టుకు సంబంధించి తీసుకున్న చర్యలను గురించి తెలియజేస్తూ , ఇప్పటి వరకూ 47 మందిని అరెస్టు చేశాం. 17 మంది మీద కేసులు నమోదు చేయడం జరిగిందని తెలియజేస్తున్నాను. దానితోబాటు ఈ వైట్ కాలర్ నేరాలను కఠినంగా అణచివేయడానికి ఈ రాష్ట్రంలో నేరస్థులపై నిఘా వుంచడం జరిగింది. అంతేగాకుండా నేరస్థులపై కేసులపై నమోదు చేసి తక్షణమే వారిని అరెస్టు చేయాలని అన్ని యూనిట్ అధికారులకు రాష్ట్ర వ్యాప్యంగా మేము

తెలియజేస్తూ మానిటరింగ్ చేస్తున్నాం. దానితో బాటు మీరందరూ సూచించినట్లుగా ఆల్‌రెడీ సిఐడి డిపార్టుమెంటులో ఐజిపి ర్యాంకు ఆఫీసరును ప్రత్యేకించి నియమించి ఆయన పర్యవేక్షణలో ఈ కేసులను పరిశోధన చేయడానికి, రిజిస్టరు చేయడానికి ఏర్పాటు చేస్తున్నాం . అదేవిధంగా ఎకనామిక్ అఫెన్సు వింగ్ అనే దానిని బలోపేతం చేయడానికి ఈ మధ్య సిబ్బందిని కూడా పెంచడం జరిగింది. ఆధునిక టెక్నాలజీని పొంది కేసులను అన్వేషణ చేసేందుకు, పరిశోధించేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దానికి అనుగుణంగా ఇప్పటికే చర్యలు తీసుకోవడం జరిగింది. సభ్యులు సూచించినట్లుగా ఇంకా దీనిని బలోపేతం చేసే ప్రయత్నంలో మేం వున్నాం .

నాగేశ్వర్ గారు అడిగినట్లుగా బ్యానింగ్ విషయంలో ఆల్‌రెడీ, ప్రైస్, చిట్స్ అండ్ మనీ సర్క్యులేషన్ స్కీమ్స్ మీద బ్యానింగ్ వుంది. 1978 యాక్టు వుంది. దానిని అనుసరించి ఇప్పుడు కేసులు నమోదు చేస్తున్నాము. అయితే, అందులో వున్నటువంటి కొన్ని ల్యాప్సెస్‌నో లేక ఇతర విషయాలనో చూసి కోర్టు స్టేస్ ఇవ్వడమో లేక కోర్టు వివిధ ఆర్డర్సు పాస్ చేయడం జరుగుతోంది. వీటన్నింటినీ సరి చేయడానికి మేము ప్రయత్నం చేస్తాము. ఆల్‌రెడీ బ్యాన్ వుంది. అయినా, ఆ బ్యాన్‌ను ఇంపోజ్ చేయడానికి మేం ఇంకా కఠినంగా చర్యలు తీసుకుంటున్నాం . చట్టంలో మార్పులు చేస్తున్నాం .

అధ్యక్షా, గౌరవ సభ్యులు నాగేశ్వర్ గారు చెప్పినట్లుగా ఈ యాక్టుకు అనుగుణంగా చేయవలసిన సవరణలు గాని, సూచనలు గాని మాకు వారు లెటర్ ద్వారా పంపిస్తే వాటిని పరిశీలించడంతో బాటు అవసరం అయితే , సభ్యులను పిలిపించి , వారితో ఆలోచించి, చర్చించి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ చేరుపల్లి సీతారాములు : అధ్యక్షా, అసలు ఈ వైట్ కాలర్ నేరాలు పలుకుబడి కలిగిన వారు, సామర్థ్యం కలిగిన వారు చేస్తున్నారు. వీరికి అధికారులకు మంచి సంబంధాలు. అందుకనే వీటి మీద చర్యలు తీసుకోవడంలో చాలా నిర్లక్ష్యం వహిస్తున్నారు. నాకున్నటువంటి అభిప్రాయం ఏమంటే, అసలు ఈ వైట్ కాలర్ నేరాలంటే ఏమిటి? ఏవేవి వస్తాయి? ఏవి చట్ట విరుద్ధమైనవో ప్రజలకు తెలియకుండా వుంది. కాబట్టి ఈ వైట్ కాలర్ నేరాల విషయంలో ప్రజలను ఎడ్యుకేట్ చేసే అవకాశం వుందా? అలా ఎడ్యుకేట్ చేసి ఇలాంటివి ఎక్కడైనా జరుగుతూ వుంటే ఆ విషయాలను గురించి ప్రభుత్వానికి తెలియజేయండి, అటువంటి నేరాలు చేసే వారిపై తగు చర్యలు మేం తీసుకుంటామని చెప్పే ఆలోచనలో ప్రభుత్వం ఏమైనా వుందా? అది చేయకుండా మనం ఎన్ని చేసినా వృథా అని మా అభిప్రాయం .

శ్రీ కె. జానా రెడ్డి : అధ్యక్షా, అప్పుడప్పుడు ఇటు కన్సల్టెన్సీలు, ఇతరులు కొందరు మోసం చేస్తున్న విషయాలను ప్రింటు మీడియాల ద్వారా, ఎలక్ట్రానిక్ మీడియాల ద్వారా ప్రజలలో అవగాహన కలుగజేయడానికి మా డిపార్టుమెంట్ తెలియజేస్తున్నది. దానితోబాటు కొన్ని కరపత్రాలను కూడా ముద్రించి ఇవ్వడానికి ఏర్పాట్లు చేస్తున్నాం . ఇంక వైట్ కాలర్ కేసులంటే ఏమిటి అన్నది మీరు లాయరు గారు కాబట్టి మీకు బాగా తెలుస్తుంది, మీరే తెలియజేస్తే బాగుంటుంది.

Cheating cases, Criminal Breach of Trust cases, Counterfeit cases etc. ఇటువంటివి అన్నీ కూడా వైట్ కాలర్ నేరాల కిందకు వస్తాయి. వీటితోబాటు వీసా వైలేషన్స్, వీసా కన్సల్టెన్సీస్ అని మోసంగా వీసాలు ఇప్పించడం, ఉద్యోగాలు ఇప్పించడం వంటివి వైట్ కాలర్ నేరాల కిందకు వస్తాయి.

అంతేగాకుండా, ఇది చాలా బ్రాడ్‌గా వున్నటువంటిది. చీటింగ్ అంటే అనేక రకాల మోసాలు. దానిని బట్టి సెక్షన్సు మారుతూ వుంటాయి.

2006 లో ఒక లక్షా 60 వేల పైన కాగ్నైజబుల్ కేసులు రిజిస్టర్ అయితే అందులో వైట్ కాలర్ నేరాల శాతం 4.77 వుంది. 2007 లో ఒక లక్షా 60 వేలే అయినాయి. అంటే ఈ నేరాల శాతం 4.43. ఈ సంవత్సరం అంటే 2008 సంవత్సరంలో ఈ వైట్ కాలర్ నేరాల శాతం 5.11 అంటే గత రెండు సంవత్సరాలకు, ఈ సంవత్సరానికి మాత్రమే స్లైట్‌గా పెరిగింది అన్నది తెలుస్తున్నది. ఇది ఎందుకు చెబుతున్నామంటే డిపార్టుమెంటు నిర్లక్ష్యంగా వుంటే ఇంత కంట్రోలుగా వుండేది కాదు. ప్రభుత్వం చాలా కఠినంగా ప్రయత్నం చేస్తున్నది కాబట్టి ఈ విధంగా వుంది. మరొక విషయం అధ్యక్షా, ఈ మధ్య కాలంలో ప్రజలలో ఈ నేరాలపై అవగాహన ఎక్కువైంది. ఆ తర్వాత మనలాంటి వారం అందరం మోసపోయిన వారందరినీ కేసు రిజిస్టరు చేయవలసిందిగా ఎంకరేజ్ చేస్తున్నాం . అందుచేత ఎక్కువ కేసులు రిజిస్టరు కావడానికి కూడా కారణం తార్కాణంగా నిలవడం జరిగింది. అయినప్పటికీ మీ అందరు చేసినటువంటి సూచనలన్నింటినీ తీసుకుని, మోసగాళ్లను కఠినంగా శిక్షించడానికి, చర్యలు తీసుకోవడం ప్రభుత్వ ధర్మం . కాబట్టి మీకు ఇలాంటి నేరాలకు సంబంధించి ఎక్కడ సమాచారం వున్నా మా దృష్టికి తీసుకురావాలని, మేం తగు చర్యలు తీసుకుంటామని తెలియజేస్తున్నాను.

<u>నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదల</u>

ప్రశ్న నెం . 15(1720)

శ్రీ అనుముల రేవంత్ రెడ్డి, శ్రీ దాడి వీరభద్ర రావు, శ్రీ పువ్వాడ నాగేశ్వర రావు :

గౌరవనీయులైన ఆహార, పౌర సరఫరాల శాఖ మంత్రి గారు దయచేసి ఈ కింది సమాచారం తెలియజేస్తారా?

అ) నిత్యావసర వస్తువుల ధరలు అసాధారణంగా పెరిగిన వాస్తవం ప్రభుత్వానికి తెలుసా?

ఆ) అయితే, పెరుగుదలకు గల కారణాలేమిటి? వాటిని నియంత్రించడానికి తీసుకున్న చర్యలేమిటి?

ఇ) తెల్ల రేషను కార్డులపై సరఫరా చేస్తున్న సరుకుల వివరాలేమిటి?

ఈ) రూ. 2/- కిలో బియ్యాన్ని తీసుకోకుండా ఉంటున్న తెల్ల రేషను కార్డుదారుల సంఖ్య ఎంత? అందుకు గల కారణాలేమిటి?

గౌ. ఆహార, పౌర సరఫరాలు, లీగల్ మెట్రాలజీ, వినియోగదారు వ్యవహారాల శాఖ మంత్రి ( శ్రీ కాసు వెంకట కృష్ణా రెడ్డి) : అధ్యక్షా, అ) అవునండీ. నిత్యావసర వస్తువుల ధరలలో పెరుగుదల వున్నది.

ఆ) వివరణను సభా సమక్షంలో వుంచడమయింది. **(అనుబంధం)**

ఇ) బియ్యం రేటు కిలో రూ. 2.00 , స్కేలు కార్డు ఒక్కింటికి 20 కిలోల గరిష్ట పరిమితికి లోబడి ఒక్కొక్కరికి 4 కిలోలు. గోధుమలు కిలో ఒకింటికి రూ.7.00 చొప్పున కార్డు ఒక్కింటికి 10 కిలోలు, పామోలిన్ ఆయిల్ లీటరు రూ. 45.00 చొప్పున కార్డు ఒకింటికి ఒక లీటరు ప్యాకెట్టు, కిరోసిన్ ఆయిల్ రూ. 9.75 చొప్పున దీపం (ఎల్పిజి) కనెక్షనుదారులకు 2 లీటర్లు, గ్రామీణ ప్రాంతాలలో 3 లీటర్లు, మండల ప్రధాన కార్యస్థానాల్లో 5 లీటర్సు, మునిసిపాలిటీలలో 6 లీటర్సు, మినిసిపలు కార్పొరేషనులలో 10 లీటర్సు వంతున జిల్లాలలో నిల్వల లభ్యతకు లోబడి ఎల్పిజి కనెక్షన్ లేని కార్డుదారులకు సరఫరా చేయడమవుతున్నది.

కందిపప్పు రూ. 30.00 కెజి చొప్పున కార్డు ఒక్కింటికి ఒక కిలో, చక్కెర రూ. 13.50 కెజి చొప్పున కార్డు ఒక్కింటికి ఒక కిలో ఇవ్వడం జరుగుతోంది.

ఈ) సగటున 5.68 లక్షల కుటుంబాలు రూ. 2/– కిలో బియ్యం పథకం కింద బియ్యం తీసుకోవడం లేదు. కొన్ని కుటుంబాలు తాత్కాలికంగా కుటుంబ కార్యక్రమాల కోసం ప్రాంతాలను విడిచి వెళ్లడం వల్ల వారు బియ్యాన్ని తీసుకోలేదు.

ఉ.10.40

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావుః అధ్యక్షా, మంత్రిగారు వివరణాత్మకంగానే సమాధానం ఇచ్చారు. కాని, వాస్తవంగా ధరలు పెరుగుతున్నాయి. వాటిని కంట్రోల్ చేయడానికి ఏమి చర్యలు తీసుకుంటున్నారనేది, వారు తీసుకునే చర్యల ద్వారా కంట్రోల్ కావడం లేదనే వాస్తవం అర్థమవుతుంది. మీరు మరింత మరింత చర్యలు తీసుకుంటూ ఉంటే, మరింత మరింత ఓపెన్ మార్కెట్లో ఆయిల్ ధర, పల్సెస్ ధర, బియ్యం ధర, ప్రతి జీవతావసర వస్తువుల ధరలు పెరుగుతున్నాయి. ఇతర ధరలు కూడా పెరుగుతున్నాయి. అందుకనే మేము ఏదో కార్డులు పెంచాము. దాని ద్వారా ఐదు మందికి 20 కేజీల బియ్యం ఇస్తాము అంటున్నారు. గట్టిగా పని చేసుకునే పేదవాళ్లకు లేక ఇద్దరు ముగ్గురు ఇంటిలో ఉండే వాళ్లకు 20 కేజీలు ఇస్తే, అది సరిపోతుందా అండి? నాకు తెలిసినంతవరకు సరిపోదనే అభిప్రాయంతో ఉన్నాను.

అట్లాగే మీరు కార్డు పైన ఇచ్చే బియ్యం, అన్ని ప్రాంతాలలో బయట దొంగ మార్కెట్లోకి పోతున్నాయి. ఎక్కడ దాడి చేస్తే అక్కడ బయటపడుతున్నాయి. Whether it is Narasaraopet or Vijayawada or Hyderabad. ఎక్కడబడితే అక్కడ మీరు ఇచ్చే బియ్యం, దొంగ మార్కెట్లోకి వెళ్లుతున్నాయి. దీనిని కంట్రోల్ చేయడానికి ఏమి చర్యలు తీసుకుంటారు? తరువాత ఆరు లక్షల కార్డుల లబ్దిదారులు బియ్యం తీసుకోవడం లేదు. గనుక బియ్యం మిగులుతున్నాయి. ఓపెన్ మార్కెట్లో పట్టుకున్న ప్రతి సరుకుని మీరు తిరిగి అమ్మడానికి ఎసెన్షియల్ కమోడిటీస్ యాక్ట్ అడ్డు వస్తుంది. ఆ యాక్ట్లో మార్పులు తీసుకురండి. మీరు దాడులు చేస్తూ ఉంటే అన్నీ దొరుకుతున్నాయి. ఆ దొంగ హోర్డింగ్ ద్వారా దొరికిన వాటిని తిరిగి మార్కెట్లో అమ్మడానికి ప్రయత్నం చేసినట్లయితే, ఈ ధరలు తగ్గడానికి అవకాశం ఉంది. మినిమమ్ సపోర్ట్ ప్రైస్ పెంచాము కాబట్టి, ధరలు పెరుగుతున్నాయని మీరు అన్నారు. Is it Correct? మీరు నాలుగేళ్లలో minimum support price ఎన్ని సార్లు పెంచారు? మీరు అధికారంలోకి వచ్చిన ప్రారంభ రోజులలో ఓపెన్ మార్కెట్లో మంచి బియ్యం ధర రూ.12 నుండి రూ.14 ఉండేది. మేము ఇచ్చేఈ స్టేట్మెంట్ని వారు కూడా అర్థం చేసుకోవాలి.

మనం పదేపదే ఆందోళన వ్యక్తం చేస్తున్నాము. ఇంత ఆందోళన వ్యక్తం చేసిన తరువాత కూడా బియ్యం రేటు పెరుగుతూ ఉంది. నూనే రేటు, పప్పు ధాన్యాల రేటు పెరుగుతూవుంది. ప్రజల యొక్క అవసరాలను దృష్టిలో పెట్టుకొని, దొంగ డబ్బులు సంపాదించడానికి, లేదా అదనముగా డబ్బును సంపాదించడానికి హోర్డింగ్ చేసేవారిని మీరు పట్టుకోవడంలో విఫలం అవుతున్నారు. ఒకవేళ పట్టుకున్నాసరే, మీకు చట్టాలు అడ్డు వస్తున్నాయి. పట్టుకున్నా వాటిని తీసుకువెళ్లి బజారులో అమ్మించడానికి చట్టాలు అడ్డు వస్తున్నాయి. ఆ చట్టాన్ని దయచేసి సవరించండి.

అట్లాగే, వరికి మద్దతుధర వెయ్యి రూపాయలు కావాలన్నారు. రూ.860 నుంచి కొంచెం పెంచితే రేటు పెరుగుతుందంటున్నారు. రేపు వెయ్యి రూపాయలకు ఏవిధంగా పెంచగలరు? అది కరెక్ట్ ఆన్సర్ కాదు సార్. minimum support price రైతాంగానికి ఇవ్వడం ద్వారా ఈ ధరలన్నీ పెరుగుతున్నాయి అంటే, రేపు అసలు ఇవ్వడానికి వీలులేదని ఒక సిద్ధంతం తయారవుతుంది. ఇతర దేశాల మాదిరిగా, రైతులను సంతృప్తి పరచాలి, అవసరమైతే సబ్సిడైజ్ చేయాలి. అట్లాగే, తక్కువ ధరకు మార్కెట్‌లో దొరికేటట్లు సౌకర్యం కల్పించాలి. మీరు మిల్లర్ల మీద ప్రేమతో ఉన్నంత కాలం, దొంగ వ్యాపారస్తుడి మీద సరైన చర్యలు తీసుకోనంత కాలం, దీనికి పరిష్కారమార్గం దొరకదనే అభిప్రాయంతో ఉన్నాము. అటువంటి చర్యలు వైపు, మీరు చట్టాన్ని మార్చడానికి, ఎసెన్షియల్ కమోడిటీస్ యాక్ట్ ప్రకారంగా, దొరికిన సరుకులను తిరిగి మార్కెట్‌లో అమ్మించడానికి తగిన మార్పు తీసుకురావడానికి చర్యలు తీసుకుంటారా? లేదా? లేకపోతే అరకొర చర్యల ద్వారా మేము నెలకు ఒక మూటిస్తామని అంటే, కంట్రోల్ కాదనే విషయం అర్థమవుతుంది. దయచేసి, సమాధానం చెప్పించి next supplementary కి పోవచ్చు. ఇది మనందరికీ అవసరమైనదే కదండి.

శ్రీ ఎ.రేవంత్ రెడ్డి: అధ్యక్షా, గౌరవ మంత్రిగారు ధరల పెరుగుదల నివారణ మీద సభా సమక్షంలో పెట్టినామని చెప్పారు. దీనిలో పరిశీలిస్తే, ఎక్కడైనా గాని ఎందుకోసం పెరుగుతున్నాయి చెబుతున్నారు గాని, వాటిని నియంత్రించడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలు గురించి చెప్పడం లేదు. ఇక్కడ ముఖ్యంగా, ధరల పెరుగుదల అవకాశం ఉన్న ఆరు నిత్యావసర వస్తువులు, బియ్యం, వంటనూనె, మిర్చి, పప్పు ధాన్యాలు, ఉల్లిపాయలు, చింతపండు. వీటి ధరలు మార్కెట్‌లో తక్కువగా ఉన్నప్పుడు ప్రభుత్వం వాటిని కొనుగోలుచేసి, గౌడౌన్లలో స్టాక్ పెట్టి. ధరలు పెరిగినప్పుడు వీటిని మార్కెట్‌లోకి ప్రవేశపెట్టే విధంగా ఇప్పటివరకు ప్రభుత్వం ఏవైనా చర్యలు చేపట్టిందా? అట్లాగే ప్రభుత్వం ప్రత్యేక ధరలను సమీక్షించి, అదుపు చేయడానికి, Price monitoring and analysis wing ను ప్రభుత్వం ఏమైనా ఏర్పాటు చేసిందా? చేస్తే వాళ్లు తీసుకున్న చర్యలేవి? తరువాత రైతు బజార్లల్లో కూడా నిత్యావసర వస్తువులు ఇస్తున్నామని చెప్పారు. రైతు బజార్ల నుంచి ఇప్పటివరకు ఏఏ నిత్యవసర వస్తువులు ఇచ్చారో, ఆ నిత్యావసర వస్తువుల వివరాలు గాని, ఎన్ని ఇచ్చిందనే వివరాలను మేము అడుగుతున్నాము. అదేవిధంగా, రాష్ట్రంలో ఉన్న కొన్ని రైతు బజార్లను ఖాళీ చేయించి, రియల్ ఎస్టేట్ మార్కెట్‌లో అమ్మినట్లు మా దృష్టికి వచ్చింది. అట్లా ఎన్ని రైతు బజార్లను ఖాళీచేయించి అమ్మినారు? వాటి వివరాలను కూడా చెప్పవలసినదిగా తమరి ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కాసు వెంకట క్రిష్ణా రెడ్డి: అధ్యక్షా, ధరలు అనేవి ప్రపంచం మొత్తం మీద పెరుగుతున్న విషయం. అన్నీ రాష్ట్రాలలో కూడా ప్రస్తుతం నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోతున్నాయి. దానికి కారణం, గ్యాస్ రేటు పెరిగిపోవడం, ఆయిల్ బేరల్స్ రేట్లు పెరిగిపోవడం. తద్వారా ట్రాన్స్‌పోర్టేషన్ పెరిగిపోవండం.

తద్వారా అది సామాన్య మానవుల మీద మధ్య తరగతి కుటుంబీకుల మీద, మొత్తం ప్రపంచ వ్యాప్తంగా ప్రభావం చూపుతున్నది. అయినా కూడా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా, దీని మీద అజమాయిషి చేసి, ఏవిధంగానైనా సరే ధరలను అదుపులోకి తీసుకురావాలనే ప్రయత్నంలో భాగంగానే, గౌరవ సభ్యులు శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు గారు మాట్లాడుతూ, మీరు ఏమైనా చర్యలు తీసుకున్నారా? అని అడగడం జరిగింది. ఈ మధ్య కాలంలో సుమారు, రూ.333 కోట్ల రైస్ మిల్లర్ల దగ్గర నుంచి ప్యాడీ, బ్రోకెన్ రైస్ రెండు కూడా సీజ్ చేశాం.

ఈ విధంగా, కఠినంగానే ప్రభుత్వం వ్యవహరిస్తూ, ఎక్కడ రైస్ మిల్లర్ల సహకారం కావాలి అనేది పరిశీలిస్తూంది. అదేవిధంగా తప్పు చేసిన రైస్ మిల్లర్లను ఎవ్వరినీ కూడా ఈ రాష్ట్ర ప్రభుత్వం వదిలే ప్రసక్తే లేదని చెబుతున్నాను. ప్రస్తుతం, ఆయిల్ ధరలు కూడా గతంతో పోల్చిచూస్తే, ఈ నెలలో పామాయిల్ ధర రూ.6 తగ్గింది. ఇతర ఆయిల్స్ కూడా రూ.3 తగ్గింది. రైస్ కూడా ఈ మధ్య మేము తీసుకున్న చర్యల ద్వారా క్వింటాకి రూ.300, రూ.400 తగ్గింది. అదేవిధంగా, రైతు బజార్ల ద్వారా ఇప్పుడే నేను చెప్పాను, 928 కౌంటర్స్ ప్రారంభించి, అక్కడ ఒక్క రైస్ మాత్రమే కాకుండా, పామాయిల్, దాల్, రకరకాల సరుకులు ఇప్పించడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

MR.CHAIRMAN: MR.Changal Rayudu.

శ్రీ ఎ.రేవంత్ రెడ్డిః అధ్యక్షా, ప్రైస్ మోనిటరింగ్ గురించి అడిగాను. దానికి మంత్రిగారి దగ్గర నుండి సమాధానం రాలేదు.

మిష్టర్ ఛైర్మన్ః మంత్రిగారు సమాధానం చెబుతారు.

శ్రీ బి.చెంగల్రాయుడుః అధ్యక్షా...

శ్రీ ఎ.రేవంత్ రెడ్డిః అధ్యక్షా, రైతు బజార్ల మీద అడిగిన ప్రశ్నకు సమాధాం రాలేదు. నేను అడిగిన ప్రశ్నకు మంత్రిగారు సమాధానం చెప్పమని ఆదేశించండి అధ్యక్షా...

MR.CHAIRMAN: I am not allowing.

శ్రీ బి.చెంగల్రాయుడుః అధ్యక్షా, ఒక బస్తా ఒడ్లు (75 కేజీలు) రూ.550/- నుండి రూ.600/- వరకు రైతు దగ్గర కొనబడుతున్నది. మిల్లింగ్ చార్జీలు తట్టు, పొట్లు ఇచ్చేసి, రూ.600/- లతో 50 కేజీల బియ్యం జిలకర మసూర వస్తున్నాయి. అంటే రూ.12/- లకు జిలకర మసూర బియ్యం రైతు దగ్గర నుంచి తీసుకోవడం జరుగుతున్నది. అదే రూ.12/- ధర మార్కెట్కి వచ్చెసరికి రూ.30/- అమ్మబడుతున్నది. ఒక రూపాయి ట్రాన్స్పోర్టేషన్ చార్జ్ అవుతున్నది.

**ఉ. 10.50**

ఒక నిజాయితీపరుడైన అధికారిని గనుక పెట్టి రైతు దగ్గర నుంచి వడ్లు ప్రొక్యూర్ చేసి డైరెక్టుగా కన్స్యూమర్‌కు ఇవ్వగలిగితే ఈ రోజు మార్కెట్‌లో బియ్యం ధర రూ.18/- ఉంటే రూ.14/- కే ఇవ్వడానికి అవకాశం ఉందన్న విషయాన్ని మీదృష్టికి తీసుకొస్తున్నాను . రూ.600/-గనుక 75 కేజీలకు ఇవ్వగలిగితే దీని ప్రకారం రూ . 8/- కే ఇవ్వడానికి అవకాశం ఉంటుంది, రైతు కూడా బాగుపడతాడు . ఈ మధ్య మేం నాసిక్ నుంచి వస్తుంటే ఉల్లిపాయలు కేజీ రూ.1/- చొప్పున లారీ లోడ్‌ల కొద్ది అక్కడ అమ్ముతున్నారు అధ్యక్షా. కానీ మన దగ్గరకు వచ్చే సరికి ఉల్లిపాయల ధర కేజీ రూ.10/- కి అమ్ముతున్నారు . శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నంలో చింతపండు కిలో రూ.8/-కే ITDA(Integral Tribal Development Authority) వాళ్లు ప్రపోజ్ చేసింది కాని ఈ రోజు మార్కెట్‌లో చింతపండు రూ.50/- కి దొరుకుతుంది .

MR.CHAIRMAN: Everybody wants to have his own experiences in the House.

శ్రీ కాసు వెంకట కృష్ణా రెడ్డిః అధ్యక్షా, గౌరవ చెంగల్‌రాయుడు గారు ఇచ్చిన positive suggestion ను ప్రభుత్వం తప్పకుండా పరిశీలిస్తుంది . అదే విధంగా గౌరవ రేవంత్ రెడ్డి గారు ప్రైస్ మోనిటరింగ్ గురించి అడగడం జరిగింది . There is a price monitoring which is looking into prices. అదే విధంగా మాకు కేంద్ర ప్రభుత్వం నుంచి డైలీ రిపోర్టు కూడా వస్తుంది అందులో ఎక్కడెక్కడ ఏయే ధరలు ఉన్నాయి అనేది కూడా ప్రభుత్వం దృష్టికి వస్తుంది . అదే విధంగా ..

శ్రీ అనుముల రేవంత్ రెడ్డిః అధ్యక్షా, ఇప్పటి వరకు ప్రభుత్వం వారు ఎన్ని రైతు బజార్లను ఖాళీ చేయించి అమ్మారో ఆ యొక్క వివరాలను చెప్పమనండి? అంతే కాకుండా ధరల నియంత్రణ కొరకు ప్రభుత్వం corpus fund ఏమైనా కేటాయించారా?

శ్రీ కాసు వెంకట కృష్ణా రెడ్డిః గౌరవ సభ్యులకు నేను తెలియపర్చేది రైతు బజార్ల ద్వారా 930 స్పెషల్ కౌంటర్స్ ఈ రాష్ట్రంలో ఏర్పాటు చేయడం జరిగింది . అన్ని జిల్లాలలో ఉన్న జాయింట్ కలెక్టర్స్‌కు విధిగా వారికి మోనిటరింగ్ వారిసే పర్సనల్‌గా చేయమని చెప్పడం జరిగింది . ఇప్పటి వరకు 33,778 క్వింటాళ్ల రైస్ పంపిణీ చేయడం జరిగింది . అందులో సూపర్ ఫైన్ వెరైటీ 10,049 క్వింటాళ్లు రూ.18/- చొప్పున, ఫైన్ వెరైటీ 14,879.49 క్వింటాళ్లు రూ. 16/- చొప్పున, కామన్ వెరైటీ 8,841.79 క్వింటాళ్లు రూ. 14/- చొప్పున పంపిణీ చేయడం జరిగింది . అదే విధంగా రెడ్ గ్రాం దాల్ 28,101.71 క్వింటాళ్లు పంపిణీ చేయడం జరిగింది. పామోలీన్ ఆయిల్ 25,895 కిలో లీటర్స్ పంపిణీ చేయడం జరిగింది . పల్సెస్ బ్లాక్ గ్రాం దాల్ 54,269 క్వింటాళ్లు, గ్రీన్ గ్రాం దాల్ 34,260 క్వింటాళ్లు, బెంగాళ్ గ్రాం 1,14,083 క్వింటాళ్లు ఏ రాష్ట్రంలో లేని విధంగా ఇక్కడ పంపిణీ చేయడం జరిగింది .

శ్రీ దాడి వీరభద్రరావుః సార్ నిన్న బిజినెస్ అడ్వైజరీ కమిటీ సమావేశంలో కూడా నిత్యావసర వస్తువులను ఇంక్లూడ్ చేయమని చెప్పడం జరిగింది . అది ఎందుకు మిస్ అయిందో ఒకసారి తీర్మాన ం చేసి దాన్ని ఇన్‌క్లూడ్ చేయించాలి .

MR.Chairmanః Yes, it was discussed but not included in the final list. Anyhow, I will allow a discussion on that.

(అంతరాయం)

శ్రీ దాడి వీరభద్రరావుః రైతు బజార్లు చాలా ప్రాధాన్యతను కలిగి ఉంటాయి . రైతు బజార్లనే ఏకంగా రియల్ ఎస్టేట్ బిజినెస్‌కో లేక ఇతర వ్యవహారాలకో అమ్మినటువంటి సంఘటనలు ఉన్నాయా? అలా ఉంటే ఎన్ని అమ్మారు? రెండవది నిత్యావసర వస్తువుల ధరల గురించి ప్రజలందరు కూడా మేము ఇచ్చినటువంటి రేషన్ డిపోల మీదనే ఆధారపడి మీరు కొనుక్కోండి అనే పరిస్థితి లేకుండా బజార్లలో నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించేటటువంటి చర్యలు మీరు ఏం తీసుకున్నారు? రేషన్ డిపోలలో మేం చింతపండు ఇస్తున్నాం, ఉప్పు ఇస్తున్నాం, పప్పు ఇస్తున్నాం అనే పరిస్థితి ఎందుకు వచ్చింది? ఎంతసేపూ అంతర్జాతీయంగా ధరలు పెరిగిపోయాయి అన్న సమాధానం తప్ప మన రాష్ట్ర ప్రభుత్వం ఏ విధమైన మానిటరింగ్ చేస్తుంది? కనీసం రూ.500 కోట్ల corpus fund ను ఏర్పాటు చేసి దాని ద్వారా నిత్యావసర వస్తువుల ధరలను కంట్రోల్ చేయడానికి ఏ విధమైనటువంటి చర్యలు తీసుకున్నారు? తర్వాత సీజ్ చేశామంటున్నారు, సీజ్ చేసినటువంటి దాన్ని మీరు అమ్మారా? మీరు దాన్ని అమ్మడానికి తగిన చర్యలు ఏం తీసుకున్నారు? హైకోర్టు కూడా మీకు క్లియరెన్స్ ఇచ్చింది, క్లియరెన్స్ ఇచ్చిన తర్వాత వాటిని తిరిగి ఓపెన్ మార్కెట్లో అమ్మడానికి ఏ విధమైన చర్యలు తీసుకున్నారు? లేదంటే డిపోలలో పెట్టి వాటిని ప్రజలకు అందించే చర్యలు మీరు తీసుకున్నారా అన్నది మంత్రిగారు చెప్పలేదు .

ఫ్యూచర్ ట్రేడింగ్ ఏదైతే ఉందో ఆ యొక్క ఫ్యూచర్ ట్రేడింగ్‌ని కంట్రోల్ చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుందా? ఇవ్వాళ నిత్యావసర వస్తువుల తాలూకు కూడా ఏయే ఐటమ్స్ ఫ్యూచర్ ట్రేడింగ్‌లో ఇన్‌క్లూడ్ అయి ఉన్నాయి, వాటి తాలూకు విషయం ఏమిటి? ఫ్యూచర్ ట్రేడింగ్‌ను అరికట్టడానికి కొన్ని దేశాలు చర్యలు తీసుకుంటున్నాయి. ఆ విధమైన చర్యలు మన ప్రభుత్వం ఏమైనా తీసుకోవడానికి అవకాశం ఉందా? ఫ్యూచర్ ట్రేడింగ్ వచ్చిన తర్వాత బంగారం కూడా ప్రజలకు అందుబాటులో లేని విధంగా రేటు పెరిగి పోయింది. దాన్ని కూడా మీరు ఆలోచన చేసి ఫ్యూచర్ ట్రేడింగ్‌లో ఏయే ఐటమ్స్ ఉన్నాయి, ఆ యొక్క ఐటమ్స్ నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించడానికి చర్యలు ఏం తీసుకుంటున్నారు అనేది మంత్రిగారు తెలియపరుస్తారా ? అదే విధంగా గృహ నిర్మాణానికి సంబంధించి ఐరన్, సిమెంట్ మొదలైన వాటి మీద ధరలు విపరీతంగా పెరిగి పోయాయి . వీటి మీద ఏ విధమైన చర్యలు తీసుకున్నారనేది మంత్రిగారు చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ కాసు వెంకట కృష్ణా రెడ్డిః గౌరవ సభ్యులు శ్రీ దాడి వీరభద్రరావు గారు చెప్పిన సూచనలు, సలహాలు తీసుకుని ఖచ్చితంగా గట్టి చర్యలు తీసుకుంటాం అధ్యక్షా .

<u>గుంటూరు జనరల్ ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న డాక్టరు పదవులు</u>

ప్రశ్న నెం . **16(1597)**
**డా.రాయపాటి శ్రీనివాస్, కె.ఎస్.లక్ష్మణరావు**

గౌరవనీయులైన వైద్య విద్యా శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) గుంటూరులోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రులలో ఖాళీగా వున్న మెడికల్, నాన్-మెడికల్ పదవుల సంఖ్య ఎంత;

ఆ) ప్రభుత్వం ఈ ఖాళీలను భర్తీ చేయాలని ఉద్దేశిస్తున్నదా;

ఇ) అయితే, ఎప్పటిలోగా ఆ ఖాళీలను భర్తీ చేయడమవుతుంది?

<u>గౌ. వైద్య విద్యా శాఖ మంత్రి (శ్రీమతి గల్లా అరుణ కుమారి )</u>

అ ) వాటి వివరాలను సభా సమక్షంలో ఉంచడమయింది **(అనుబంధం)**

ఆ ) అవునండీ

ఇ ) ఆరు నెలల కాలంలో ఖాళీ పదవులను భర్తీ చేయడానికి చర్యలను చేపట్టడమవుతుంది .

డా.రాయపాటి శ్రీనివాస్ః గత కొంత కాలంగా number of vacancies fill-up చేయడానికి ప్రభుత్వం అనేకమైన చర్యలు చేపట్టింది . కాని ఇప్పటికి కూడా చాలా ఇంపార్టెంట్ డిపార్టుమెంట్సులో జనరల్ మెడిసిన్‌లో 4 సాంక్షన్ పోస్టులు ఉంటే 3 పోస్టులు వేకెంట్ ఉన్నాయి అధ్యక్షా . అదే విధంగా జనరల్ సర్జరీలో 6 సాంక్షన్ పోస్టులు ఉంటే 4 పోస్టులు వేకెంట్ ఉన్నాయి అధ్యక్షా . ఆర్థోపెటిక్‌లో 3 సాంక్షన్ పోస్టులు ఉంటే 2 పోస్టులు వేకెంట్ ఇన్నాయి అధ్యక్షా . ఈ విధంగా అసోసియేట్ పోస్టులలో still number of vacancies ఉన్నాయి . అంతే కాకుండా అక్కడ సాంక్షన్డ్ పోస్టు ఉంది, క్యాండిడేట్స్ ఉన్నారు కాని కొంత మంది లాంగ్ లీవ్‌లో నెల రోజులు, రెండు నెలలు, మూడు నెలలు సెలవులు పెడుతుండటం వల్ల రోగులకు చాలా ఇబ్బందిగా ఉంటుంది అధ్యక్షా . మీ ద్వారా మంత్రి గారికి గుంటూరు మెడికల్ కాలేజి మరియు హాస్పటల్‌కు సంబంధించి కొన్ని సలహాలు ఇస్తాను. వేకెన్సీస్‌కు సంబంధించిన దాంట్లో పర్మినెంట్‌గా fill-up చేయడానికి ఏమైనా ఇబ్బందులు ఉంటే కనీసం కాంట్రాక్ట్ బేసిస్‌లో అపాయింట్‌మెంట్ చేయడానికి ఏమైనా అవకాశం ఉందా ? తర్వాత స్టాఫ్‌కి సంబంధించిన దాంట్లో అటెండెన్సు ఇర్రెగ్యులర్‌గా ఉంటుంది అధ్యక్షా . అందుకని బయో మెట్రిక్ అటెండెన్స్ సిస్టమ్ ఏదైనా చేయడానికి వీలౌతుందా? అదే విధంగా హెడ్ ఆఫీస్ సూపరింటెండెంట్‌కి, ప్రిన్సిపాల్‌కి ఏమైనా నోట్ పవర్స్ ఇవ్వడానికి వీలౌతుందేమో ఆలోచించమని అడుగుతున్నాను అధ్యక్షా . అదే విధంగా యు.జి.సి స్కేల్స్ ఇంప్లిమెంట్ చేస్తున్నారు అందుకని డాక్టర్స్ 9.00 to 4.00 పని చేయవలసి ఉంటే మద్యాహ్నం రెండు గంటల తర్వాత ఎక్కువ మంది డాక్టర్స్ హాస్పటల్స్‌లో ఉండని పరిస్థితి ఉంటుంది . అదే విధంగా బెడ్ స్ట్రెంత్‌కు సంబంధించి కూడా ముప్ఫై సంవత్సరాల క్రితం ఎంత బెడ్ స్ట్రెంత్ ఉందో ఇప్పటికి కూడా అదే బెడ్ స్ట్రెంత్ ఉంది కాని రోగులు చాలా పెరిగారు .

ఉ. 11.00

శ్రీమతి గల్లా అరుణ కుమారి: అధ్యక్షా, విధులకు అనుమతి లేకుండా గైర్‌హాజరు అయిన డాక్టర్లపై క్రమశిక్షణా చర్యలు చేపడుతున్నాం. రూల్స్ ప్రకారం విచారణ జరిపి, క్రమశిక్షణలో బాగంగా తగిన punishments అమలు చేస్తున్నాం. డాక్టర్లు సక్రమంగా విధులకు హాజరయ్యేటట్లు ప్రిన్సిపల్, సూపరెంటెండెంట్ సమన్వయంతో పనిచేస్తారు. అదే విధంగా మెడిసిన్‌లో నాలుగు ప్రమోషన్స్ ఇచ్చి ఉత్తర్వులు వేశాం. వారు ఇంకా విధులల్లో చేరలేదు. అసోషియేట్ ప్రొఫెసర్స్‌కు ప్రొఫెసర్స్‌గా ఇస్తున్నాం. డైరెక్టు అపాయింట్‌మెంట్‌కు నోటిఫికేషన్ ఇస్తున్నాం. తరువాత బయో మెట్రిక్ సిస్టాన్ని పెట్టే ఏర్పాటు చేస్తున్నాం. డిసిప్లినరి యాక్షన్ ఇంప్లిమెంటేషన్ చేస్తున్నాం. అదే విధంగా 1997వ సంవత్సరం నుండి 2000వ సంవత్సరం

వరకు గత ప్రభుత్వం భర్తీ చేసింది 166 పోస్టులైతే, ఈ ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన సంవత్సరం 2004 నుండి 2008వ సంవత్సరం ఇప్పటి వరకు భర్తీ చేసిన పోస్టులు 371. 2004లో 567 పోస్టులకు గానూ 119మంది విధులల్లో చేరారు. అంటే ప్రతిసారి పోస్టుల భర్తీకై ఇంటర్వ్యూలు పంపడం, పోస్టుల భర్తీకై ప్రకటనలు చేయడం జరిగింది. 2004లో 567పోస్టులకు గానూ కేవలం 119మంది మాత్రమే విధులకు చేరారు. 2006లో 626 పోస్టులకు గానూ170 మంది విధులకు చేరారు. 2007లో 451 పోస్టులకు గానూ 89 మంది విధులకు చేరారు. 2008లో 360 పోస్టులకు గానూ కేవలం 26 మాత్రమే విధులకు చేరారు. ఈ విధంగా రిక్రూట్‌మెంట్ చేయడమే కాకుండా ఇప్పుడు గుంటూరు మెడికల్ కాలేజీ విషయానికి వస్తే హాస్పిటల్‌లో ఫర్‌ఫార్మెన్స్ చాలా బాగుంది. అక్కడ డాక్టర్ల కొరత వల్ల పేషంట్ల సేవలకు సంబంధించి ఎలాంటి లోపం లేదు. హాస్పిటల్ నందు పడకల సంఖ్య 1117 అయితే, బెడ్ ఆకుపెన్సీ 97 శాతం ఇప్పటికి వుంది. అదే విధంగా ఔట్ పేషంట్లు 2007వ సంవత్సరానికి 5,27,583 అయితే అది 30.07.2008 నాటికి 3,43,884 పేషంట్లు వున్నారు. అదే విధంగా డాక్టర్ల కొరత వల్ల పేషంట్లకు సేవల్లో ఎలాంటి ఇబ్బందులు కల్గడం లేదని నేను మనవి చేస్తున్నాను.

శ్రీ కె.యస్. లక్ష్మణరావు: ఛైర్మన్ సార్, గుంటూరు ప్రభుత్వాస్పత్రి ఒకప్పుడు కోస్తా జిల్లాల్లో చాలా ప్రసిద్ధి చెందిన హాస్పిటల్. ఇవాళ ఆ హాస్పిటల్ నిర్వహణ తీరు ఏ మాత్రం బాగోలేదు. కారణమేమిటంటే పోస్టుల కొరత. గౌరవ మంత్రి గారు మెడికల్ కాలేజీలకు సంబంధించి ఇచ్చిన అంకెల ప్రకారమే faculty position 311 వుంటే, ఈరోజున ఆ సంఖ్య 256 మంది వున్నారు. 55 పోస్టులు ఖాళీగా వున్నాయి. ఆరు నెలల్లో ఖాళీ పోస్టులను భర్తీ చేస్తామని గతంలో ప్రభుత్వం తెలిపింది. కానీ పోస్టులు పూర్తి కాలేదు. ముఖ్యంగా మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా గత సంవత్సరం, అరవై సంవత్సరాల చరిత్ర గల్గిన మెడికల్ కాలేజికి faculty position సరిగా లేక సీట్లలో కోత విధించింది. కనుక ఖచ్చితంగా భర్తీ చేస్తారా అనేది ఒకటి. రెండవది గౌరవ ముఖ్యమంత్రి గారు సభలో వున్నారు కాబట్టి చరిత్ర ప్రసిద్ధి చెందినటువంటి గుంటూరు జనరల్ హాస్పిటల్‌ను సూపర్ స్పెషాలిటి ఆసుపత్రిగా మార్చాలని వారిని మీద్వారా కోరుతున్నాను.

SRI M.MANIK RAO: Sir, only one supplementary, రంగారెడ్డి జిల్లాలోని తాండూరులో 200 bedded హాస్పిటల్ వుంది. హాస్పిటల్ కట్టినప్పటి నుండి ఇప్పటి వరకు డాక్టర్లు లేరు. అట్లాగే గాంధీ ఆసుపత్రి.

MR. CHAIRMAN: Mr. Manik Rao garu, the question pertains to Guntur but not to Tandur.

(సభలో నవ్వులు)

SHRI M. MANIK RAO: First of all, I thank the Hon'ble Chairman for giving me this opportunity. Sir, I would like to bring to the notice of the Hon'ble Minister that there is only one 200 bedded hospital in Tandur and ever since its inauguration, the Government did not post the required number of Doctors, thereby the patients are put to a lot of loss and injury. Further, at least to conduct post-mortem, nobody is available in the said hospital. Injustice is done only to this particular hospital in all respects. కనీసం బయటి రోగులు చనిపోయిన తరువాత వారి బంధువులు పోస్టు మార్టమ్‌కు శవాన్ని తెస్తే, అక్కడ పోస్టు మార్టమ్ చేయడానికి డాక్టర్లు లేరు. రోగులకు సేవ చేయడానికి ముందు కనీసం చనిపోయిన వ్యక్తికి పోస్టు మార్టమ్ చేయాడానికి కూడా తాండూరు ఆసుపత్రిలో పట్టించుకునే నాథుడు లేడు. Therefore, I request the Hon'ble Minister to kindly examine this point and initiate immediate necessary action.

శ్రీమతి గల్లా అరుణ కుమారి: అధ్యక్షా, గుంటూరు మెడికల్ కాలేజీలో సీట్లు రాలేదని గౌరవ సభ్యులు చెప్పడం జరిగింది. కానీ గుంటూరు మెడికల్ కాలేజీలో ప్రభుత్వం పోయిన సంవత్సరం 150 సీట్లను తీసుకురావడం జరిగింది. అదే విధంగా ఆరు నెలల్లో ఖాళీ పోస్టుల భర్తీ చేస్తామని చెప్పి చేయలేదన్న దానికి, ప్రభుత్వం దానికోసం చాలా చర్యలు చేపట్టడం జరిగింది. హయ్యర్ క్యాడర్‌లో ఖాళీలను నింపుటకై ఎలిజిబిలిటి, సినియారిటి ప్రాతిపదికన అసోసియేట్ ప్రొఫెసర్స్‌ను ప్రొఫెసర్స్‌గానూ, అలాగే అసిస్టెంట్ ప్రొఫెసర్స్‌ను అసోషియేట్ ప్రొఫెసర్స్‌గానూ ప్రతి సంవత్సరం ప్రమోషన్లు ఇవ్వడం జరుగుతుంది. అలాగే ప్రొఫెసర్స్ క్యాడర్ లో మిగిలిన ఖాళీలను నింపుటకై అసోసియేట్ ప్రొఫెసర్స్‌ను ఇంఛార్జి ప్రొఫెసర్స్‌గా నియమించుటకు కూడా ఆదేశాలు జారీ చేయడమైనది. ఈ సంవత్సరం ఇద్దరు అసోసియేట్ ప్రొఫెసర్స్‌ను ప్రొఫెసర్లుగా ప్రమోషన్‌పై గుంటూరు మెడికల్ కాలేజీలోని E.N.T. & Ophthalmology Department నందు నియమించడమైనది. ముగ్గురు అసోసియేట్ ప్రొఫెసర్స్‌ను ఇంఛార్జి ప్రొఫెసర్స్‌గా నియమించి ఒకరిని గుంటూరు మెడికల్ కాలేజీలోని ENT Department నందు, ఇద్దరిని Ophthalmology Department నందు నియమించడమైనది. 2005-06వ సంవత్సరానికి అసిస్టెంటు ప్రొఫెసర్ల నియామకం జరిగింది. ఈ సంవత్సరంలో సైకియాట్రిక్ విభాగం నందు ఒక అసిస్టెంటు ప్రొఫెసర్‌ను కూడా నియమించడం జరిగింది.

MR.CHAIRMAN: He is asking for upgrading the Guntur Hospital to Super Specialty Hospital.

శ్రీమతి గల్లా అరుణ కుమారి: అధ్యక్షా, ప్రభుత్వ పరిశీలనలో వుంది. త్వరలోనే చేపట్టడం జరుగుతుంది.

<u>**దీర్ఘ కాలంగా పెండింగులో ఉన్న ఆరోగ్య, వైద్య ఉద్యోగుల సమస్యల పరిష్కారం**</u>

ప్రశ్న నెంబరు: 17 (1845)
శ్రీ పువ్వాడ నాగేశ్వర రావు, శ్రీ జల్లి విల్సన్, శ్రీ పోచింరెడ్డి సుబ్బా రెడ్డి,

గౌరవనీయులైన ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) చాలా కాలంగా పెండింగులో ఉన్న తమ డిమాండ్లను పరిష్కరించవలసిందిగా 23-7-2008 తేదీన ముఖ్యమంత్రి గారికి ఆంధ్రప్రదేశ్ వైద్య ఉద్యోగుల యూనియన్ విజ్ఞాపనను సమర్పించిన విషయం వాస్తవమేనా?

ఆ) సమస్యలను పరిష్కరిచటానికి గుర్తింపు పొందిన యూనియన్లలోని సభ్యులకు ప్రాతినిధ్యం కల్పించటానికి గానూ, కార్మిక, వైద్య, ఆరోగ్య, ఆర్థిక శాఖలను కలుపుకొని ఒక ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేయాలని వారు విజ్ఞప్తి చేసిన విషయం కూడా వాస్తవమేనా?

ఇ) అయితే, ఈ విషయంలో తీసుకుంటున్న చర్య లేమిటి?

**గౌ. ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి (శ్రీ సంభాని చంద్రశేఖర్).**

అ) అవునండి.

ఆ) అవునండి.

ఇ) ఈ విషయాన్ని ప్రభుత్వం పరిశీలిస్తున్నది.

* * *

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు: అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ గవర్నమెంటు రికగ్నైజ్డ్ యూనియన్. అందులో దీర్ఘకాలికంగా సమస్యలు పరిష్కారం కొరకు పెండింగ్‌లో వున్నాయి. ప్రభుత్వం నందు శాఖకు సంబంధించి ముగ్గురు మంత్రులు వున్నారు. వైద్య విద్య మంత్రి వున్నారు. వైద్య విధాన పరిషత్ మంత్రి ఉన్నారు. అట్లాగే ఆరోగ్య శాఖ మంత్రిగా శ్రీ సంభాని చంద్రశేఖర్ గారు వున్నారు. అట్లాగే అదృష్టవశాత్తు గౌరవ ముఖ్యమంత్రిగారు కూడా సభలో వున్నారు. ఎందుకంటే వారు హెడ్ ఆఫ్ ది గవర్నమెంటు కాబట్టి. మెడికల్ ఎంప్లాయిస్‌కు సంబంధించిన Long pending cases వున్నాయి. అట్లాగే ఇప్పటిదాకా, Educational Institutions అంటే వైద్య విధానానికి సంబంధించినటువంటి గ్యాప్స్ వల్ల Government Institutions కూడా యం.సి.ఐ. from time to time access చేసుకుని, మీరు వీటిని పూర్తి చేయడం లేదు కాబట్టి మీకు సీట్లు తగ్గిస్తున్నామని చెప్పినటువంటి ఘటనలను మనం ఇందాక విన్నాం. Ultimately పని పూర్తి చేస్తే, comprehensive reports ఇస్తే ఇచ్చి తెచ్చుకునే పరిస్థితి వుంది. ఇక్కడ ప్రమోషన్స్, ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్, ఎ.పి. వైద్య విధాన పరిషత్ ఎంప్లాయిస్ అట్లాగే టీచింగ్ ఎంప్లాయిస్‌కు సంబంధించినటువంటి అన్ని సమస్యలను కూడా గౌరవ ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకుపోవాలనే ఉద్దేశంతో జులై నెల 23వ తేదీన representation ఇచ్చాం. వారు ఇచ్చినటువంటి అంశాలను పరిశీలన చేస్తామని చెప్పడం జరిగింది. ఎంతకాలంలో చేస్తారని అడుగుతున్నాం. ఎందుకంటే గత సంవత్సరం కూడా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది. అంతకు ముందు కూడా ప్రభుత్వం వద్ద పెండింగ్‌లో వున్నాయి. అందులో ముగ్గురు మంత్రులకు సంబంధించిన ఇష్యూస్ ఇమిడి వున్నాయి. దయచేసి హై పవర్ కమిటి, ప్రిన్సిపల్ సెక్రటరి అధ్యక్షతన ఏర్పాటు చేసి, ముగ్గురు మంత్రులు, ఎంప్లాయిస్ యూనియన్స్‌ను పిలిచి, across the table కూర్చొంటే కొన్ని సమస్యలు పరిష్కారం అవుతాయి. అటువంటి ప్రయత్నం ఎప్పటి లోగా చేయగలుగుతారు? అట్లాగే ఈ మెమొరాండంలో ఇచ్చినటువంటి సమస్యలను పరిష్కారం చేయడానికి ఇంకా ఎంత కాలం తీసుకుంటారని నేను మీ ద్వారా గౌరవ మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీ సంభాని చంద్రశేఖర్: అధ్యక్షా, last month 28వ తారీఖున గౌరవనీయులైన ముఖ్యమంత్రి గారికి వారు రెప్రజెంటేషన్ ఇవ్వడం జరిగింది. సరిగ్గా రెప్రజెంటేషన్ ఇచ్చి ఒక నెల అయింది. ప్రధానంగా 21 demands మీద ఇచ్చారు.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు: సార్, అంతకు ముందు కూడా రెప్రజెంటేషన్ మా పార్టీ ఎం.ఎల్.ఏలతో కలిసి ఇవ్వడం జరిగింది. కావాలంటే మా వద్ద దాని ప్రతి వున్నది. పరిశీలించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ సంభాని చంద్రశేఖర్: అందులో Pay and allowances ఒకటి, Promotions and other service conditions పైన, recruitment and regularization పైన, house site for employees అని నాలుగు ప్రధానాంశాలతోపాటుగా మిగితా 21 అంశాలు వున్న మాట వాస్తవం. ఆ విషయం మీకూ తెలుసు. సాధారణంగా హై పవర్ కమిటి అనేది పబ్లిక్ అండర్‌టేకింగ్‌కు మాత్రమే వేస్తుంటారు.

ఉ. 11.10

ఈ సబార్డినేట్ సర్వీసులో ఎవరైతే అధికారులు ఉంటారో వారికి సమస్యలను చెప్పినపుడు ప్రభుత్వం ఆ రికమండేషనును పరిశీలించి అమలు చేసే విధానం ఉంది. హైపవర్ కమిటీ విధానం లేదు. వారికి కూడా తెలుసు. పబ్లిక్ అండర్‌టేకింగ్ లో తప్ప గవర్నమెంట్ సబార్డినేట్ సర్వీసులో ఎప్పుడూ లేదని మనవి చేస్తున్నాను.

శ్రీ పువ్వాడ నాగేశ్వర రావు : సార్. దయచేసి, హైపవర్ కమిటీ అంటే టెక్నికల్‌గా తీసుకుంటున్నారేమో. మీరు ఏ కమిటీ అయినా వేయండి. సమస్య పరిష్కారానికి పోనీ రెండు నెలల్లో పిలుస్తారా? ఎక్రాస్ ద టేబుల్ చర్చించి పరిష్కరిస్తారా? మీకు సహకరిస్తాము.

శ్రీ సంబాని చంద్రశేఖర్ : ఎంప్లాయీస్ విషయంలో చాలా శ్రద్ధ వహిస్తున్నాము. ఇటీవల ఎఎన్ఎం పోస్టుల్లో 30-40 సంవత్సరాలుగా ప్రమోషన్సు లేకపోతే సుమారు 2000 ప్రమోషన్సు ఇప్పించాము. దీనిని కూడా త్వరలో పరిశీలిస్తామని మనవి చేస్తున్నాను.

**సికందరాబాదు మరియు తిరుమలగిరి ప్రాంతములలో ప్రభుత్వ భూముల అక్రమ అమ్మకం**

ప్రశ్న నెం.18(1582)

శ్రీ కసుకుల జనార్దన రెడ్డి

గౌరవనీయులైన రెవిన్యూ, సహాయ, పునరావాస శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ. సికిందరాబాదు, తిరుమలగిరి తహాశీలు పరిధుల క్రింద లభ్యంగా వున్న ప్రభుత్వ భూమి విస్తీర్ణం ఎంత;

ఆ. ఆ తహాశీలు అధికార్లు సమాచార హక్కు చట్టం కింద కూడా సమాచారాన్ని సమకూర్చడం లేదన్న విషయం వాస్తవమేనా;

ఇ. ఆ అధికార్లు నకిలీ దస్తావేజులను సృష్టించి, ప్రయివేటు వ్యక్తులకు ఈ విలువైన భూములను విక్రయిస్తున్న విషయం కూడా వాస్తవమేనా;

ఈ. అయితే, ఈ విషయంలో తీసుకుంటున్న చర్య ఏమిటి?

గౌ. రెవిన్యూ, సహాయ, పునరావాస శాఖ మంత్రి (శ్రీ ధర్మాన ప్రసాదరావు) :

అ. i. సికిందరాబాదు తహాశీలు పరిధిలో ప్రభుత్వ భూమి మొత్తం విస్తీర్ణం 4,27,719 చదరపు మీటర్లు

ii. తిరుమలగిరి తహాశీలు పరిధిలో ప్రభుత్వ భూమి మొత్తం విస్తీర్ణం 22,73,803.05 చదరపు మీటర్లు.

ఆ. లేదండీ.

ఇ. లేదండీ.

ఈ. ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ కసుకుల జనార్ధన రెడ్డి : సార్, మీ ద్వారా మంత్రి గారిని కోరేది ఏమంటే, సికిందరాబాదు తహసిల్‌లో, తిరుమలగిరి తహసిల్‌లో 4,27,719 స్క్వేర్ మీటర్సు, 22 లక్షల 73 స్క్వేర్ మీటర్సు, ఇవి గవర్నమెంటు అధీనంలో ఉన్నాయా? లేక ప్రైవేటు వ్యక్తుల అధీనంలో ఉందా?

రెండవది, మేము రైట్ టు ఇన్ఫర్మేషన్ యాక్టు కింద 9 జూన్ 2008 న అడిగేము. సికిందరాబాద్ రెవిన్యూ డివిజనల్ ఆఫీసులో అడిగితే వారు మాకు 29-3-08 వరకూ ఇన్ఫర్మేషను ఇచ్చారు. దీనిని కూడా చాలా ఆపి, డిలే చేశారు. ఇది కూడా కరెక్టుగా చేయడం లేదు.

మూడవది, ల్యాండ్ సర్వే నెం.9లో, సర్వే నెం.37 రెవిన్యూ రికార్డు ప్రకారం తౌకిట్లో 42, 54, 118 రామన్నకుంట, 151 తౌకిట్లో ఈ గవర్నమెంటు ల్యాండు కబ్జాలో ఉన్నాయి. ఇదే కాకుండా నేను వారిని కోరేది, ఒక విలేజ్‌లో రెండు సర్వే నెంబర్లు, రెండు ఫైల్సు నడుస్తున్నాయి. చందూలాల్ బౌలిలో తౌకట్ విలేజి కిందకు వస్తుంది మొత్తం. చందూలాల్‌కి ఒక సర్వే నెంబరు, తౌకట్ విలేజికి ఒక సర్వే నెంబరు ఉన్నాయి. ఇది వాస్తవమా కాదా? ఇవి మానిపులేట్ అయి,అవకతవకలు జరుగుతున్నాయి. లేఅవుట్సు కూడా పోతున్నాయి. ఇది వాస్తవం కాదా అని మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాదరావు : అధ్యక్షా, ఇట్లాంటివి ఒక సర్వే నెంబరు అయితే ప్రత్యేకంగా దాని మీద క్వశ్చన్ వేస్తే సమాచారం తెప్పించడం జరుగుతుంది. లార్జ్ ఎక్స్‌టెంట్‌లో సర్వే నెంబరు డీటెయిల్సు చెప్పడం సాధ్యం కాదు. సభ్యుల్ని డీటెయిల్డ్ రిప్రజెంటేషన్ ఇవ్వమని చెబుతాను.

రెండు మూడు విషయాలు. ఇన్ఫర్మేషన్ యాక్టు కింద సమాచారం టైమ్‌లీ ఇవ్వడం లేదన్నారు. అపిలేట్ అథారిటీ ఉంటుంది. ఇమీడియెట్‌గా కంప్లయింట్ చేయవచ్చును. లేకుంటే నేరుగా మేము చర్యలు తీసుకుంటాము. రెండవది, పర్టిక్యులర్ సర్వే నెంబరులో భూమిని ఎవరైనా ఆక్యుపై చేశారని అంటే, నా వద్ద సమాచారం ఎక్స్‌టెంట్ ఉంది. హైదరాబాదు, సికిందరాబాదులతో సహా రాష్ట్రంలో ఎక్కడా గవర్నమెంటు ల్యాండు ఆక్యుపై చేయలేదని చెప్పడానికి ఎవరూ సాహసించరు. ఇట్లాంటివి ఆక్యుపేషనులో ఎప్పటి నుంచి వున్నాయో, ఎలా ఉన్నాయో అనేవి చూసి గవర్నమెంటు జీవో నెం.166 ఇష్యూ చేయడం జరిగింది. 2003కు ముందు ఆక్యుపై చేసుకున్న వాటిలో కొన్నింటిని రెగ్యులరైజ్ చేశాము. బీదలు ఇల్లీగల్‌గా ఆక్యుపై చేసుకుంటే ఫ్రీ ఆఫ్ కాస్ట్ డెసిషన్ తీసుకుంటాము. ఇట్లా ఆక్యుపై చేసినవారు, వాళ్ల పరిస్థితి ఏమిటి అనేది చూసి తగిన చర్యలు తీసుకుంటాము. ఏదైనా స్పెసిఫిక్ సర్వే నెంబరులో కంప్లయింట్ ఉంటే తగిన చర్యలు తీసుకుంటాము. అర్హతలు లేకపోతే వెకేట్ చేయించే చర్యలు తీసుకుంటాము.

మూడవది, తౌకట్‌కు సంబంధించి, సర్వే నెంబరు చెప్పారు. ఎంక్వయిరీ చేయించి, స్పెసిఫిక్‌గా కంప్లయింట్ చేస్తే, పౌరుల ఇంట్రెస్టు ప్రొటెక్టు చేసే కార్యక్రమం తీసుకుంటాము.

శ్రీ కసుకుల జనార్ధన రెడ్డి : అధ్యక్షా, నేను కోరేది, తౌకట్ విలేజిలో, నేనింతకు ముందు చెప్పినట్లు, రెండు సర్వే నెంబర్లు, రెండు ఫైల్సు నడుస్తున్నాయి. మంత్రి గారిని అడుగుతున్నాను. రెండు సర్వే నెంబర్లున్నాయి. ఇది మీ దృష్టికి వచ్చిందా?

మిస్టర్ ఛైర్మన్ : సర్వే నెంబర్లు చాలా ఉన్నాయి. You refer only that particular village or otherwise, you give a representation to the Minister so that he will give reply.

శ్రీ దాడి వీరభద్రరావు : రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ భూములను, దేవాదాయ భూములను అమ్ముతున్నారు.

మిస్టర్ ఛైర్మన్ : ఇది కంటోన్మెంట్‌కి, తిరుమల గిరికి సంబంధించింది.

శ్రీ దాడి వీరభద్రరావు : ప్రభుత్వ భూములు అమ్ముతున్నారు. ఎవరో ప్రైవేటు వ్యక్తులు అమ్ముతున్నారు. వాటిని రిజిస్ట్రేషను చేయకూడదని, రిజిస్ట్రార్ ఆఫీసుకి పర్టిక్యులర్ సర్వే నెంబర్లు ఇచ్చి, రెస్ట్రిక్ట్ చేసే సిస్టం ఉంది. ఆ సిస్టం ఫుల్‌ఫ్లెడ్జ్‌డ్‌గా తయారు కాకపోవడం వల్ల ఇవి జరుగుతున్నాయి. మొత్తం ప్రభుత్వ భూములు, దేవాలయ భూములు నిషేధిత స్థలాలుగా అమ్మడానికి వీలు లేదని రిజిస్ట్రార్ ఆఫీసులో ఉందా? ఆ విధంగా రికార్డు అయ్యే విధంగా మీరు చర్యలు తీసుకుంటారా? మంత్రి గారు ఇప్పుడే చెప్పారు, కొన్నిటిని రెగ్యులర్ చేస్తామని. విశాఖపట్నంలో ఎవరి ఆక్రమణలోనూ లేని ప్రభుత్వ భూముల్ని కూడా రెగ్యులరైజ్ చేసి, అధికారులు లోబరుచుకుని మొత్తం ప్రభుత్వ భూమిని కాజేస్తున్నారు. దీని మీద విచారణ జరిపించి, చర్యలు తీసుకుంటారా?

శ్రీ ధర్మాన ప్రసాదరావు : రెండు విషయాలు ప్రస్తావించారు. ఈ ప్రశ్నకు సంబంధం లేకపోయినా, జీవో 166 ప్రకారం చెబుతాను. పర్టిక్యులర్ వ్యక్తి ఆక్యుపై చేసిన గవర్నమెంటు ల్యాండు, స్పెసిఫిక్‌గా అభ్యంతరం లేని గవర్నమెంటు ల్యాండుగా ఉన్నపుడు 2003కి ముందు ఆక్రమించి ఉండాలి. టెలిఫోన్ కనెక్షను ఉండాలి. హౌస్ నెంబరు ఉండాలి. ఇట్లాంటివి 6 రకాల ప్రూఫ్‌లు ఉండాలి. అలా వుంటే తప్ప రెగ్యులర్ కావు. జిల్లా లెవెల్లో ఒక కమిటీ ఉంటుంది. 250 స్క్వేర్ మీటర్సు వరకూ అక్కడ చేస్తారు. అది దాటితే సిసిఎల్ఎలో చేస్తారు. 500 స్క్వేర్ మీటర్సు దాటితే గవర్నమెంటుకు రాయాలి. చాలా పకడ్బందీగా ఉంది. ఇప్పటికిప్పుడే సృష్టించి చేసే ప్రశ్న ఉత్పన్నం కాదు. తగిన జాగ్రత్తలు తీసుకోవడం జరుగుతుంది.

రిజస్ట్రేషనుకు సంబంధించి జాగ్రత్తలు తీసుకోమని వారు చెప్పారు. సబ్ రిజిస్ట్రార్స్‌కు ఇన్‌స్ట్రక్షన్సు ఏమంటే ప్రభుత్వ భూములకు సంబంధించి రిజిస్ట్రారు వద్ద సమాచారం పెట్టుకోవలసి ఉంటుంది. మొట్టమొదటగా ఆ సర్వే నెంబర్సులో క్లియర్ అయినాకనే రిజిస్టర్ చేయాల్సివుంటుంది. అవసరమైతే ప్రాసిక్యూషన్ చేసే అవకాశం ఉంటుంది. తహసీల్‌దార్ గాని, సబ్ రిజస్ట్రారు గాని చెయ్యవచ్చు. నిజానికి ప్రభుత్వ భూములు రిజిస్ట్రేషను అయినా వాటిని కేన్సిల్ చేసే ప్రొవిజన్ కూడా ఉంది. స్పెసిఫిక్ ఇన్సిడెంట్స్ ఉంటే తగిన చర్యలు తీసుకుంటాము.

**అనంతపురం జిల్లా, ఓబుల దేవర చెరువు(ఓ. బి. సి) మండలంలో అగ్నిమాపక కేంద్రం**

ప్రశ్న నెం. 19(1736)
శ్రీ పల్లె రఘునాథరెడ్డి, శ్రీమతి మసాల పద్మజ:

గౌరవనీయులైన హోం, అగ్నిమాపక సర్వీసుల శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ. ఓబుల దేవర చెరువు (ఓబిసి) మండల కేంద్రం వద్ద ఒక అగ్నిమాపక కేంద్రాన్ని ఏర్పాటు చేసే ప్రతిపాదన ఏదైనా వున్నదా;

ఆ. అయితే, ఎప్పటిలోగా ఏర్పాటు చేస్తారు?

హోం శాఖ మంత్రి ( శ్రీ కె. జానారెడ్డి ) :

అ. లేదండీ.

ఆ. ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ పల్లె రఘునాథరెడ్డి : అధ్యక్షా, అనంతపురం జిల్లాలో ఓబిసి మండల కేంద్రానికి నల్లమాడ, అమ్మడగురు, గోరంట్ల – వంటి నాలుగు మండలాలకు సమాన దూరంలో అగ్నిమాపక కేంద్రం ఉంది. ఈ మండలాల జనాభా దాదాపు 2 లక్షల 25 వేలు పైన ఉంది. ప్రతి ఏటా సగటున 50 నుంచి 60 అగ్ని ప్రమాదాలు జరుగుతున్నాయి. గడ్డివాములు, ఇళ్లు కాలిపోతున్నాయి. దగ్గరలో, అంటే కదిరి, పుట్టపర్తి, హిందూపూర్‌లు 40-50 కిలోమీటర్ల దూరంలో ఉన్నాయి. ప్రమాదాలు సంభవిస్తే చాలా ఇబ్బందికరంగా ఉంది. పదేళ్ల నుంచి ముక్తకంఠంతో ఫైర్ స్టేషను కావాలని కోరుతున్నాము. ఫైర్ స్టేషనుకు కావలసిన కండిషన్సు దాదాపు 2 ఎకరాల స్థలం, రూ.50 వేలు కట్టడానికి సిద్ధంగా ఉన్నారు. దయచేసి, ఫైర్ స్టేషను గురించి నిర్దిష్టమైన చర్య తీసుకుంటారా?

ఉ.11.20

శ్రీ కె. జానారెడ్డి : అధ్యక్షా, ఇప్పటికి అనంతపూర్‌లో 12 ఫైర్ స్టేషన్స్ ఉన్నాయి. నల్లమడ, సింగనమల నియోజకవర్గాల్లో ఫైర్ స్టేషన్ లేదు. ఓబుల దేవర చెరువు (ఓబిసి) నల్లమడ నియోజకవర్గంలో ఉంది. దీనికి 20 కి.మీ.ల దూరంలో కదిరి నియోజకవర్గం ఉంది. పుట్టపర్తి కూడా 40 కి.మీ. దూరంలో ఉంది. అలాగే ఈ ఓబులదేవర చెరువు గ్రామం నుండి ఫైర్ సంఘటనకు సంబంధించిన సమాచారం వచ్చిన వెంటనే కదిరి నియోజకవర్గంలో ఉన్న ఫైర్ స్టేషన్ సిబ్బంది హాజరౌతున్నారు. ఓబుల దేవర చెరువు (ఓబిసి) నుండి సంవత్సరానికి పది కాల్స్ మాత్రమే వస్తున్నాయి. చాలా మండలాలు 40,45 కి.మీ దూరంలో పనిచేస్తున్న విషయం మనందరికి తెలిసిందే. ప్రస్థతం అక్కడ ఫైర్ స్టేషన్ పెట్టే ప్రతిపాదన లేదు. నల్లమడ నియోజకవర్గానికి సంబంధించిన ప్రతిపాదన ఉంది. అది ప్రభుత్వ పరిశీలనలో ఉంది.

శ్రీ పల్లె రఘునాథరెడ్డి : అధ్యక్షా , 20 కి.మీ.లు అంటున్నారేగానీ అది నాలుగు మండలాలకు సంబంధించిన సెంటర్ పాయింట్. పది మండలాలకు సంబంధించి కదరి ఫైర్ స్టేషన్‌పై ఎక్కువ వత్తిడి ఉంది.

దయచేసి ఓబులదేవర చెరువు మండలంలో ఫైర్ స్టేషన్ ఏర్పాటు చేస్తే మిగతా నాలుగు మండలాలకు కూడా పని చేస్తుంది.

శ్రీ కె. జానారెడ్డి : నల్లమడ నియోజక వర్గానికి సంబంధించి ఫైర్ స్టేషన్ ఏర్పాటు ప్రతిపాదన ఉంది. సభ్యులు చెప్పిన ఓబుల దేవర చెరువు (ఓబిసి) మండలం మధ్యలో ఉంటుంది. ఫీజిబిలిటీ రిపోర్టు అడిగాము. నల్లమడ నియోజకవర్గంలో పెట్టదలచుకొన్న ఫైర్ స్టేషన్ని, ఓబుల దేవర చెరువు (ఓబిసి) దగ్గర పెట్టే ప్రతిపాదన బాగుందంటే, ఇక్కడే పెట్టడానికి ప్రయత్నం చేస్తాను.

## వసతి గృహాలలోని విద్యార్థులకు వైద్య సౌకర్యాలు

ప్రశ్న నెం 20(1466)
శ్రీ కె.ఆర్. ఆమోస్, ఎం.ఎల్.సి.

గౌరవనీయులైన ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :

అ) నెలలో మొదటి మూడు రోజులలో సంక్షేమ హాస్టళ్లను సందర్శించవలసిందిగా ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని వైద్య అధికారికి ప్రభుత్వం ఆదేశాలను జారీ చేసిన విషయం వాస్తవమేనా :

ఆ) పై ఇదేశాలను ఖచ్చితంగా పాటిస్తున్నారా :

సి) లేనట్లైతే, సంక్షేమ హాస్టల్‌లోని విద్యార్థుల ఆరోగ్యాన్ని రక్షించటానికి తీసుకుంటున్న చర్యలు ఏమిటి ?

<u>ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి ( శ్రీ సంభాని చంద్రశేఖర్)</u>

అ) అవునండీ
ఆ) అవునండీ
ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

★ ★ ★

శ్రీ కె.అర్. ఆమోస్ : అధ్యక్షా, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని వైద్యాధికారి సంక్షేమ హాస్టళ్లను సందర్శించారా అంటే మంత్రి గారి నుండి సంతృప్తికరమైన సమాధానం రాలేదు. నాదగ్గర ఉన్న సమాచారం ప్రకారం ఈ సంవత్సరంలో 85 మంది హాస్టల్ విద్యార్థులు చనిపోయారు. చనిపోయిన చిన్నారులు 6 నుండి 12 సంవత్సరాల లోపుగల వారే. హాస్టళ్లలో హెల్త్ క్యాంపులు, హెల్త్ చెకప్‌లు, హెల్త్ కార్డులు వంటివి రెగ్యులర్‌గా మెయింటేన్ చేస్తే బాగుంటుంది. హాస్టళ్లలో హెల్త్ ప్యాకేజీని తప్పకుండా ఇంట్రొడ్యూస్ చేసి, ఇమ్యునైజేషన్, సప్లిమెంటరీ న్యూట్రీషన్, రెఫరల్ సర్వీసులు, డీవార్మింగ్ తదితరాలతోబాటు మెడికల్ ఇన్స్యూరెన్స్ స్కీమ్ ఇంట్రొ

డ్యూస్ చేస్తే బాగుంటుంది. మల్టీపర్పస్ హెల్త్ వర్కర్స్‌తో ఎప్పటికప్పుడు హెల్త్ సెంటర్స్ విజిట్ పెడితే, ఆటోమెటిక్‌గా అనేక సమస్యలు రాకుండా ఉంటాయి. హాస్టళ్లలో హెల్త్ అండ్ ఎన్విరాన్‌మెంట్ ఇంప్రూవ్‌మెంట్‌కి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ సంభాని చంద్రశేఖర్ : అధ్యక్షా, హాస్టళ్లలో ఉండే పిల్లలు బిలో పావర్టీ లెవల్ కుటుంబాల వారి పిల్లలు. కాబట్టి, గ్రూప్ ఇన్స్యూరెన్స్‌లో వారు ఇంక్లూడ్ అవుతారు. వీరికి సపరేట్ ఇన్స్యూరెన్స్ అక్కరలేదని అనుకొంటాను. మిగతా అన్ని రకాలైన ప్యాకేజీలు హాస్టళ్లలో జరుగుతున్నాయని సభ్యులు శ్యాటిస్‌ఫ్యాక్టరీ వ్యక్తం చేశారు. ఇప్పటి వరకు ఆరోగ్య విషయమై స్కీన్డ్ చిల్డ్రన్ 3,99,099 మంది. ఎస్.సి. హాస్టల్స్ 220 కాగా, అందు 2,37,212 మంది ఎస్.సి. విద్యార్థులు ట్రీట్ కాబడ్డారు. ఎస్.టి. హాస్టల్స్ 453 ఉండగా, అందు 49,326 మందిని ట్రీట్ చేయడం జరిగింది. బి.సి. హాస్టళ్లు 1416 ఉండగా అందు 27,698 మందిని ట్రీట్ చేయడం జరిగింది. ఆశ్రమ స్కూల్స్ 581 ఉండగా, అందు 64,863 మందిని ట్రీట్ చేయడం జరిగింది. సభ్యులు చేసిన సూచనలను తీసుకొంటాము.

శ్రీ కె.ఆర్. ఆమోస్ : చనిపోయిన విద్యార్థుల వివరాలు మంత్రి గార్కి పంపిస్తాను.

మిస్టర్ ఛైర్మన్ : మీరు డైరెక్టుగా వివరాలు మంత్రి గార్కి ఎట్లా ఇస్తారు. మీరు మండలి కార్యదర్శి ద్వారా పంపించండి.

శ్రీ చుక్కా రామయ్య : అధ్యక్షా, మొన్న సంభవించిన వరదల వల్ల స్కూల్స్, హాస్టళ్ల పరిస్థితి చాలా అధ్వాన్నంగా తయారైంది. చాలా మంది విద్యార్థులు విష జ్వరాలతో చనిపోతున్నారు. మంచినీరు కలుషితమౌతోంది. వర్షాల వల్ల హాస్టళ్లు ఎఫెక్ట్ అయ్యాయి. ఆ ప్రాంతాల్లో ఉన్న హాస్టళ్లను సందర్శించే విధంగా ఆర్డర్స్ పాస్ చేయాలని అనుకొంటున్నారా?

శ్రీమతి పుల్లా పద్మావతి : అధ్యక్షా, పదకొండు, పన్నెండేళ్ల వయసుకల బాలికలు మెచ్యూర్ కావడం వల్ల వారు నానా ఇబ్బందులకు గురౌతున్నారు. వారికి పరిశుభ్రత గురించి, పాటించాల్సిన విషయాలను తెలియజేయడానికై గైనకాలజిస్ట్‌లచే రెండు, మూడు మాసాలకు ఒక పర్యాయం చెకప్ చేయిస్తే బాగుంటుంది. ఎ.ఎన్. ఎమ్.ల ద్వారా కూడా రెగ్యులర్‌గా హెల్త్ చెకప్ చేయిస్తే కూడా బాగుంటుందని తెలియజేస్తున్నాను.

శ్రీ జూపూడి ప్రభాకర్ రావు : అధ్యక్షా, ఇటీవల మహబూబ్‌నగర్ జిల్లాలో సీనియర్ ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థిని హాస్పిటలైజై నిమ్స్ ఆసుపత్రిలో చనిపోవడం జరిగింది. ఆ కాలేజీలో ఉండడానికి ఒక ఎ.ఎన్.ఎమ్. నర్స్ అయితే ఉన్నారు కానీ, హాస్పటల్‌కి తీసుకువెళ్లడానికి అక్కడ డాక్టర్ లేరు. ఇది కంప్లైంట్‌గా నేను చెప్పడం లేదు. నేను రీసెంట్‌గా వికారాబాద్ వెళ్లాను. అక్కడ సోషల్ వెల్ఫేర్ గర్ల్స్ రెసిడెన్షియల్ స్కూల్ చక్కని వాతావరణంలో ఉంది. విద్యార్థినులు కూడా చాలా హెల్తీగా ఉన్నారు. దీన్ని ఒకవైపు వైపు అప్రీషియేట్ చేస్తూనే, రెండోవైపు వైద్యానికి సంబంధించి అవసరమైన జాగ్రత్తలు తీసుకొంటే బాగుంటుందని తెలియజేస్తున్నాను.

శ్రీ సంభాని చంద్రశేఖర్ : అధ్యక్షా, గౌరవ సభ్యులు రామయ్య గారు చెప్పారు. హెల్త్ డిపార్ట్‌మెంట్‌కి కొంత సంబంధం ఉన్నప్పటికి, శ్యానిటేషన్ ప్రోగ్రామ్ ఇందిరమ్మ పథకం క్రింద తీసుకొంటున్నారు. ప్రతి స్కూల్లో శ్యానిటేషన్, టాయిలెట్స్, త్రాగునీరు వంటి సదుపాయాలు కల్పించడం జరుగుతోంది. హాస్టల్ విద్యార్థులు చని పోవడం అన్నది ఎక్కడా లేదు. జనరల్‌గా విద్యార్థులకు ఫీవర్ వస్తే వారు ఇంటికి వెళ్లిపోతున్నారు. హాస్టళ్లలో ఉండి చనిపోయే వారు చాలా తక్కువ. మీదగ్గర స్పెసిఫిక్ సమాచారం ఉంటే దాన్ని నా దృష్టికి తీసుకురావచ్చు.

శ్రీ చూక్కా రామయ్య : నా దగ్గర సమాచారం లేకుండా నేను కౌన్సిల్‌లో ఎప్పుడూ మాట్లాడను.

శ్రీ సంభాని చంద్రశేఖర్ : గౌరవ సభ్యులు ఇచ్చిన సూచనలను పరిగణనలోకి తీసుకొని పరిశీలిస్తానని మనవి చేస్తున్నాను.

ఉ.11.30

మిస్టర్ ఛైర్మన్: క్వశ్చనవర్ పూర్తి అయింది. సంతాప తీర్మానం .

**సంతాప ప్రతిపాదన**

**మాజీ శాసన పరిషత్ సభ్యులు శ్రీ ముదుగంటి కృష్ణారెడ్డి మృతి పట్ల**

' ' ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర శాసన పరిషత్తు మాజీ సభ్యులు శ్రీ ముదుగంటి కృష్ణా రెడ్డి గారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాడ సానుభూతిని తెలియజేస్తున్నది. ' '

స్వాతంత్ర్య సమర యోధులైన శ్రీ ముదుగంటి కృష్ణా రెడ్డి గారు కరీంనగర్ జిల్లా, రామడుగు మండలం, గుండిగోపాలరావు పేట వాస్తవ్యులు. 1926 సంవత్సరం అక్టోబరు ఒకటవ తేదీన జన్మించిన కృష్ణా రెడ్డి గారు చిన్నతనంలోనే స్వాతంత్ర్య సమరంలో పాల్గొన్నారు. కరీంనగర్ జిల్లా, చొప్పదండి, ధర్మపురి గ్రామాలలో సుమారు పది సంవత్సరాల పాటు సైన్సు ఉపాధ్యాయునిగా పని చేశారు. ఆయన రెండు సార్లు రామడుగు మండలం గోపాలరావుపేట గ్రామ సర్పంచిగా ఎన్నికయ్యారు. 1972 నుండి 1976 సంవత్సరం వరకు కరీంనగర్ జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షునిగా బాధ్యతలు నిర్వర్తించారు. అదే సమయంలో ఆయన గంగాధార పంచాయితి సమితి అధ్యక్షునిగా ఎన్నికయ్యారు. 1981 సంవత్సరంలో కరీంనగర్ స్థానిక సంస్థల అభ్యర్థిగా శాసన పరిషత్తుకు ఎన్నికైనారు. వీరు రైతుల సంక్షేమానికి మరియు జిల్లా అభివృద్ధికి ఎనలేని కృషి చేశారు.

వీరు 2008 సంవత్సరం మే 14వ తేదీన మరణించారు. వీరి వయస్సు 81 సంవత్సరాలు.

వీరి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ రెండు నిమిషములపాటు మౌనం పాటిద్దాం .

( సభలో అందరూ స్వాతంత్ర్య సమర యోధులైన శ్రీ ముదుగంటి కృష్ణా రెడ్డి గారి ఆత్మ శాంతి కొరకు మౌనం పాటించారు. )

# సభా సమక్షంలో ఉంచిన పత్రములు

MR.CHAIRMAN: All the papers are deemed to be laid on the table of the House.

1. A copy of the 47th Annual report & Accounts of Andhra Pradesh State Warehousing Corporation for the year 2004-2005, as required under Section 31(11) of Warehousing Corporations Act, 1962.

2. A copy of the Annual Report of the Andhra Pradesh Commission for Backward Classes for the year 2006-2007, as required under Section 15 of the Andhra Pradesh Commission for Backward Classes Act, 1993 (Act No. 20 of 1993)

3. A copy of the 20th Annual Report of Andhra Pradesh Beverages Corporation Limited for the year 2006-2007, in compliance with Section 619 (3) of Companies Act, 1956, along with reasons for delay.

4. A copy of the 25th Annual Report of Andhra Pradesh Housing Corporation Limited for the year 2003-2004, in compliance with Section 619(3) of Companies Act, 1956, along with reasons for delay.

## PAPER PLACED ON THE TABLE

**సభా సమక్షంలో పెట్టిన పత్రములు :**

A copy of the report on the decisions of the Business Advisory Committee taken at its meeting held on 26th August, 2008.

MR.CHAIRMAN; Now, the House is adjourned for tea break for 10 minutes at 11-32 a.m.

(Then the House was adjourned for tea break for 10 minutes at 11-32 a.m.)

ఉ.11.50

(The House Re-Assembled at 11.55 a.m)

(మిస్టర్ ఛైర్మన్ అధ్యక్ష స్థానం వహించారు)

**అర్జీల సమర్పణ**

శ్రీ జల్లి విల్సన్: అధ్యక్షా, ఈరోజున గ్రామీణ పేదలైన వ్యవసాయ కార్మికులు, వారు నిత్యమూ ఎదుర్కొంటున్న ధీర్ఘకాలికంగా ఉన్న వారి సమస్యలన్నింటినీ పరిష్కారించాలని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేస్తూ, ఈరోజున వారు పెద్దయెత్తున హైదరాబాద్ నగరానికి తరలిరావడం జరిగింది. వారు ప్రధానంగా చేస్తున్న డిమాండ్లను సభముందు ఉంచి, తమరి ద్వారా ప్రభుత్వానికి తెలియజేయాలని ఈ పిటీషన్‌ను తమరికి సమర్పిస్తున్నాను. అందులో ముఖ్యంగా ఇటీవల కాలంలో పేద ప్రజల స్వాధీనంలో ఉన్న సాగు భూములు, ఇళ్ల స్థలాలకు, పట్టాలు ఇవ్వాలని మొదటి డిమాండు. అలాగే గౌరవనీయులు కోనేరు రంగారావుగారి భూ-కమిటీ సిఫారసులన్నీ నిర్ధిష్ట కాలంలో అమలుపరచాలనేది, సమగ్ర సర్వే చేసి, ప్రభుత్వ

భూములనింటినీ సేకరించి పేద ప్రజలకు, వ్యవసాయ భూములు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, అలాగే ప్రతి పక్కా ఇంటి నిర్మాణానికి పెరుగుతున్న ధరలను బట్టి లక్ష రూపాయలు చేయాలని, లేదా ప్రభుత్వమే బాధ్యత తీసుకొని నిర్మాణం చేయాలని, అలానే వృద్ధప్య, వితంతువు, వికలాంగు పెన్షన్లను నెలకు కనీసం వెయ్యి రూపాయలకు పెంచాలని, వ్యవసాయ కార్మికులకు సమగ్రమైన కేంద్ర కార్మిక చట్టాన్ని చేయాలని, ఇటీవల సలహా బోర్డు ఆమోదించిన కనీస వేతనాల చట్టాన్ని ప్రభుత్వం వెంటనే చేసి, దానిని అమలు జరపాలని చెప్పి, పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలను అరికట్టి, చౌకధరల దుకాణాల ద్వారా అందించాలని, తెల్ల కార్డులోని ప్రతి వ్యక్తికి నెలకు కనీసం 15 కిలోలు రూ.2 బియ్యం ఇవ్వాలని, జాతీయ గ్రామీణ ఉపాధి హామి పథకం పకడ్బందీగా అమలు జరపాలని, వ్యవసాయ పనులు లేని ఖాళీ రోజులలో మాత్రమే పనులు కల్పించి, చట్ట ప్రకారం వంద రోజులు పూర్తి చేయాలని, ఉపాధి వేతనం అనేది రోజుకు రూ.150/- ఇవ్వాలని, ఎస్టీలతోబాటు పేదలందరికీ అటవీ హక్కుల చట్టం వర్తింప చేయాలని, ఆచరణ సాధ్యం కాని, కఠినతరమైన నిబంధనలను ఇందులోనుంచి తొలగించాలని, నిర్మాణంలో ఉన్న సాగు నీటి ప్రాజెక్టులను పూర్తి చేయాలని, అలాగే నిర్వాసితుల యొక్క సమస్యలను మానవతా దృక్పధంతో అన్నివిధాల వారిని ఆదుకోవాలని,

మ.12.00

నెలకు రూ.200/-వినియోగించే SC, ST. BCల ఇళ్లకు ఉచిత విద్యుత్ ఇవ్వాలని, పేద వాళ్లందరికి ఉచితంగా వంట గ్యాస్ సరఫరా చేయాలని , అన్ని గ్రామాలలో రక్షిత త్రాగు నీరు, రోడ్లు, పారిశుధ్యం, లైట్లు, విద్యా వైద్యం, లైబ్రరీ ఉపాధి సౌకర్యాలు కల్పించాలని పేదలందరికి ఉపయోగపడే విధంగా రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాన్ని సక్రమంగా అమలు జరపాలని చెప్పి ఈ సందర్భంగా తమరికి మనవి చేస్తున్నాను .

## ప్రత్యేక ప్రస్తావన
## చేనేత కార్మికుల సమస్యల గురించి

శ్రీ చేరుపల్లి సీతారాములుః అధ్యక్షా, చేనేత కార్మికులు చాలా తీవ్రమైనటువంటి సంక్షోభంలో ఉన్నారు . ఏ ప్రభుత్వాలు వచ్చినా చేనేత గురించి మాట్లాడటమే తప్ప తగిన న్యాయం జరగడం లేదనేది చేనేత కార్మికులలో బలమైన అభిప్రాయం ఉన్నది . వాళ్ల సమస్యల పరిష్కారం కోసం ఈ రోజు మహా ధర్నా కార్యక్రమాన్ని ఇందిరాపార్కు దగ్గర ఏర్పాటు చేశారు . రాష్ట్ర వ్యాప్తంగా వేలాది మంది చేనేత కార్మికులు హాజరు కావడం జరిగింది . ముఖ్యంగా వాళ్లు పనులు లేక పస్తులు ఉండే పరిస్థితి . ఇవ్వాల్టికి కూడా ఆకలి చావులు, ఆత్మ హత్యలకు గురవుతున్న పరిస్థితి ఉన్నది . ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత కూడా సుమారు 650 మంది చేనేత కార్మికులు ఆకలి చావులకు, ఆత్మ హత్యలకు గురికావడమనేది శోచనీయమైనటువంటి విషయం . ప్రధానమైన డిమాండ్స్ ఏమిటంటే అసలు బడ్జెట్ చేనేత, జౌళి రెండింటికి కలిపి ఇస్తున్నారు . నా విజ్ఞప్తి ఏమిటంటే చేనేత, జౌళిని విడదీయాలి . చేనేత, జౌళిని కలపడం వల్ల తొడేలును, మేకను కలిపి ఒక దగ్గర కట్టేసినట్లు ఉన్నది . ఇప్పుడిస్తున్నటువంటి 164 కోట్ల రూపాయలలో రూ.120 కోట్లు జౌళికే ఇస్తున్నారు . కేవలం రూ.43 కోట్లు మాత్రమే చేనేత రంగానికి కేటాయించబడుతున్నది . అందుకనే చేనేత, జౌళి డివైడ్ చేయడం, రూ.600 కోట్లు చేనేతకు సెపరేట్‌గా బడ్జెట్ కేటాయింపు జరగాలన్నది ఒక ప్రధానమైన డిమాండ్ కావడం, అదే విధంగా బట్టలు నేసినటువంటి వారికి కూలీ గిట్టుబాటు కావడం లేదు అధ్యక్షా . అయిదు సంవత్సరాల క్రితం మినిమమ్ వేజెస్ ఇంప్లిమెంట్ చేశారు . అయిదు సంవత్సరాల నుంచి ఇప్పటి వరకు వాళ్లకు కూలీ పెంచడం లేదు . పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వాళ్లకు కూలీ పెరుగలేదు . దాని వల్ల దివాలా తీసి అప్పులై ఆత్మహత్యలు

చేసుకుంటున్నారు . అందుకని మినిమమ్ వేజెస్ ఇంప్లిమెంట్ చేయాలి . పెరుగుతున్న ధరలకు అనుగుణంగా అమలు చేయాలి . అది చేయకుండా వేరే ఏ మార్గం ఆలోచించినా ప్రయోజనం లేదు . అందుకని ఆ విషయంలో ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని నేను కోరుతున్నాను . ఇంకొక ముఖ్యమైన విషయం ఏమిటంటే అప్పును పావలా వడ్డీకి ప్రభుత్వం ఇస్తామంటున్నది . కాని బ్యాంకు వాళ్లు ఎవ్వరూ ఇవ్వడం లేదు . బ్యాంకు గ్యారంటీ లేకుండా మగ్గానికి ఒక లక్ష రూపాయలు డైరెక్టుగా వడ్డీ లేని అప్పు ఇచ్చి వాళ్ల పెట్టుబడి వాళ్లకు ఇచ్చి వాళ్ల కాళ్ల మీద వాళ్లు నిలబడే విధంగా చర్యలు తీసుకుంటే న్యాయం జరుగుతుందని చెబుతున్నాను అధ్యక్షా . అదే విధంగా అప్పును చేనేత కార్మికులు సహకార సంఘాలకు ఉన్నటువంటి అప్పులన్నీ రద్దు చేసి మళ్లీ వాళ్లకు అప్పులు ఇచ్చే విధమైన చర్యలు తీసుకోవాలనేది కూడా ఒక ప్రధానమైన కోరికగా ఉన్నది . ఈ విషయాలను తమరి ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తున్నాం . మెమొరాండం కూడా ఉన్నది . చేనేత పార్కులను ఏర్పాటు చేయాలని మరియు ఇతర సంక్షేమ పథకాలను అమలు చేయాలని జనతా వస్త్ర పథకాన్ని పునరుద్ధరించాలనే ప్రధానంగా ఉన్నది అధ్యక్షా . ఈ విషయాలను ప్రభుత్వం దృష్టికి తీసుకుపోవాలని కోరుతూ ఈ యొక్క డిమాండ్ పత్రాన్ని తమరికి అందిస్తున్నాను అధ్యక్షా .

**ప్రభుత్వ బిల్లులు**

**i) 2008, ఆంధ్ర ప్రదేశ్ విశ్వ విద్యాలయాల (సవరణ) బిల్లు**

**ii)2008, జవహర్‌లాల్ నెహ్రూ వాస్తు శిల్ప శాస్త్ర మరియు లలిత కళల విశ్వ విద్యాలయ బిల్లు**

**iii) 2008, జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వ విద్యాలయాల బిల్లు**

MR. CHAIRMAN : Now, Introduction of Government Bills.

SRI R.CHENGA REDDY (MINISTER FOR LAW & COURTS):Sir, I beg to move:

1) "That leave be granted to introduce the Andhra Pradesh Universities (Amendment) Bill, 2008."

2) "That leave be granted to introduce the Jawaharlal Nehru Architecture and Fine Arts University Bill, 2008."

3) "That leave be granted to Introduce the Jawaharlal Nehru Technological Universities Bill, 2008."

MR.CHAIRMAN: Motion moved.
The question is:

1) "That leave be granted to introduce the Andhra Pradesh Universities (Amendment) Bill, 2008."

2) "That leave be granted to introduce the Jawaharlal Nehru Architecture and Fine Arts University Bill, 2008."

3) "That leave be granted to introduce the Jawaharlal Nehru Technological Universities Bill, 2008.

(Pause)

The motion was adopted and the Bills were introduced.

స్వల్ప వ్యవధి చర్చ

MR. CHAIRMAN : Now, Short Discussion on Arogyasri and Health programmes. **(అనుబంధం)**

డా. మసాల పద్మజః అధ్యక్షా, ఆరోగ్యశ్రీ మీద మరియు ఇతర ఆరోగ్య పద్దతుల మీద మాట్లాడే అవకాశం కల్పించినందుకు ముందుగా మీకు ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను . ఏ దేశం అభివృద్ధి చెందాలన్నా ఆ దేశం యొక దశ, దిశ నిర్దేశించేది విద్యా వైద్య రంగాలే . ప్రజల జీవన ప్రమాణాలు పెంచేవి కూడా ఈ రంగాలే అధ్యక్షా . మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 60 సంవత్సరాలైనా ఈ రంగాలు మాత్రం ఇంతవరకు అభివృద్ది చెందలేదు . అధికారంలోకి వచ్చిన ప్రభుత్వాలు ఈ రంగాలకు ప్రాధాన్యత ఇచ్చినట్లు ఉంటే ఈ రోజు ప్రజారోగ్యానికి ఒక హామీ అంటూ ఉండేది అధ్యక్షా . వంద కోట్ల జనాభాకు పైగా ఉన్న ఈ దేశంలో జనాభాకు అనుగుణంగా వైద్య సదుపాయాలు లేవు . అందువలన గ్రామీణ పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు వైద్యం అందుకోలేనంత దూరంలో ఉంది అధ్యక్షా . రాష్ట్రంలో పరిస్థితి ఇందుకు భిన్నంగా ఏమీ లేదు . ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మాత్రం వైద్య రంగాన్ని నిర్వీర్యం చేసింది . ఈ ప్రభుత్వం మాత్రం 8 కోట్ల ఆంధ్ర ప్రజారోగ్యానికి ప్రత్యామ్నాయంగా ఆరోగ్యశ్రీని భావిస్తోంది . సర్వరోగ నివారిణి ఆరోగ్యశ్రీ అంటున్నారు అధ్యక్షా . దీనికి ఉదాహరణగా మొన్న సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లోనే ప్రభుత్వం నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంలో కూడా ఆరోగ్యశ్రీ శకటం దర్జాగా ముందు స్థానం ఉంటే ఆరోగ్య శాఖ శకటం మాత్రం ఎనిమిదవ స్థానంలో ఉంది . అంటే దీన్ని బట్టి చూస్తే ఆరోగ్యశ్రీకి ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యత మరియు వైద్య ఆరోగ్య శాఖపై కనబరుస్తున్న వివక్షణ క్లియర్‌గానే తెలుస్తుంది. అంటే పరిమిత ప్రయోజనాలు ఉన్న ఈ పథకానికి విస్తృత ప్రచారం కల్పిస్తూ దీనికి సంబంధించిన ప్రారంభోత్సవాలకు మాత్రం జిల్లాలలో అట్టహాసంగా నిర్వహిస్తూ రోగాలతో కొట్టుమిట్టాడుతున్న సామాన్య ప్రజానీకాన్ని మాత్రం గాలికి వదిలివేయడం చాలా శోచనీయం . ఫలితంగా అంటువ్యాధులు విజృంభించడంతో రాష్ట్రంలో ఇటీవల 300 లకు పైగా జనాభా మృత్యువాత పడ్డారు . సాక్షాత్తూ వైద్య ఆరోగ్య శాఖకు సంబంధించిన ఇరువురు మంత్రులు ఉన్న ఖమ్మం జిల్లాలోనే 85 మంది మృత్యువాత పడ్డారంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు అధ్యక్షా . అలాగే చింతపల్లి ఎమ్మెల్యే అయిన దేముడు గారు అనారోగ్యం పాలై దాదాపు నెల రోజులు అవస్థలు పడి ఈ విధంగా ఆయన ఆవేదన వ్యక్తం చేశారు . " మా ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనులంతా విష జ్వరాలతో అల్లాడుతున్నారు . దోమలు స్వైర విహారం చేస్తున్నాయి . వైద్యులు లేరు, మందులు లేవు . సరైన త్రాగునీటి వ్యవస్థ లేదు . ప్రభుత్వం నిర్లక్ష్యం వల్లనే ఇదంతా జరుగుతోంది" అని సాక్షాత్తూ ఒక ఎమ్మెల్యేనే ఈ విధంగా బాధ పడటం రాష్ట్రంలో వైద్య ఆరోగ్య దుస్థితికి నిలువుటద్దంగా నిలుస్తుంది. ఏజెన్సీ ప్రాంతాలలోనే కాదు మైదాన ప్రాంతాలలో అలాగే పట్టణాలలో, నగరాలలో కూడా మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా తదితర వ్యాధుల బారిన పడుతున్నారు అధ్యక్షా . సాధారణ వైద్య సేవలు కూడా అందక నరకం అనుభవిస్తున్నారు . అయినప్పటికీ ఈ ప్రభుత్వంలో ఎలాంటి చలనం లేదు . ఎప్పటికప్పుడు తాత్కాలిక చర్యలతోనే సరిపెడుతోంది కాని శాశ్వత ప్రయోజనాలు వనగూరే

చర్యలు మాత్రం ప్రయత్నించడం లేదు . రోగం ఒకటైతే మందు ఒకటి అనే రీతిలో మౌలిక సమస్యలను విస్మరించి ఆరోగ్యశ్రీ పథకాన్నే సర్వస్వంగా భావిస్తున్నారు . ఆర్థికాభివృద్ధికి ఆరోగ్యానికి మధ్య విడదీయరాని బంధం ఉంది అధ్యక్షా . మనిషి సగటు జీవిత కాలం అయిదు సంవత్సరాలు పెరిగితే వృద్ధి రేటు మాత్రం 0.5 శాతం పెరుగుతుందని అంచనా . ఇంతటి కీలక రంగానికి రాష్ట్రంలో ఈ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత మాత్రం నిర్లక్ష్య ధోరణి వ్యక్తమవుతుంది . ప్రజారోగ్యానికి అవసరమైన నిధులు ఇచ్చి, మౌలిక సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేయడం లేదనేది జగమెరిగిన సత్యం . నాలుగున్నర సంవత్సరాల కాలంలో రాష్ట్రంలో ఒక కొత్త ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కాని, ఆసుపత్రి కాని ప్రారంభం చేయలేదు . అలాగే వైద్య సిబ్బంది నియామకాలపై కూడా శ్రద్ధ వహించడం లేదు అధ్యక్షా. గత ప్రభుత్వంలో మాత్రం 4,907 మంది డాక్టర్లను నియమించారు . అలాగే 4,977 మంది నర్సులను, 7,599 మంది పారా మెడికల్ స్టాఫ్‌ను నియమించారు .

మ. 12.10

అలాగే రూ.420.00 కోట్ల ఖర్చుతో ప్రభుత్వ ఆసుపత్రులను, ఏరియా ఆసుపత్రులను, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు పక్కా భవనాలను నిర్మించారు. అంతే గాకుండా మరో రూ. 30.00 కోట్ల నుండి రూ. 100.00 కోట్ల బడ్జెట్‌ను మందుల కొనుగోలుకు కేటాయింపు జరిగింది. గిరిజన ప్రాంతాల్లో సుమారు 8,500 మంది సామాజిక ఆరోగ్య కార్యకర్తలను నియమించారు. రోజంతా పనిచేసే దాదాపు 480 ప్రైమరీ హెల్త్ సెంటర్లను ఏర్పాటు చేశారు. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మాత్రం గత నాలుగున్నరేళ్లలో కేవలం 3,508 మంది డాక్టర్లను నియమించడం జరిగింది. ఒకసారి చూస్తే భారత దేశంలోని మన రాష్ట్రంలో ప్రతియేట ఆరు కోట్ల మంది ప్రజలు వైద్యం కోసం ఆసుపత్రులకు వెళ్తుంటారు. వీళ్లకు మందుల కోసం రూ.500.00 కోట్లు ఖర్చవుతుంది. అసలు మన రాష్ట్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల సంఖ్యేమో 1571 , ఉప ఆరోగ్య కేంద్రాలేమో 12,522, అలాగే ప్రభుత్వాసుపత్రుల సంఖ్యేమో 71 కి గానూ, బడ్జెట్ కేటాయిపులు మాత్రం చాలా తక్కువగా వున్నాయి. అలాగే Out Patients సంఖ్య చూసినట్లయితే 2,84,84,828 మంది, In Patients సంఖ్యేమో మాత్రం 6,45,882 మంది వున్నారు. ఇంత మందికి గానూ, ప్రభుత్వం మందుల కొనుగోలు కొరకు ఖర్చు చేసేది మాత్రం కేవలం రూ. 161.94 కోట్లు. అలాగే బడ్జెట్ విషయానికొస్తే, ప్రభుత్వం చాలా ఘనంగా లక్ష కోట్ల బడ్జెటని చెప్పుకొంటోంది. లక్ష కోట్ల బడ్జెట్‌లో ' ఆరోగ్యానికి ' కేటాయించింది మాత్రం కేవలం మూడు శాతమే. అదే ప్రక్కనున్న తమిళనాడు రాష్ట్రంలో నైతే ఎనిమిది శాతం, కేరళ రాష్ట్రంలో నైతే పదకొండు శాతం, అలాగే కర్ణాటక రాష్ట్రానికొస్తే తొమ్మిది శాతం ' ఆరోగ్యానికి ' ఖర్చు చేస్తున్నారు. ఆ శాతాన్ని బట్టి తెలుస్తుంది ప్రభుత్వానికి ప్రజారోగ్యంపై ఎంత చిత్తశుద్ధి వుందనేది. అలాగే 2001 సంవత్సరపు జాతీయ ఆరోగ్య విధానం ప్రకారం బడ్జెట్‌లో ఏడు శాతాన్ని ఆరోగంపై ఖర్చు చేయాల్సి వుంది. జి.డి.పి.లో మూడు శాతం నిధులను ఆరోగ్యం కొరకు కేటాయిస్తామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మెనిఫెస్టోలో వాగ్దానం చేసింది. కానీ ఆ మేరకు నిధులను మాత్రం బడ్జెట్‌లో కేటాయించలేదు. అలాగే కేంద్ర ప్రభుత్వం కూడా మొత్తం వ్యయంలో కేవలం 3.90% మాత్రమే ఆరోగ్యంపై ఖర్చు చేస్తుంది. ఇది జి.డి.పి.లో 1 % కంటే తక్కువే. అలాగే ప్రతి సీజన్‌లో కూడా వ్యాదులు విజృంభిస్తున్నా, వాటి నివారణకు ప్రత్యేకంగా ఎలాంటి నిధులు కేటాయించడం లేదు. ఒకసారి ఈ సీజన్‌లో చూస్తే, రాష్ట్రంలో ఎక్కడ చూసినా మలేరియా కేసులు నమోదవుతున్నాయి. 2008 వ సంవత్సరానికిగానూ, ఇప్పటిదాక దాదాపు 11000 మలేరియా కేసులు నమోదైనట్టు ప్రభుత్వ లెక్కలే చెబుతున్నాయి. రాష్ట్రంలోని పలు జిల్లాల్లో డెంగ్యూ వ్యాది వ్యాపించింది. అనంత పురం జిల్లాలో గన్యా వ్యాది మళ్లీ పునరావృతమైంది. తూర్పు గోదావరి జిల్లాలో మళ్లీ పోలియో కేసులు నమోదవుతున్నాయి. నిజామాబాద్ జిల్లాలో

మొదడు వాపు వ్యాధి సంభవించాయి. రకరకాల వ్యాధులు ప్రభలుతున్నాయి. ప్రభుత్వం ఇంత గొప్పగా చెప్పుకుంటున్న ' ఆరోగ్య శ్రీ ' పథకంలో మాత్రం ఇప్పుడు ప్రస్తావించబడినటువంటి వ్యాధులను చేర్చలేదు. అదే విధంగా చూసినట్లయితే ఏజెన్సీ ప్రాంతంలో వైద్య సేవల కోసం ప్రత్యేక చర్యల్లో భాగంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 2008-09 సంవత్సరానికి మాత్రం రూ. 41.30 కోట్లు కేటాయించి, జులై మాసాంతానికి అందులో ఖర్చు చేసింది కేవలం రూ. 4.26 కోట్లు మాత్రమే. అలాగే ఏజెన్సీ ప్రాంతాల్లో జరిగే సంతల్లో ప్రత్యేకంగా వైద్య శిబిరాల్లు ఏర్పాటు చేసి వైద్య పరీక్షలతో పాటు మందులిచ్చే కార్యక్రమానికిగానూ రూ. 48.00 లక్షలు కేటాయించగా, అందులో రూ. 8.00 లక్షలు మాత్రమే ఖర్చు చేయడం జరిగింది. ఒకసారి చూసినట్లయితే దీర్ఘకాలిక జబ్బులతో బాధపడుతున్నవారు దాదాపు జనాభాలో ఇరవై శాతం మంది ప్రజలు, ఆసుపత్రులకు వెళ్లలేని పరిస్థితిలో వున్నారు. వీళ్లలో 63% మంది వైద్యం కోసం అప్పులు చేస్తున్నారని, అలాగే 12.6% మంది వైద్యం కోసం తమకున్న ఆస్థులను సైతం తెగనమ్ముకుంటున్నారని, వీళ్లలో 24 % మంది ప్రజలు దివాళాతీస్తున్నారని ప్రభుత్వ లెక్కలే చెబుతున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో , ప్రభుత్వం అందరికి ఆరోగ్య శ్రీ అంటున్నది. ఆరోగ్య శ్రీ పథకాన్ని ఎవరూ తప్పు పట్టడం లేదు. కానీ, ఈ పథకానికి అన్ని వేల కోట్ల రూపాయల ప్రజాధనాన్ని కార్పోరేట్ ఆసుపత్రులకు దారదత్తం చేస్తూ, ప్రభుత్వాసుపత్రులను, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను గాలికి వదలివేయడం ఎంత వరకు సమంజసమని ఈ ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నిస్తున్నాను. ఇన్ని వేల కోట్ల రూపాయలను ప్రభుత్వాసుపత్రులకు కేటాయించి, వైద్యులను నియమించి, ఆసుపత్రుల్లో పరికరాలను సమకూర్చి బలోపేతం చేసినట్లయితే దీర్ఘకాలంలో కూడా ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించడానికి ఆస్కారం ఉంటుంది. అది కాక, రోగ నిర్ధారణ, శస్త్ర చికిత్స వంటి సౌకర్యాలు కల్పించి, ముందుకు నడిపిస్తామని ప్రభుత్వ వైద్యుల సంఘం ముందుకొచ్చినా కూడా, ప్రభుత్వం వారి మాటలను లెక్క చేయకుండగా ప్రైవేట్ రంగాన్ని ఆశ్రయించింది. ఈ ఆరోగ్య శ్రీ పథకం అమలు కోసం, Star Health Insurance Company ని ఆశ్రయించారు. గతంలో ఈ కంపెనీ చరిత్ర చూసినట్లయితే, ఈ కంపెనీకి ఎలాంటి అనుభవం లేదు. కంపెనీ యాజమాన్యం కంపెనీ బ్యాలెన్సింగ్ షీట్‌లో చూపించిన విధంగా, కంపెనీ గత చరిత్ర చూస్తే 2005-06 ఆర్థిక సంవత్సరానికి గానూ రూ. 12.000/- లు అప్పుల్లో వుంది. 2006-07 ఆర్థిక సంవత్సరంలో రూ. 38,000/- ల నష్టాల్లో ఇన్సూరెన్స్ కంపెనీ వుంది.అలాంటి కంపెనీకి ఇంత పెద్ద ప్రాజెక్టును ప్రభుత్వం అప్పగించడంలోని ఆంతర్యం ఏమిటో తెలియవలసి వుంది. ఎందుకంటే ఇన్సూరెన్స్ రంగంలో జాతీయంగా ప్రముఖంగా వున్న United India Insurance Company, ICICI, Oriental Insurance, Reliance, New India Assurance Company లాంటి పెద్ద, పెద్ద ఇన్సూరెన్స్ కంపెనీలు ముందుకు వస్తున్నా కూడ, ఈ స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ కంపెనీకే ఎందుకు కట్టబెట్టాల్సి వచ్చిందో చూసినట్లయితే, గౌరవ ముఖ్య మంత్రి గారి కుటుంబానికి సన్నిహితమైన కంపెనీ కాబట్టే కట్టబెట్టారేమోననే అనుమానం వ్యక్తమౌతోంది.

(అంతరాయం )

అధ్యక్షా, మాట్లాడడానికి నాకిచ్చినటువంటి సమయాన్ని సభ్యులు ఇలా వృథా చేస్తే, అదనంగా మాట్లాడడానికి అవకాశాం కల్పించాలని కోరుతూ, అలాగే ఆరోగ్య శ్రీ పథకం పేజ్ - 1 క్రింద స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ కంపెనీకి ఏప్రెల్ మాసం 1, 2007 నుండి మార్చి 31, 2008 వరకు మొత్తం రూ. 74.00 కోట్లు ప్రభుత్వం చెల్లించింది. అయితే 2008, మార్చి మాసం 15 వరకు ఇన్సూరెన్స్ క్లైమ్స్ మాత్రం రూ. 55.55 కోట్లు మాత్రమే. అంటే అదనంగా రూ. 25.00 కోట్లు అప్పనంగా ఇన్సూరెన్స్ కంపెనీకి కట్టబెట్టడం జరిగింది. ఆరోగ్య శ్రీ పథకం పేజ్ - 2 క్రింద స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ కంపెనీకి అక్టోబర్ 1, 2007 నుండి అక్టోబర్ 30, 2008 వరకు మొత్తం రూ. 118 .00 కోట్లు కేటాయించారు. ఈ పథకం క్రింద మొత్తం 352 హాస్పిటల్స్‌ను పెట్టారు.

ప్రభుత్వాసుపత్రులు ఇందులో కేవలం 25 మాత్రమే వున్నాయి. అంటే ప్రభుత్వాసుపత్రులైన గాంధీ,ఉస్మానియా మరియు దేశంలోనే ఒకప్పుడు తలమానికమైనటువంటి నిమ్స్ హాస్పిటల్‌ను కేవలం మొక్కుబడిగా మాత్రమే చేర్చారు. దీన్ని బట్టి అసలు ప్రభుత్వం ఏ హాస్పిటల్స్‌కు ప్రయోజనం చేకూర్చే విధంగా ప్రవర్తిస్తుందో అనేది క్లియర్‌గా తెలుస్తుంది. అంతేగాక ఈ పథకంలో బ్రైన్, హార్ట్, కిడ్నీ లాంటి దాదాపు 836 వ్యాధులను చేర్చారు. నాకు వైద్యం గురించి తెలిసినంతవరకు మనిషికి సంబంధించి శరీరంలో 25,000 రకాల జబ్బులుంటాయి. ఈ 25,000 రకాల జబ్బులకు గానూ కేవలం 863 జబ్బులను మాత్రమే ఈ ఆరోగ్య శ్రీ పథకం క్రింద కవర్ చేశారు. దీంట్లో 729 జబ్బులు ఆపరేషన్స్ చేసేవి. మిగిలిన 144 జబ్బులు మాత్రం ఆపరేషన్స్‌తో పని లేకుండా కేవలం మందులతో క్యూర్ అయ్యేటటువంటి జబ్బులున్నాయి. అంటే మిగతా పేద వారు, గిరిజనులు, మధ్య తరగతి ప్రజలకు ఈ 863 జబ్బులే కాకుండా మిగితా జబ్బులైనటువంటి మలేరియా, చిన్న చిన్న వ్యాధులైన కుక్క కాటు, పాము కాటు, తేలు కరచినా, గన్యా వచ్చినా, డెంగ్యూ జ్వరం వచ్చినా, ఏది వచ్చినా సరే కూడా ఆరోగ్య శ్రీ పథకం క్రింద వైద్యం జరగదు. ఇలాంటివేవి అందులో చేర్చబడలేదు. రాష్ట్రంలో గన్యా వ్యాధి విజృంభిస్తుంది. కానీ, ప్రభుత్వం మాత్రం ' అందరికి సంపూర్ణమైన ఆరోగ్యం ' అని ప్రకటనలిస్తున్నది. మీకు తెల్ల కార్డు వుంటే చాలు, ఆరోగ్య శ్రీ వర్తిస్తుంది. అన్నీ ఉచితంగా సమకూరుస్తామని చెబుతుంది. కానీ, అది విని ప్రజలందరూ వైద్యానికై హాస్పిటల్స్‌కు వెళ్లితే, వైద్యులు వ్యాధికి సంబంధించి పథకంలో చేర్చలేదని చెప్పి రోగులను వెనక్కు పంపడం, లేదా వారు స్థోమతకు మించి వైద్యానికి ఖర్చు చేయడం వంటి అవస్థలకు గురవుతున్న దుస్థితి నెలకొని వుంది. అలాగే డబ్బులు అదనంగా వచ్చే గుండెకు సంబంధించిన ఆపరేషన్లు మాత్రమే చేస్తున్నారు. అటువంటి ఆపరేషన్లు మాత్రమే చేస్తూ, మిగితా ఆపరేషన్లు చేయడానికి ప్రైవేటు ఆసుపత్రులు అంత ప్రాధాన్యత ఇవ్వడం లేదు. అదే కాక, అదనంగా రూ. 20,000/- ల వరకు రోగుల నుండి తీసుకుంటున్నారు. ఒకే రకమైన రోగానికి హాస్పిటల్, హాస్పిటల్‌కు చికిత్స కయ్యే ఖర్చులో వ్యత్యాసం వుంది. ఒక్కొక్క చోట,ఒక్కొక్క విధంగా డబ్బు వసూలు చేస్తున్నారు. ఈ రకంగా ఎన్నో అవకతవకలు ఆరోగ్య శ్రీ పథకంలో జరుగుతున్నాయి. ఈ పథకం పైన నియంత్రణ చేసే ఒక పటిష్టమైన వ్యవస్థ ప్రభుత్వానికి లేనే లేదని నేను ఈ సందర్భంగా తెలియజేయుచున్నాను.

మ.12.20

ప్రైవేటు హాస్పిటల్సులో ఈ రకంగా ఎన్నో అవకతవకలు జరుగుతున్నాయి. దీని పైన నియంత్రణ వ్యవస్థ లేని, పటిష్టమైన వ్యవస్థ లేని కారణంగా ప్రైవేటు హాస్పిటల్సులో చాలా అవకతవకలకు పాల్పడుతున్నారు. స్వయంగా పెద్దలు రోశయ్య గారు 18 హాస్పిటల్సును బ్లాక్ లిస్టులో పెట్టారు. ఆ 18 హాస్పిటల్సు ఏమిట నేవి కూడా గోప్యంగా ఉంచారు. ఎందుకో అర్థం కావడం లేదు. ఇంకా కొన్ని అవకతవకలు చూస్తే, మెదక్ జిల్లాలో సత్తయ్య అనే వ్యక్తికి పక్షవాతం వస్తే, ఆసుపత్రిలో తప్పుడు సమాచారం ఇచ్చి, ఆరోగ్యశ్రీ కిందకు రాదని, డబ్బులు వసూలు చేశారు. అలాగే ఇంకో వ్యక్తి విద్యుదాఘాతానికి గురయితే, నిమ్సుకు వెడితే చికిత్స లేదని, వేరే కార్పొరేట్ హాస్పిటల్‌కు వెళ్లమని ఉచిత సలహా ఇచ్చారు. వరంగల్‌లో ఒక చేనేత కార్మికుడు బషీర్‌బాగ్‌లో కామినేని హాస్పిటల్‌లో చేరితే 10 రోజుల ట్రీట్‌మెంటు తర్వాత ఆయన చనిపోతే, రూ.1 లక్షా 65 వేలు ఆసుపత్రి వాళ్లు వసూలు చేసుకున్నారు. తెల్లకార్డు ఉంది. ఆరోగ్యశ్రీకి వర్తిస్తున్నప్పటికీ ప్రజల నుంచి డబ్బు వసూలు చేస్తున్నారు. ఈ రకంగా ఎన్నో అవకతవకలకు ఈ పథకం తావిస్తోంది.

పెరుగుతున్న రోగాలకు, రోగులకు అనుగుణంగా ఏర్పాట్లు చేయడం లేదు. ప్రజలకు అవగాహన కూడా సరిగ్గా కలిగించడం లేదు. రాజధానితో బాటు విశాఖ, విజయవాడ, నెల్లూరు వంటి జిల్లాలలో ఈ పథకం కింద చికిత్స చేయడానికి రెండు మూడు నెలలు నిరీక్షించవలసి వస్తోంది. రాష్ట్రంలో 90% మంది ప్రజానీకానికి ఆరోగ్యశ్రీ ఖరీదైన వైద్య చికిత్సలు ఇస్తోందని ముఖ్యమంత్రి గారు చాలా గంభీరంగా, ఘనంగా ప్రకటనలు చేస్తున్నారు. ఆయన చెబుతున్నది నిజం అయితే, జనాభాలో అంతమందికి విస్తృతమైన వైద్య సేవలు అందుతూ వుంటే అతిసార, డయేరియా వంటి వ్యాధులు ఎందుకు జడలు విప్పుతున్నాయో ఒకసారి ఆలోచించాలి. ఏటా 6 కోట్ల మంది ఆశ్రయించే సర్కారీ దవాఖానాలు ఈ రోజు సాధారణ మందులు లేకుండా ఉన్నాయి. పరికరాలకు కావలసిన రూ.200 కోట్లు కేటాయించడం లేదు. ఆరోగ్యశ్రీకి మాత్రం దాదాపు రూ.వెయ్యి కోట్లు కేటాయిస్తున్నారు. ఇవే నిధులు ప్రభుత్వ ఆసుపత్రులకు ప్రభుత్వం కేటాయిస్తే వాటి రూపురేఖలు మారిపోతాయి. పేదలకు ఖరీదైన వైద్యం నినాదాల మాటున స్టార్ తిరిగిన బీమా సంస్థల లాభాలు ఇంత అంత అవుతూ స్టేట్ సర్కారీ ఆరోగ్య కేంద్రాలు, ప్రాంతీయ ఆసుపత్రులు మాత్రం కొరతల కొలిమిలో కొట్టుమిట్టాడుతున్నాయి.

ఇంకొకటి. ఆరోగ్యశ్రీ వికటించి ఇప్పటివరకూ దాదాపు 381 మంది మరణించడం జరిగింది. ఎందుకంటే, పోస్టు ఆపరేటివ్ కేర్ లేకపోవడం వల్ల ఇది జరుగుతోంది.

ఆరోగ్యశ్రీ దేశంలో ఎక్కడా లేదని అందరు నేతలూ గొప్పగా చెబుతున్నారు. కాని కొందరు అదనంగా ఫీజులు వసూలు చేయడం దారుణం. మంత్రి అరుణ గారు స్వయంగా అఫ్జల్‌గంజ్ ఆసుపత్రికి పర్యవేక్షణకు వెళ్లినపుడు మందులు వాళ్ల డబ్బులతోనే కొనుక్కుంటున్నారని తెలిసి, తిరిగి ఆ డబ్బులు వాపసు ఇవ్వమని మంత్రి గారే చెప్పడం జరిగింది. ఇలాంటి అవకతవకలు ఎన్నో జరుగుతున్నాయి. ఆరోగ్యశ్రీ వల్ల తాత్కాలిక ప్రయోజనాలే తప్ప శాశ్వత ప్రయోజనాలు దాని వల్ల ఒనగూరేది లేదు. ప్రభుత్వం అది గమనించాలి. ఈ పథకం కొద్దిమందికి మాత్రమే ఖరీదైన వైద్యం అందిస్తోంది. శాశ్వత ప్రజారోగ్య విధానం కాదని ప్రభుత్వం గుర్తించాలి. అలాగే లక్షలాది మందిని కుంగదీస్తున్న మలేరియా, విరేచనాలు, మెదడువాపు వ్యాధి వంటివాటికి ఆరోగ్యశ్రీలో చోటు కల్పించకుండా అవసాన దశలో శస్త్రచికిత్సలు చేయడం వల్ల ఒనగూరే ప్రయోజనం చాలా తక్కువ. ఈ పథకం మీద శ్రద్ధ ఉంటే, దానిని కొనసాగిస్తూ ప్రభుత్వ వైద్య వ్యవస్థను ప్రక్షాళన చేసే ప్రక్రియ చేపట్టాలి. అలాగే వ్యాధులను నివారించే దశలో ప్రాథమిక, ద్వితీయ స్థాయి వైద్యానికి సంపూర్ణంగా చోటు కల్పించి, తర్వాతి దశలో ఎక్కువ ఖర్చుతో వైద్య సేవలు అందిస్తే ఎవరికీ అభ్యంతరం ఉండదు. ఆరోగ్యశ్రీ పథకం ప్రారంభోత్సవాలపై ఉన్న శ్రద్ధ ఏజెన్సీ ప్రాంతాలలోని వ్యాధి పీడితులను ఆదుకోవడంలో లేకపోవడం శోచనీయం. ఈ పథకానికి ప్రచారం ఎక్కువ, ప్రయోజనం తక్కువ అన్న చందంగా ఉంది. ఎందుకంటే ఆరోగ్యశ్రీ పథకం ద్వారా లబ్ధి పొందుతున్న కార్పొరేట్ ప్రైవేట్ హాస్పిటల్సును గ్రామీణ ఏజెన్సీ ప్రాంతాలలోని వ్యాధులను నివారించడానికి భాగస్వాములను చేయాలని చెప్పండి. ప్రభుత్వం ఇకనైనా ఈ విషయాన్ని గమనించి, జాగ్రత్తగా మసలుకోవాలని సూచిస్తూ, సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ బి. చెంగల్‌రాయుడు : అధ్యక్షా, ఈ ఆరోగ్యశ్రీ పథకం అంశం మీద ప్రసంగించే అవకాశం కల్పించినందుకు మొదటగా మీకు ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. వైద్యో నారాయణో హరి: అన్నారు. తోటి సభ్యురాలు, సోదరి దైవంతో సమానం. ఎందుకంటే ఆమె కూడా డాక్టరు కాబట్టి. అయితే ఇక్కడ వచ్చి అబద్ధాలు చెప్పి సభను అగౌరవ పరుస్తుందని అనుకోలేదు.

శ్రీ బి. నారాయణరావు : అబద్ధం పదం సభలో వాడటం సమంజసం కాదు.

శ్రీ బి. చెంగల్‌రాయుడు : ఓకే. సత్యదూరం. అధ్యక్షా, దేవుడు మనకు రెండు కళ్లు, రెండు చెవులు, ఒక నోరు ఇచ్చాడు. కళ్లు ప్రపోర్షనేట్‌గా, చెవులు ప్రపోర్షనేట్‌గా, నోరు ప్రపోర్షనేట్‌గా చేస్తే ఇంత సమస్య రాదు. ప్రభుత్వం ఇచ్చిన ఈ వరాన్ని ఆంధ్రప్రదేశ్‌ను ఆరోగ్యప్రదేశ్‌గా మార్చాలనే దృక్పథంతో డా.వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారు తీసుకువచ్చిన ఈ పథకానికి తూట్లు పొడిచే విధంగా చేస్తే అంత మంచిది కాదు. ఏదైనా వుంటే ఆరోగ్యశ్రీ వార్డుకి వెడదాం. అక్కడి డాక్టరమ్మతో మేము, మీరు కలిసి వెళ్లి మాట్లాడదాం. హైదరాబాదులో ఉన్న ఆరోగ్యశ్రీ వార్డుకి గాని, రాయలసీమలోని తిరుపతి హెడ్‌క్వార్టర్సులోని ఆరోగ్యశ్రీ వార్డుకి గాని వెడదాం. అక్కడ వైద్యం తీసుకుంటున్న అమ్మలక్కల్ని, బీదవారిని అడుగుదాం. ఆ బీదవారు మొదట గా రాజశేఖర రెడ్డి గారి ఫొటోకి దణ్ణం పెట్టి, తర్వాత వెంకటేశ్వర స్వామికి పెడతాము అంటున్నారు. కలిసి వెడదాం రండి. శని, ఆదివారాలు సభకు సెలవు కాబట్టి తిరుపతి వెళ్లి, వార్డు చూసి, అట్లాగే స్వామి దర్శనం కూడా చేసుకువద్దాం. అక్కడ వాళ్లు ఏం చెబుతున్నారో విందాం. అది మంచిదైతే స్వీకరిద్దాం. లేకపోతే వదిలివేద్దాం.

శ్రీ దాడి వీరభద్రరావు : ఈ ఇద్దరితో కమిటీ వేస్తున్నారా అధ్యక్షా?

శ్రీ బి. చెంగల్‌రాయుడు : వీరభద్రరావు గారు నోరు తెరిస్తే కమిటీ అంటారు. అధ్యక్షా, కొన్ని విషయాలు మీ ముందుంచే ప్రయత్నం చేస్తాను. 9 సంవత్సరాలు అధికారంలో ఉన్న వాళ్లు, subject to small correction, రూ.35 కోట్లు సిఎంఆర్ఎఫ్ కింద ఖర్చు చేశారు. ఈ ప్రభుత్వం నాలుగున్నర ఏళ్లలో రూ.425 కోట్లు ఖర్చు పెట్టింది. ఈ రూ.425 కోట్లూ కూడా అధికారపార్టీకి సంబంధించిన లెజిస్లేటర్స్, ఎమ్మెల్సీలకు ఇచ్చింది కాదు. ప్రతిపక్షంలో ఉన్నవాళ్లు ఇచ్చిన వాటిని తీసుకుంటే రూ.85 కోట్లు, వాళ్ల లెటర్సును ఆనర్ చేసి ముఖ్యమంత్రి గారు రిలీజ్ చేశారని సభ దృష్టికి తెస్తున్నాను. వాళ్ల టైములో ఇచ్చింది రూ.35 కోట్లు అయితే, ముఖ్యమంత్రి గారు ప్రతిపక్ష నేతలకు మాత్రమే కాదు, ఎవరడిగినా, అధికారంలో ఉన్నవాళ్లు అడిగినా, ప్రతిపక్షంలో ఉన్నవాళ్లు అడిగినా ప్రజాసేవ చేయడానికి ముందుకు వస్తున్నారు కాబట్టి, వాళ్ల రిప్రజెంటేషన్సును కూడా ఆనర్ చేశారని మీ దృష్టికి తెస్తున్నాను. ఒక్కొక్క ఇన్సిడెంటూ ఎలా జరిగింది, ఏ విధంగా జరుగుతున్నాయి అనేది మీకు చెప్పే ప్రయత్నం చేస్తాను.

మ. 12.30

ఐదు వేళ్లు చూపించి మూడు వేళ్లుగా చెపితే బాగుండదు. సి.ఎమ్. రిలీఫ్ ఫండ్ ద్వారా రోగులకు డబ్బు ఇచ్చే కంటే, ప్రతి ఒక్కరికి ఆరోగ్యం కల్పించాలన్న తపనతో ఒక ట్రస్ట్ ఏర్పాటు చేసి ఏప్రియల్ ఒకటి, 2007న మొట్ట మొదటి సారిగా ఆరోగ్యశ్రీ పథకాన్ని మహబూబ్‌నగర్ జిల్లాలోని అలంపూర్‌లో, అనంతపూర్ జిల్లాలోని అనంతపూర్‌లో , శ్రీకాకుళం జిల్లాలోని ఇచ్ఛాపురంలో ప్రారంభించారు. దీన్ని ప్రతిపక్షాల వారు హర్షించాల్సిందిపోయి, ప్రజలను ఏప్రియల్ ఫూల్ చేస్తున్నారని అన్నారు. సభ్యురాలు శ్రీమతి మసాల పద్మజ, డాక్టరుగా ఉండి కొన్ని సూచనలు చేశారు. 2500 జబ్బులు ఉన్నాయని, అందు కేవలం 900 జబ్బులకు మాత్రమే ఆరోగ్య శ్రీ లో రిలీఫ్ కింద్ర పెట్టారని, మిగతా వాటిని కూడా చేర్చి రోగులను ఆదుకోవాలని అన్నారు. తేలుకుట్టు, పాముకాటు, కరెంటు షాక్, పాయిజన్ వంటి ఎమర్జెన్సీ కేసులను ఎమర్జెన్సీ క్రింద తీసుకోవాలని

కూడా చెప్పారు. దీన్ని మేము వ్యతిరేకించడం లేదు. ఆ జబ్బుల లిస్ట్‌ని ఇస్తే వాటిని కూడా ఇంక్లూడ్ చేసేవిధంగా చూడాలని మంత్రి గార్ని కోరుతున్నాము.

ఆరోగ్య శ్రీ పై కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నట్లు ప్రతిపక్షాల వారు చెపుతున్నారు. ఒక కుటుంబంపై రూ.240లు సంవత్సరానికి రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు చేస్తోంది. దీని ద్వారా ఆ కుటుంబానికి రెండు లక్షల వరకు ఇన్స్యూరెన్స కంపెనీ నుండి క్లెయిమ్ చేయబోతున్నారు. ఇప్పటి వరకు రూ.171 కోట్లు క్లెయిమ్ తీసుకోవడం జరిగింది. కాగా 31 కోట్ల రూపాయలను ప్రభుత్వ ఆసుపత్రులు క్లెయిమ్ చేశాయని తెలియజేస్తున్నాను. ఈ రోజు పెద్ద పెద్ద జబ్బులు వస్తున్నాయి. ప్రభుత్వాసుపత్రుల్లో కొన్ని లోపాలు ఉన్న మాట వాస్తవమే. కాదనడం లేదు. గత నాలుగున్నర సంవత్సరాలుగా వచ్చిన అనుభవంతో ప్రభుత్వం ఒక ఇవల్యూషన్ థియరీ తీసుకువచ్చి సి.ఎమ్. రిలీఫ్ ఫండ్ ను పెంచి, పెద్దదిచేసి ఆరోగ్య శ్రీ ఫేజ్ 1ని మూడు జిల్లాల్లో ప్రవేశపెట్టి, దాని ద్వారా వచ్చిన అనుభవంతో మిగిలిన జిల్లాలను కవర్ చేసి రాష్ట్ర ప్రజానీకాన్ని అనారోగ్యం నుండి కాపాడాలని పెద్ద ప్రయత్నం చేశాము. ఆ ప్రయత్న ప్రారంభంలోనే ఇన్ని అడ్డంకులు కల్పిస్తే ఎట్లా. మీరు ఎంకరేజ్ చేయకపోతే ఎలా అని అడుగుతున్నాను. రాజకీయ నాయకులకు కావాల్సింది a word of appreciation. మంచి చేస్తే మంచి అనండి, చెడు ఉంటే చెడు అనండి. దారినపోయే దానయ్య కుక్క కాటుకు చనిపోతే అదీ ప్రభుత్వ భాధ్యతేనని ముఖ్యమంత్రే బాధ్యత వహించాలనంటే ఎట్లా? ఆరోగ్యశ్రీలో Community health center for health Insurance for BPL people. ఇది క్యాస్ట్‌లెస్, క్యాష్ లెస్. దీనికి కులం లేదు, మతం లేదు, డబ్బు లేదు. అందరికి డబ్బులేకుండా ఆరోగ్యాన్ని కల్పించే పథకమని మీ ద్వారా సభ్యులకు తెలియజేస్తున్నాను. మారు మూల గ్రామాల వారు కూడా పాము కుట్టినా, పాయిజన్ అయినా, వెంటనే టోల్‌ఫ్రీ నెంబర్‌కి ఫోన్ చేసి 108 సర్వీసెస్ వినియోగించుకొంటున్నారు. ప్రెగ్నెన్సీతో ఉన్న ఆడవారిని ఆసుపత్రికి తీసుకువెళ్లడానికి టోల్‌ఫ్రీ నెం 105ని వినియోగించుకొంటున్నారు.

(మిస్టర్ డెప్యూటీ ఛైర్మన్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

మిస్టర్ డెప్యూటీ ఛైర్మన్ : కాంగ్రెస్ పార్టీ తరఫున మీకు 25 నిమిషాలు కేటాయించారు. త్వరగా ముగించండి.

శ్రీ బి. చెంగల్‌రాయుడు : అధ్యక్షా, మీ ఆదేశాలకు కట్టుబడి ఉంటాం. ప్రభుత్వం పకడ్బందిగా అన్ని కార్యక్రమాలు చేస్తుంటే, కొంత మంది ఈ విధంగా మట్లాడడం బాగాలేదు. తెలుగుదేశం పార్టీకి సంబంధించిన మండలాధ్యక్షుని తమ్ముడికి అనారోగ్యం చేస్తే, దానికి గాను ఖర్చు ఎనిమిది లక్షల 78వేల రూపాయలు అవసర మౌతాయంటే, ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరు చేయించే నిమిత్తం, నేను ఆయన్ని ముఖ్య మంత్రి గారి వద్దకు తీసుకువెళ్లాను. ముఖ్యమంత్రి గారు నాలుగు లక్షల రూపాయలు మంజూరు చేశారు. వారు తెలుగుదేశం పార్టీకి తప్పితే చెయ్యి తెగినా వేరే పార్టీకి ఓటు వేయరు. అయినా ముఖ్యమంత్రిగారు మంజూరు చేశారు. ఈ విధంగా హెల్త్ ప్రోగ్రామ్ ఇర్రెస్పెక్టివ్ ఆఫ్ పార్టీ జరుగుతుంటే, వాటిపై అనుమానాలు వచ్చేట్లు మాట్లాడడం దురదృష్టకరమని తెలియజేస్తున్నాను.

మిస్టర్ డెప్యూటి ఛైర్మన్ : కూర్చోండి. పువ్వాడ నాగేశ్వరరావు మీరు మాట్లాడండి.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు : అధ్యక్షా, ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత, స్వయంగా డాక్టర్ అయిన ముఖ్యమంత్రిగార్కి కొన్ని ఆలోచనలు వచ్చాయి. వారి దివంగత నేత పేరున రాజీవ్ ఆరోగ్య శ్రీ పథ కాన్ని ప్రవేశపెట్టారు. ఆంధ్ర ప్రదేశ్ ప్రజలకు లాభం చేస్తుంటే, అవసరమైన ఆప్తులకు ఆరోగ్యం ప్రసాదిస్తే దాన్ని హర్షించాల్సిందే. ఈ ప్రభుత్వం చేసే ప్రతి చర్యని దృష్టిలో పెట్టుకొని ఆరోగ్య శ్రీ పథకం ద్వారా ఎన్నో లక్షలాది మందికి వైద్యం అందితే అది మంచి జరుగుతుందనే అభిప్రాయంతో ఉన్నాను. ఆ ప్రయత్నాన్ని హర్షిస్తున్నాను. సోదరి మసాల పద్మజ ఒక విషయం చెప్పారు. ఏజన్సీ గురించి వివరణ కావాలని అడిగారు.

మ. 12.40

నేను మిమ్మల్ని సూటిగా అంటే, మీ ద్వారా ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. ఈ ఆరోగ్య శ్రీ బీమా పథకం కింద అవుట్ సోర్సింగ్ తీసుకునే దానిలో ఒకే ఏజెన్సీకి మోర్‌దెన్ 20 జిల్లాలు అప్ప జెప్పిన మాట వాస్తవమా? వారే, వారొక్కరే టెండరు వేశారనుకోండి. అది నిజమా? స్టార్ ఏజన్సీ అనే దానికి 21 జిల్లాలు కేటాయించారు. ఇన్స్యూరెన్సు ఏజెన్సీకి అని విన్నాను. సరికాకపోతే నేను కరెక్టు చేసుకుంటాను. తప్పుడు సమాచారం అయితే సరిదిద్దు కోవడానికి సిద్ధపడతాను. ఒక వేళ నేను చెప్పింది కరెక్టు అయితే ఆ వ్యక్తి ఎవరు? ఈ అవుట్ సోర్సింగ్ ఇచ్చిన దానిలో ఇతర బిడ్డింగులలో పాల్గొన్న వ్యక్తులు ఎవరు? ఇందులో లోపాలున్నాయా? ఎందుకంటే మన ఉద్దేశ్యం గతంలో లేని సెక్షన్సు వారికి, ప్రజలకు ఖరీదైన వైద్యాన్ని అందుబాటులోకి తీసుకురావాలన్నది. ఆ విధంగా ప్రజలకు ఖరీదైన వైద్యాన్ని అందజేయాలనే మంచి ప్రయత్నం . అందులో ఆదిలోనే హంసపాదు అనే విధంగా అయింది అనుకోండి మనకు కొద్దిగా ఇబ్బందులు వస్తాయి. అందరూ చెప్పే విధంగా ప్రాథమిక ఆరోగ్య వ్యవస్థను బాగు చేయకుండా , పైన టాప్ హెవీ లోడ్ పెట్టుకున్నాం అనుకోండి అంటే రూ. 1000 కోట్లు కేటాయించినా, ఇప్పుడయితే రూ. 750 కోట్లు కేటాయించినట్లుగా నాకు తెలుసు, ఫస్ట్ ఫేజ్ వన్, ఫేజ్ 2 లలో కూడా భవిష్యత్తులో దీని కింద ఎంతైనా కూడా పెట్టడానికి చీఫ్ మినిస్టరు గారు సిద్ధంగా వున్నారు. ఆయన వుద్దేశ్యం అందరికీ వైద్యం అందాలన్నదే. ఇందాక మిత్రులు చెంగల్రాయుడు గారు కూడా అన్నారు. ముఖ్యమంత్రి గారి వద్దకు ఒక వ్యక్తికి గుండె జబ్బు వుంది, ఆపరేషను చేయించాలని ఎవరు వెళ్లి అడిగినా సరే , అప్లికేషన్ ఇస్తే చీఫ్ మినిస్టరు గారు లేదనకుండా తనకు చేతనైన మేరకు సహాయం చేశారు. ఇర్రెస్పెక్టివ్ ఆఫ్ పార్టీస్. వారిని మేం అప్రిషియేట్ చేస్తున్నాం . దీనిలో భేదాభిప్రాయం లేదు. అంత మంచి ఉద్దేశ్యంతో వున్న పథకానికి దానిలో కొద్దిగా నీరుగార్చే పరిస్థితి వచ్చింది అనుకోండి. కింద పునాదులు సరిగా లేకుండా, వైద్య పద్ధతిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నుంచి ఏరియా హాస్పటల్సు, జిల్లా హాస్పటల్సులో ఇంకా పరిపుష్టమైన పరిస్థితి తీసుకు రాకుండా, మేం పర్మిషను ఇచ్చేశాం . ఈ వైద్యం ఫలానా చోట , అందుబాటులో వున్నటువంటి చోట్ల మేం వారికి అందరికీ డబ్బు కేటాయిస్తే, అక్కడ ఆ డబ్బును దుర్వినియోగం చేసేటువంటి పరిస్థితి కూడా ఇక్కడ కనపడుతోంది.

ఒకసారి రోశయ్య గారు 18 హాస్పటల్సును బ్లాక్ లిస్టు చేశామని అప్పుడెప్పుడో ఒకసారి పత్రికా ప్రకటన ద్వారా చెప్పడం జరిగింది. ఎవరివి ఆ 18 హాస్పటల్సు? వాటిపై ఏమి చర్యలు తీసుకున్నారు? ఇంత చర్చకు మీరు అవకాశం ఇచ్చేప్పుడు వాటి గురించి చెప్పండి. ఇంత మీరు చర్చకు వచ్చేప్పుడు దానికి సంబంధించిన వైఫల్యాలు , లేదా మీరు సరిచేస్తామని వెళ్లిన పరిస్థితులలో ఇదుగో ఈ లోపం మా దృష్టికి వచ్చింది మేం దానిని సరిచేశామన్న విధంగా మీరు చెబితే , అది ఇంకా బలోపేతమై మీపై ప్రజలకు విశ్వాసం

పెరుగుతుంది. లేకపోతే ఇబ్బంది కరమైన పరిస్థితులు వస్తాయి. పత్రికలలో చూస్తున్నాము, నేను నెగిటివ్ పాయింట్స్ ఎందుకు చెబుతున్నానంటే మాకున్న ఈ పరిమితమైన టైంలో ఈ ప్రభుత్వాన్ని సరిచేయడానికి, లేకపోతే ఈ ప్రభుత్వాన్ని మేల్కొలపడానికి. మేం ప్రతి మంచి అంశాన్ని బలపరుస్తాం . ఎంత మేలు జరిగితే ఆ మేలు జరిగినదాన్ని హర్షించాల్సిందే. చీఫ్ మినిష్టరు చేసేటువంటి ప్రయత్నాన్ని అడ్డుకోవడంలాగా చేసే ప్రయత్నంలో ఎవరూ భావించకూడదు.

కానీ చీఫ్ మినిస్టరుగారి సొంత జిల్లాలో కూడా ఇటువంటి పథకం కింద వెళ్లినటువంటి రోగులను ట్రీట్ చేసిన తర్వాత ఒక వారం రోజుల తర్వాత బయటకు పంపిస్తే, రోగులు చచ్చిపోయారని పత్రికలలో వచ్చాయి. కావాలిస్తే మీకు కటింగులు కూడా పంపిస్తాను. 10 మంది చీఫ్ మినిష్టరు గారి జిల్లాలో చనిపోయారు. సార్, ఈ అంశాన్ని కూడా తీసుకుని చెబుతాను. ఒక వేళ లేకపోతే ఐ విల్ బి వెరీ హ్యాపీ . తర్వాత కావాలిస్తే కటింగ్సు కూడా ఛైర్మన్ గారి ద్వారా వారికి అందిస్తాను.

డేట్ కూడా చెబుతాను. సిఎం గారి జిల్లాలో 3 నెలల్లో 10 మంది మృతి. శస్త్ర చికిత్స తర్వాత 5 రోజులకే డిశ్చార్జి. ఆపరేషన్ తర్వాత ఉచిత మందులు ఉత్తిదే. టెస్ట్ల పేరున రూ. 10 వేలు వసూలు. ఇది ఆరోగ్య శ్రీ కడప. ఇది ఈనాడు పేపరు అయితే కాదు. వేరే పేపర్సులో రాకూడదా? ఖండించమనండి. నేను ఈ విషయాలను తమకు పంపిస్తాను. ఇట్స్ నాట్ ఈనాడు. ఇట్స్‌నాట్ ఆంధ్రజ్యోతి. ఇది సరికాకపోతే నేను సరిచేసుకుంటాను. సరైతే మీరు సరిచేసుకుంటే మీకు మంచిది. ఇది వోన్లీ ఇన్ఫర్మేషన్ కోసమే.

హైదరాబాదులోని పెద్ద పెద్ద హాస్పటల్సు గురించి నేను చదివి వినిపిస్తాను. గేటు దగ్గరే గెంటేస్తున్న కార్పొరేట్ హాస్పటల్సు. నాకేం ఇబ్బంది లేదు. పద్మావతి గారు పొద్దున ఏదో చెప్పారు. నేను పొద్దున ఒక అంశాన్ని లేవనెత్తాను. ( అంతరాయం) కాకపోవచ్చు, కావచ్చు కూడా. కాకపోతే నేను క్షమాపణ అడుగుతాను. అయితే మీరు సరిచేసుకోండి. ఏం తప్పేం కాదుకదా? మేం ప్రతిపక్షంలో వున్నాము. మీ యొక్క తప్పులను ఎత్తి చూపడానికి. మీ విధానంలో వున్న తప్పులను సరిచేయడం మా డ్యూటీ. అందుకనే ప్రెయిజ్ చేసే విషయం మొదటే చెప్పాం . రేపు కూడా కరెక్టు అయితే చెబుతాం . కాంగ్రెసు పార్టీ కాదు, ప్రతిపక్షంలో ఉన్నాం . మేం కమ్యూనిస్టు పార్టీ వాళ్లం . ఇంకా వివరాలు కావాలంటే వేరే చోట మాట్లాడుకుందాం . ప్రెజెంట్ పొలిటికల్ పరిస్థితి.

సార్ ఆరోగ్యశ్రీ 104, 108 కొంత ఉపయోగపడుతున్నాయి. మేం కూడా గ్రామీణ ప్రాంతాలను తిరిగాం. ఎంతవరకు ఉపయోగపడ్డాయో అంతవరకూ సంతోషపడదాము. ఉపయోగపడని అంశాలుంటే వాటిని సరిచేసుకుందామని, ఆ అవసరం వుందని నేను చెబుతున్నాను సార్.

సార్,ఈ పేపర్ కటింగ్స్ అన్నీ నేను తమకు పంపుతున్నాను. ప్రభుత్వానికి వారిని స్టడీ చేసి ఎంక్వయిరీ చేయమని కోరుతున్నాం . ఏదైతే పథకం మీరు పెట్టారో దానికి కింద కాళ్లు సరిగా లేవు. నడుము లేదు. నడుమ అపశృతులు వస్తున్నాయి అప్పుడప్పుడు. బిల్లులు కూడా దొంగ బిల్లులు పెట్టుకుని డబ్బులు చేసుకున్న సంఘటనలు కనిపిస్తున్నాయి. కాబట్టి అనేక అంశాలను ఆ యాంగిల్ నుంచి పరిశీలించి చేయండి. మీ పథకానికి మంచి పేరు వచ్చింది అనుకోండి మంచిదే. చెడు పేరు వచ్చింది అనుకోండి మీకే వస్తుంది. కానీ చాలా మంది విమర్శిస్తున్నారు. కార్పొరేషన్ హాస్పటల్సు యొక్క లాభం కోసం మీరు ఇదంతా చేస్తున్నారని.

లాభానికి సంబంధించిన ఆ అంశాన్ని కూడా పరిశీలన చేయడానికి ప్రయత్నం చేయండి. ఈ ఒక్క ఏజెన్సీకే ఎందుకు ఇచ్చారు ? ఎన్ని ఏజెన్సీలు బిడ్డింగులో పాల్గొన్నాయి? ఆ ఏజెన్సీ ఒక్కటే పాల్గొందా? ఆటోమెటిక్‌గా దానికే వెళ్లిందా? లోపం వుంటే దానిని తప్పకుండా పరిశీలన చేయాలి. బ్లాక్ లిస్ట్స్ వుంటే వాటిని కూడా పరిశీలన చేయాలి. హెల్త్ స్కీమ్నును కింద నుంచి పరిపుష్టం చేయడానికి ప్రయత్నం చేయండి. కింద నుంచి ప్రైమరీ హెల్త్ సెంటర్సు, ఏరియా హాస్పటల్సుకు ఎక్కువ డబ్బు కేటాయించండి. తద్వారా ఆయా ప్రాంతాలకు మంచి జరుగుతుంది. మా దగ్గర కూడా ఇద్దరు మంత్రులు వున్నారండి. వారు మంచి మిత్రులు కూడా. నేను చెప్పేది ఏజెన్సీ ప్రాంతాల గురించి, మీరు వున్నచోట్ల కూడా, ఏజెన్సీ ప్రాంతాలలో మీ నియోజక వర్గాలలో తిరిగితే కూడా కనిపిస్తుంది. డయేరియా, మలేరియా ముఖ్యంగా గిరిజన ప్రాంతాలలో వర్షాలు వస్తే పరిస్థితులు చాలా ఇబ్బందికరంగా వుంటాయి.

మాకు కూడా తెలుసు గిరిజన ప్రాంతానికి చెందిన మన ఎమ్మెల్యే మా పార్టీకి చెందిన దేవుడు గారు చింతపల్లి ఏరియా వారిది. వారు అనారోగ్యం మూలంగా 3 మాసాలపాటు హాస్పటల్‌లో వుండాల్సి వచ్చింది. హెల్త్ కేర్ అంటే సంవత్సరానికి రూ. లక్షో, రెండు లక్షలో ఇస్తాము. ఖర్చు పెట్టుకోవచ్చు. కాని అదికాదండీ నిజానికి గ్రౌండ్ లెవెల్‌లో మీరు అనుకున్నంత లక్షల సంఖ్యలో ప్రజలు హ్యాపీగా ఉన్నట్లు మీరు భావించవద్దు. కొంతమందికి అయినా సరే, అసలు వైద్యం అందుబాటులో లేని వారికి మీరు చేస్తున్న పథకం ద్వారా వైద్యం అందిన మాట వాస్తవం . మిమ్మల్ని అభినందిస్తున్నాను.

శ్రీ చేరుపల్లి సీతారాములు: అధ్యక్షా, ఆరోగ్య శ్రీ కి సంబంధించిన విషయంలో పెద్దలు మంత్రి గారు ఇటీవల ఫ్లోర్ లీడర్సు సమావేశాన్ని ఏర్పాటు చేసి కూలంకషంగా చర్చించడం జరిగింది. మంత్రి గారు సభలో వున్నారు కాబట్టి, నేను వారికి విజ్ఞప్తి చేసేది ఏమిటంటే ఫ్లోర్ లీడర్సు సమావేశంలో నాయకులు ఇచ్చిన సూచనలను ఇప్పటి వరకూ అమలు చేశారా? దాని మీద ఏ విధమైన చర్యలు తీసుకున్నారా? నేను చెప్పేది ఆరోగ్య శ్రీ కి సంబంధించిన విషయమేనండీ, సభలో మంత్రులున్నారు కాబట్టి ఆ ఇష్యూలను కూడా పరిశీలించవలసిన అవసరం వుంది అన్నది మాకున్నటువంటి అభిప్రాయం . మీరున్నారు కాబట్టి మీ దృష్టికి తీసుకు రావడం జరుగుతోంది.

మ.12.50

ఉదాహరణకు కొన్ని ఆసుపత్రులలో ఆరోగ్య శ్రీ అమలు జరిగేదగ్గర, కొన్ని కార్పోరేట్ ఆసుపత్రులలో జరుగుతున్న అవకతవకలపై మీరు హౌస్ కమిటీ వేద్దామన్నారు, లేదా, surprise visit చేయడానికి అవకాశం ఇస్తామని, గతములో ఒకసారి అన్నారు. అట్లాటి విజిట్ చేసిన ధాఖలాలు ఎక్కడా లేవు. మేము గతంలో కూడా చెప్పాము. కార్పోరేట్ ఆసుపత్రులలో బోర్డులు పెట్టి, ఏ జబ్బుకు ఎంత ఖర్చువుతుంది, ఆ పట్టికల ప్రకారంగా అమలు చేయిస్తే మంచిదని చెప్పాము. కాని ఏ ఆసుపత్రుల వాళ్లు కూడా ఆ విధంగా అమలు చేసిన పరిస్థితి లేదు.

శ్రీమతి గల్లా అరుణ కుమారిః మీరు మాట్లాడే దానికి దీనికి ఏమి సంబంధం లేదు.

శ్రీ చేరుపల్లి సీతారాములుః అధ్యక్షా, ఈ విధంగా అనేక రకాలైన లోపాలు ఉన్నాయి. మేము లోపాలు చెప్పగానే, అసలు పథకాలకు, స్కీములకే వ్యతిరేకమనే విధంగా మాట్లాడుతున్నారు. ఆ లోపాలను సవరించుకుంటే చాలా ఉపయోగం జరుగుతుంది. చాలా మంది పెద్దలు శ్రీ బి.చెంగల్రాయుడు, శ్రీ బి.కమలాకర్‌రావుగారు, శ్రీ ఎం.మాణిక్‌రావుగారు చాలా సందర్భాలలో అమూల్యమైన సూచనలు చేశారు. మంచి సూచనలు తీసుకుంటే, ఉపయోగం జరుగుతుందని మా ఆర్భాటం తప్పా, వేరేది కాదు. అందుకనే మంచి సూచనలు తీసుకొని అమలు చేయాలని మా కోరిక.

ముఖ్యంగా, ప్రభుత్వం, ప్రభుత్వ ఆసుపత్రుల విషయంలో చాలా నిర్లక్ష్యంగా ఉన్నది. ప్రభుత్వ ఆసుపత్రులలో సరైన వసతులు లేవు, నిధులు లేవు, డాక్టర్లు లేరు. వాటికి సంబంధించిన విషయంలో ప్రాథమికంగా పేద వాళ్లు ఉపయోగించుకునే ప్రాథమిక ఆసుపత్రులను వాడుకోగలిగితే, ప్రభుత్వానికి కొంత బర్డెన్ తగ్గుతుంది. దానికి సంబంధించిన నిధులను ఏమాత్రం ఖర్చు పెట్టగలుగుతున్నాము. సాధారణమైన జబ్బుల విషయంలో ఏమి వసతులు సమకూర్చగలుగుతున్నాము. ఈ విషయంలో ప్రభుత్వం ఆలోచించాలా వద్దా? కేవలం అంకెలు మాత్రమే కాదు, మేము డబ్బెంత కేటాయిస్తున్నాం అనేదే కాదు. అసలు ఎంత డబ్బు కేటాయిస్తున్నాము? ఎంత ఉపయోగం జరుగుతున్నది? మా పాయింట్ ఏమిటంటే, ప్రభుత్వ ధవాఖానాలను సమర్థవంతంగా వాడుకోగలిగితే, వైద్యానికి సంబంధించిన విషయంలో సక్సెస్ కావడానికి అవకాశం ఉంది. ఎక్కువ నిధులను ఆ ఆసుపత్రులకు కేటాయిస్తే, మంచి ఫలితాలు రావడానికి అవకాశం ఉంది. దీని మీద ప్రభుత్వం బాధ్యత తీసుకుంటుందా? తీసుకోదా?

ఉదాహరణకు 108, 104 చెపుతున్నారు. 104 వాళ్లు ఏమంటారు? 25 కిలోమీటర్లకన్నా ఎక్కువ రావడంలేదు. దాని వల్ల పేషెంట్లు మధ్యలో ఇబ్బందులు పడుతున్నారు. అసలు ఆ పేషెంట్ ఏ ఆసుపత్రికి పోవాలనుకుంటే, ఆ ఆసుపత్రికి పోయేవిధంగా, 108 సేవలు ఉపయోగించుకుంటే మంచిది. 25 కిలోమీటర్లు పూర్తి కాగానే, నేను ఇక్కడికే వస్తాను, ఇక నేను రాను అంటున్నారు. అప్పుడు పేషెంట్ జేబు నుండి డబ్బులు కట్టి ప్రయాణం చేయాలి. లేకపోతే అక్కడే దింపేసి వెళ్లిపోతున్న సంఘటనలు ఉన్నాయి. ఇది దారుణమైన విషయం. ఇట్లాటి విషయంలో ప్రభుత్వం తగిన జాగ్రత్తలు తీసుకుంటే, మరింత ఉపయోగకరంగా ఉండే అవకాశం ఉంది. అదేవిధంగా కార్పోరేట్ ఆసుపత్రులున్నాయి. కనీసం రిజిస్ట్రేషన్ చేపించుకోమంటే, రిజిస్ట్రేషన్ చేసుకోవడం లేదు. ప్రభుత్వం ఏమంటుంది, మేము నోటీసులు ఇచ్చినాం, అయినా ఖాతర్ చేయడం లేదు. అసలు ఎందుకు రిజిస్ట్రేషన్ చేయించుకోవడం లేదు? ప్రభుత్వ ఉత్తర్వులను ఎందుకు అమలు చేయడం లేదు? దీనిపైన ప్రభుత్వానికి బాధ్యత లేదా? అధికారులు ఎందుకు విజిట్ చేయడం లేదు? ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు?

ప్రభుత్వ ఏమిచెపుతుంది? కామినేని ఆసుపత్రిని బ్లాక్ లిస్ట్‌లో పెట్టామని. వాళ్లేమంటున్నారు? ప్రభుత్వం బ్లాక్ లిస్ట్‌లో పెట్టడం కాదు, మాకే వద్దురా నాయనా.. ఈ స్కీమ్ వద్దు, ఈ ముచ్చట వద్దు అని వాళ్లు ప్రకటిస్తున్నారు. కారణమేమిటి? వాళ్లు చెప్పేది నిజమా? ప్రభుత్వం చెప్పేది నిజమా? వాస్తవాన్ని పరిశీలించండి, తగిన న్యాయం చేయండి. కావలసింది సాధారణ పౌరుడికి వైద్య సౌకర్యాలను అందించవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది. దానికి తగిన నిధులను కేటాయించండి. తగిన విధంగా అధికార యంత్రాంగం స్పందించండి. ప్రభుత్వం తగిన సూచనలు తీసుకోండి.

హాస్పటల్ డెవలప్‌మెంట్ కమిటీలు, పైన నుండి క్రింది దాకా ఉన్నాయి. ఒక్కనాడు సమావేశం అవుతున్నాయా? వాళ్లు ఇచ్చిన సూచనలను పరిగణనలోకి తీసుకుంటున్నారా? ప్రజాప్రతినిధుల సూచనలను పరిగణనలోకి తీసుకోరు. ఆ కమిటీలను ఎందుకేసినట్లు? అటు ప్రభుత్వం వైపు నుంచి అడ్మినిస్ట్రేషన్ లోపాలు చాలా సీరియస్‌గా ఉన్నాయి. ప్రభుత్వం పెడుతున్న ఖర్చంతా దుర్వినియోగం అవుతున్నది, సద్వినియోగం చేయాలని మాకున్నటువంటి అభిప్రాయం.

శ్రీ వి.బాల సుబ్రమణ్యంః అధ్యక్షా, ఆరోగ్యం మీద, ఆరోగ్య పరిస్థితి మీద చర్చ జరగాలని మేము గతంలో అంతకు ముందు సమావేశాలలో అడిగాము. సరే, ఈ రూపంలోనైనా ఈ చర్చ ముందుకు వచ్చింది. చాలా సంతోషం. ఆరోగ్యానికి సంబంధించి ఒక పథకాన్ని ప్రవేశపెట్టేటప్పుడుగాని, ఒక ప్రణాళికను రూపొందించేటప్పుడు గాని, మనం ఏ లక్ష్యాలు నిర్దేశించుకున్నామో, ఆ లక్ష్యాల వైపు ప్రయాణం చేసేదానికి ఎంత అవకాశం ఉన్నదనే దానిని బట్టి, ఒక విధానం చేయాల్సి ఉంటుంది. కచ్చితంగా, ఆరోగ్యానికి సంబంధించిన కొన్ని సూచికలు ఆల్మఆట ఒప్పందంలో ఉన్నాయి. అట్లాగే మిలీనియం గోల్స్‌లో మనం కొన్ని పెట్టుకున్నాము. అట్లాగే, National Rural Health Mission కొన్ని రూల్స్ పెట్టింది. వాటిని దృష్టిలో పెట్టుకొన్నప్పుడు, మన ఆరోగ్య శ్రీ గాని, ఇతర పథకాలు గాని ఎంతమేరకు ఉపయోగపడుతున్నాయి, ఎంత మేరకు ఉపయోగపడడం లేదనే విషయం సమీక్ష చేసుకుంటే బాగుంటుందని మొట్టమొదట నేను మీకు విన్నవిస్తున్నాను.

మన రాష్ట్రంలో మొత్తం ఆరోగ్య పరిస్థితిని పరిశీలించినట్లయితే, పసి పిల్లల మరణాలు వెయ్యికి 53 ఉన్నాయి. కాని రూరల్ హెల్త్ మిషన్ దీనికి 2010 నాటికి 25 మాత్రమే ఉండాలని చెప్పింది. అలా ఉంటేటట్లుగా మన ప్రణాళికలు, హెల్త్ కార్యక్రమాలు ఉన్నాయా? వయస్సు మూడు సంవత్సరాల లోపల పిల్లలలో 37 శాతం మంది బరువు తక్కువ పిల్లలు, మన రాష్ట్రంలో ఉన్నారు. ఇది చాలా బాధాకరమైన విషయం. ఆ వైపుకు మన ప్రణాళికలు ప్రయాణం చేస్తున్నాయా? 12 నుంచి 35 నెలల వయస్సులో ఉండే పిల్లలలో 46 శాతం మంది వ్యాక్సిన్‌కి ఇంకా దూరంగా ఉన్నారనే మాట వస్తుంది. ఇది కరెక్ట్ కాదని నేనే అభిప్రాయ పడుతున్నాను, నిజమా? అట్లాగే బడికి రాకుండా ఉండే దానికి ముందర ఉన్న పిల్లలలో పౌష్టికాహార లోపం 54 శాతం ఉందని చెప్పి, లెక్క దీనిని ఏమైనా సరిచేసేదానికి పథకాలు ఉపయోగపడతాయా? 6 నుంచి 35 నెలల లోపు వయస్సు పిల్లలలో పౌష్టికాహార లోపం ఆంధ్రప్రదేశ్‌లో 79 శాతం ఏజన్సీ ఏరియాలలో ఉందని చెపుతున్నారు. దీనిని గురించి మన పథకాలలో మనం ఏమి మాట్లాడుకుంటాం? నేషనల్ రూరల్ హెల్త్ మిషన్ ప్రకారం ప్రసవాలు 2010 నాటికి 95 శాతం ఆసుపత్రులలో జరగాలంటే, ఈనాటికి మన రాష్ట్రంలో 634 మాత్రమే జరుగుతున్నాయి. మన పథకాల వల్ల ఈగోల్ ఏమైనా చేరే దానికి అవకాశం ఉందా? వీటి వైపు నుంచి మనం మాట్లాడుకుంటే బాగుంటుందని నేను అభిప్రాయపడుతున్నాను.

అలా ఆలోచించుకున్నప్పుడు, మనం రూపొందించిన పథకాలు ఆరోగ్య శ్రీ కానివ్వండి, ఇతర పథకాలు కానివ్వండి. దానికి అనుగుణంగా ఉండాలనేదే మా ఆవేదన. ఎకడమిక్‌గా మేము మాట్లాడుతున్నాము తప్పా, రాజకీయంగా మేము మాట్లాడడం లేదు. ఈ మధ్య వర్షాలు వచ్చిన తరువాత వచ్చిన పరిస్థితిని ప్రభుత్వ లెక్కల ప్రకారం గనుక చూస్తే, 2007-08 మొత్తం సంవత్సరానికి డయేరియా కేసులు 6,221 అయితే, ఈ ఏడు నెలలలోనే అంటే ఆగష్టు ఒకటవ తేదీ నాటికే 9,060 వచ్చాయి. ఇవి నమోదైనటువంటివి. అట్లాగే మలేరియా కేసులు గత మొత్తం సంవత్సరం 10,760 అయితే, ఈ సంవత్సరం కేవలం ఆరు నెలలకే

11,053 వచ్చాయి. డెంగ్యూ గత సంవత్సరం మొత్తం మీద 10 కేసులైతే, ఈ సంవత్సరం 59 వచ్చాయి. ఒక లెక్క ప్రకారం వారానికి 43 వేల మంది ఈ రకమైన జబ్బులతో మన ఆసుపత్రులకి వస్తున్నారు. ఇది లెక్క మాత్రమే ఇంకా ఎంత ఉంది అనేది, నేను చెప్పలేదు. ఒక్క మాట మాత్రం మీకు చెప్పదలచుకున్నాను.

మ.1.00

గత మూడు సంవత్సరాలుగా ఆంధ్ర ప్రదేశ్ ఆరోగ్య ముఖ చిత్రం ఏ రూపంలో నుంచి ఏ రూపంలోకి మారుతుందనే దాని మీద మేం ఈ మధ్య కొంచెం పరిశీలన చేశాం . ఈ పరిశీలనలో తేలిందేమిటంటే మూడు జిల్లాల మీద జరిగిన పరిశీలన ఇది మూడు ఏళ్లకు ముందల 2005-2006 నాటికి ఆంధ్ర ప్రదేశ్ ఏజెన్సీ ఏరియాలలో ప్రాణాంతకంగా ఉన్నది మలేరియా. కాని ఈరోజు మలేరియాతోపాటు T.B, HIV కూడా చేరింది. ఈ పరిస్థితి రాకుండా ఉండవలసింది కాని దురదృష్టవశాత్తూ వచ్చింది . ఆదిలాబాద్ జిల్లా నార్నూర్ మండలం కొలను గ్రామంలో 120 ఇళ్లు ఉంటే ఒక్క జూన్, జూలై నెలలోనేపన్నెండు మంది మరణించారు, ఈ పన్నెండు మందిలో ఎనిమిది మంది మలేరియాతో చనిపోయారు, ఇద్దరు T.B తో చనిపోయారు, మిగతా ఇద్దరు ఇతర కారణాలతో చనిపోయారు . అట్లాగే అదే మండలం తోయగూడలో ప్రతి ఇంటా మలేరియా గాని లేక మరో వేరే జ్వరం కాని ఉంది . భద్రాచలం ఏజన్సీ శీతలపల్లిలో పది బ్లడ్ శ్యాంపుల్స్ మేం తీస్తే ఆరు బ్లడ్ శ్యాంపుల్స్‌లో ఫాల్స్ ఫాం మలేరియా వచ్చింది . మలేరియా అత్యంత ప్రాణాంతకమైనటువంటిదని మీకందరికీ తెలుసు . చిన్న ఆర్పూరు స్కూల్‌లో యాభై ఎనిమిది మంది పిల్లలు ఉండే బడిలో మేం పరిశీలన చేస్తే ఈ బడి తెరిచినప్పటినుంచి ఈ రోజు వరకు ప్రతిరోజు అయిదు నుంచి పది మంది పిల్లలు జ్వరాల వల్ల బడికి రాకుండా ఉన్నారు అనేటటువంటిది కూడా తేలింది . అట్లాగే చాలా బాధాకరమైన అంశం చెబుతున్నాను అధ్యక్షా HIV ఏజెన్సీ ఏరియాలలో ముఖ్యంగా విశాఖపట్టణంలో పెరిగింది . ఒక హాస్టల్‌లో నేను ఇక్కడ పేరు చెప్పదల్చుకోలేదు అది ఇబ్బందికరమైన అంశం కాబట్టి , ఇరవై మందికి పైగా అమ్మాయిలకు HIV కనబడింది అనేది ఒక పరిశీలన, దీని మీద ప్రత్యేకంగా శ్రద్ధ పెట్టమని చెబుతున్నాను . అందువల్ల వైద్యం అంటే ఇన్ పేషెంట్లుగా ఎంత మంది చేరుతున్నారు అనేది ముఖ్యం కాదు. అవుట్ పేషెంట్లకు ఎంత మందిని చూడగల్గుతున్నాం . వీళ్లందరు అవుట్ పేషెంట్లుగా చూడాల్సిన వాళ్లు . అట్లాగే ICDC ని మనం బాగు చేయకుండా హెల్త్‌ను గురించి మనం మాట్లాడలేం . మొత్తం మన రాష్ట్రంలో రెండు రూపాయలకు పసి పిల్లలకు ఆహారం పెడుతున్నారు అధ్యక్షా . దీనివల్ల రూ. 441 కోట్లు అవుతుందని లెక్క వేస్తే ICDS అంతా కలిపి మనం ఇచ్చింది రూ.464 కోట్లు మాత్రమే . ఇది ఏ విధంగా పరిష్కారం అవుతుంది గనుక . ఇలా చూసినప్పుడు మన బడ్జెట్ కేటాయింపుల్లో కాని మొత్తం మన ప్రణాళికలలో కాని మీరు హెల్త్‌ను గురించి మాట్లాడేటప్పుడు ఆరోగ్యశ్రీ వైపు నెట్టేస్తున్నారు . హెల్త్‌ను గురించి మాట్లాడేటప్పుడు ఇంకొక స్కీం వైపు నెట్టేస్తున్నారు . ఈ పథకాలన్నీ పథకాలు మాత్రమే . ఆరోగ్య వ్యవస్థ ఎట్లా వుంది? వైద్య వ్యవస్థ ఎట్లా వుంది ? దీన్ని ఏం చేయబోతున్నాం అనే సమస్య తప్ప పథకాలు అంటే ఈ రోజు మీరుంటారు రేపు ఇంకొకరు వస్తారు, విమర్శించే వాళ్లందరి మీద నెట్టేస్తారేమో నాకు తెలియదు కాని పథకాల వల్ల మాత్రం శాశ్వత పరిష్కారం కాదు అని మీకు తెలియజేస్తూ ఆరోగ్యశ్రీని ఆ కోణం నుంచి చూడమని చెప్పి మిమ్మల్నందరినీ ప్రార్థిస్తున్నాను .

శ్రీ మల్లు భట్టి విక్రమార్క: అధ్యక్షా, రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టినటువంటి ఆరోగ్యశ్రీ పథకం మీద చర్చలో భాగంగా నాకు అవకాశం ఇచ్చినందుకు ఛైర్మన్ గారికి, సభకు ముందుగా ధన్యవాదాలు తెలియజేస్తూ ఈరోజు రాష్ట్రంలో పరిపాలన చేస్తున్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో ఉన్నటువంటి అత్యంత పేద వర్గాల

కోసం దాదాపు 83 శాతం ప్రజానీకానికి పైగా వారి అవసరాలకు ఈ రాష్ట్ర ప్రభుత్వం వారికి కావలసినటువంటి మౌలిక సదుపాయాలు ఏవైతే అవసరం ఉన్నాయో ఆర్థికపరమైన భారం వల్ల వాళ్లు సమకూర్చుకోలేని పరిస్థితులలో రాష్ట్ర ప్రభుత్వమే ఆ యొక్క కుటుంబాల బాధ్యత తీసుకొని ఒక పేద కుటుంబానికి కావలసినటువంటి ఇంటిని ఒక పేద కుటుంబానికి కావలసినటువంటి పని కల్పించేటటువంటి కార్యక్రమాన్ని, ఒక పేద కుటుంబానికి పని చేసుకోలేనటువంటి పరిస్థితిలో ఉంటే వారికి పెన్షన్ ద్వారా ఇచ్చే రూ.200/- ల పెన్షన్‌ను, ఒక పేద కుటుంబం వారి పిల్లలను చదివించుకోవడానికి కావలసినటువంటి ఆర్థికపరమైన పరిస్థితులలో లేనప్పుడు ప్రభుత్వ పరంగా ఇచ్చేటటువంటి ఇంగ్లీష్ మీడియం విద్యా బోధనకు ఉచిత విద్యా విధానాన్ని ఇస్తూ ఇవన్నీ ఇచ్చిన తర్వాత కూడా ఒక మధ్య తరగతి కుటుంబం, ఒక పేద కుటుంబం అనారోగ్యానికి గురైతే లక్షల రూపాయలతో ఆ వైద్యం చేయించుకోలేక ఆ కుటుంబంలో ఉండే తండ్రో, భార్యనో, కొడుకునో లేకపోతే మరొక కుటుంబ సభ్యుడో ఈ వైద్యం కొరకు డబ్బులు ఖర్చు పెట్టి చేయించుకుంటే బ్రతుకుతాడని తెలిసి కూడా ఆ రకంగా చేయించుకోవడానికి కావలసిన డబ్బులు వారి దగ్గర లేనప్పుడు అత్యంత దయనీయంగా ఆ కుటుంబ సభ్యుడు రోగిని చూస్తూ తన ప్రాణం పోతుంటే కూడా కేవలం దుఃఖసాగరంలో ఉండటం తప్ప వైద్యం చేపించుకోలేనటువంటి దురదృష్టకరమైనటువంటి సంఘటనలు ఈ రాష్ట్రంలో అనేకం ఉన్నాయి . అటువంటి దురదృష్టకరమైన సంఘటన పేద కుటుంబాలలో కాని మధ్య తరగతి కుటుంబాలలో కాని ఈ రాష్ట్రంలో ఉండకూడదు అనే ఏకైక లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం రాజశేఖర్ రెడ్డి గారి నాయకత్వంలో రాజీవ్ ఆరోగ్యశ్రీ అనే పథకాన్ని ప్రవేశపెట్టి ఒక కుటుంబానికి దాదాపు సంవత్సరం కాలంలో రెండు లక్షల రూపాయల వరకు అత్యంత మెరుగైనటువంటి వైద్య సేవలు పొందడానికి కావలసినటువంటి ఈ పథకాన్ని ప్రవేశపెట్టినందుకు ముందుగా ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని, ఈ రాష్ట్ర ప్రభుత్వానికి నాయకత్వం వహిస్తున్నటువంటి రాజశేఖర్ రెడ్డి గారిని ప్రత్యేకంగా నేను అభినందిస్తున్నాను . కారణం అధ్యక్షా, నేను ఒక మారుమూల గ్రామం నుంచి వచ్చినటువంటి వ్యక్తిని, ఒక పేద కుటుంబం నుంచి వచ్చినటువంటి వ్యక్తిని . ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి పేదవాళ్లు ఆరోగ్య సౌకర్యం లేక అత్యంత ఖరీదైన వైద్యం చేపించుకోలేక ప్రతి సంవత్సరం అనేక కుటుంబాలు శోక సముద్రంలో ఉన్నటువంటి సంఘటనలను నేను ప్రత్యక్షంగా చూసినటువంటి వ్యక్తిని కాబట్టి ఏ రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రజానీకాన్ని ఆ రాష్ట్ర కుటుంబాల బాధ్యతను మొత్తాన్ని మీద వేసుకొని అతి ఎక్కువ ప్రజానీకాన్ని దాదాపు 83 శాతం ప్రజానీకాన్ని ఎక్కువ మొత్తాన్ని ఈ రాష్ట్ర ప్రభుత్వమే తన బాధ్యతగా తీసుకొని అన్ని రకాలైన వసతులు కల్పిస్తున్నటువంటి ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని, రాజశేఖర్ రెడ్డి గారిని నా వరకు నేను అందరి బాధ్యత తీసుకున్న ఈ ప్రభుత్వాన్ని, ఆ ప్రభుత్వ నాయకత్వాన్ని, ప్రభుత్వాన్ని నడుపుతున్న రాష్ట్ర ముఖ్యమంత్రిని నిజమైన సోషలిస్టుగా నేను భావిస్తున్నాను . ఇక్కడున్నటువంటి పెద్దలు పువ్వాడ నాగేశ్వరరావుగారు కాని, దాడి వీరభద్రరావు గారు కాని, సీతారాములు గారు కాని మస్కటీ గారు కాని వీళ్లందరు కూడా రాష్ట్రంలో ఉండే ప్రజానీకం కోసం నిరంతరం పని చేయాలని ప్రభుత్వానికి సలహాలు చెబుతున్నటువంటి సందర్భంలో ఈ రాష్ట్ర ప్రభుత్వం ఈ రాష్ట్ర ప్రజానీకానికి చేస్తున్నటువంటి మంచి కార్యక్రమాలకు కూడా అనేక సందర్భాలలో బయట అభినందిస్తున్న సందర్భాలు కూడా నాకు తెలుసు . రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం అత్యంత ఖరీదైనటువంటి కార్పోరేట్ హాస్పటల్స్‌లో వైద్యం చేసుకోవడానికి ప్రభుత్వం అవకాశం కల్పించినప్పుడు కార్పోరేట్ హాస్పటల్స్‌కు దోచి పెట్టడానికి మాత్రమే ఈ ప్రభుత్వం ఈ ఆలోచన చేసింది అనేది అక్కడక్కడ స్టేట్‌మెంట్లు ఇచ్చిన సంఘటనలు కూడా ఉన్నాయి . కాని పేదవాళ్లు రెండు లక్షల రూపాయలతో కార్పోరేట్ హాస్పటల్‌కు వెళ్లి అక్కడ ఉన్నటువంటి అత్యంత ఖరీదైన అధునాతనమైన పరికరాలతో అన్ని పరీక్షలు చేపించుకున్న తర్వాత కట్టేటటువంటి బిల్లు ఇన్సూరెన్సు కంపెనీ కడుతుంది కాని ప్రభుత్వం కట్టేటటువంటి పరిస్థితి ఇక్కడ లేదు . ఈ ప్రభుత్వం ప్రతి కుటుంబానికి దాదాపు రూ.240/- నుంచి రూ.248/- వరకు ఇన్సూరెన్సు ప్రీమియం

కడుతోంది . ఆ పేద కుటుంబం ప్రభుత్వం ఇన్సూరెన్సు కట్టిన తర్వాత ఆ యొక్క హెల్త్ ఫెసిలిటీ అవైల్ చేసుకోకపోతే రాష్ట్ర ప్రభుత్వానికే నష్టం తప్ప లేకపోతే ఆ యొక్క పేద కుటుంబానికే నష్టం తప్ప ప్రభుత్వానికి ఒరిగేది ఏం లేదు . అతను అవైల్ చేసుకున్న బిల్లులు కార్పోరేట్ ఆసుపత్రులు ఇన్సూరెన్సు కంపెనీకి పంపిస్తే వచ్చి పరిశీలన చేసి ఇన్సూరెన్సు కంపెనీ వారే బిల్లులు చెల్లిస్తారే తప్ప ప్రభుత్వం మీద పడే భారం ఏమీ లేదు . ఎంత ఎక్కువ మంది ఈ పథకంలో కార్పోరేట్ ఆసుపత్రికి వెళ్లి వైద్యం చేయించుకుంటే అంత మంచిదని భావించే వారిలో నేను ఒకడిని . అంతే కాకుండా ఆరోగ్యశ్రీతో పాటు 104 సర్వీసెస్ కాని లేకపోతే 108 సర్వీసెస్ కాని లేకపోతే ప్రభుత్వం ప్రవేశపెట్టినటువంటి మొబైల్ హెల్త్ సర్వీసెస్ అనేటటువంటి పథకాలు కాని అత్యంత హర్షనీయమైన పథకాలుగా నేను భావిస్తున్నాను. కేవలం మూడు కిలో మీటర్ల దూరంలో ఉన్నటువంటి PHC సెంటర్స్‌లో సబ్ సెంటర్స్‌లో మొబైల్ వ్యాను గనుక అత్యంత ఆధునిక పరికరాలతో రాష్ట్రంలో ఉన్నటువంటి అన్ని మారుమూల ప్రాంతాలతో తిరుగుతుంటే అప్పుడు కావలసినటువంటి మొత్తం ప్రాథమిక ఆరోగ్యం చేపట్టడంలో మాకెటువంటి సందేహం లేదని సభకు మీ ద్వారా తెలియజేస్తూ ఈ విధంగా పేదవాళ్ల గురించి ఆలోచన చేసి పథకాలు ప్రవేశపెట్టినటువంటి ప్రభుత్వాన్ని మరొక్కసారి నేను అభినందిస్తూ మీ ద్వారా సెలవు తీసుకుంటున్నాను .

మ. 1.10

శ్రీ జి. శ్రీనివాసులు నాయుడు: అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రి గారు పేద ప్రజల కుటుంబాలను ఆదుకోవాలనే ఒక మంచి ఉద్దేశంతో ఈ ఆరోగ్య శ్రీ పథకాన్ని ఐదు విడతలుగా ఎప్రెల్ మాసం 1, 2007 నుండి జులై 17, 2008 వరకు రాష్ట్ర వ్యాప్తంగా రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో అమలు చేశారు. పేద కుటుంబంలో ఒక యజమానికి రాకూడని జబ్బు వచ్చినట్లయితే, తనకున్న ఒక ఎకరం, రెండెకరాల భూమిని అమ్ముకుని వైద్యం చేయించాలా? లేకపోతే వారిని గాలికి వదిలివేయవలెనా? అనేటటువంటి పరిస్థితి ఆ కుటుంబానికి వస్తే, ఏమి చేయాలనే దిక్కు తోచని పరిస్థితి చాలా కుటుంబాలు ఆగమ్య గోచరంగా వుండేవి. ఇటువంటి పరిస్థితుల్లో ఆ కుటుంబం వీధి పాలు కాకుండా తమ యజమానిని కాపాడుకున్నామనే తృప్తి ఆ కుంటుంబానికి వుండే విధంగా ఆరోగ్య శ్రీ పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టి అమలు జరుపుతున్న తీరు బాగుంది. ఆరోగ్య శ్రీ పథకం ద్వారా చాలా మందికి మంచి సేవలందించి చాలా పేద కుటుంబాలకు పెన్నిదిగా ఆదుకుటుందనేది సత్యం. అయితే ఈ పథకం అమలు చేసే ఆసుపత్రులకు 50 పడకలు వుంటే తప్ప అనుమతి ఇవ్వడం లేదు. పట్టణాలల్లో వుండే హాస్పిటల్స్‌కు 50 పడకలుంటాయి గాని, మారు మూల ప్రాంతాల్లో, మండలాల్లో అరుదైన డాక్టర్లున్నా గాని, 50 పడకల హాస్పిటల్స్ వుండడం చాలా అరుదు. కాబట్టి ఆ కాన్సెప్ట్‌ను కొంచెం తక్కువ చేసినట్లైతే వారు, వారి గ్రామానికి కొంచెం అందుబాటులో వున్న హాస్పిటల్స్‌కు వెళ్లి ఆరోగ్య శ్రీ పథకాన్ని వినియోగించుకోవడానికి అవకాశం వుండే విధంగా ఆలోచించాలని గౌరవ మంత్రి గారిని నేను హృ దయపూర్వకంగా కోరుకుంటున్నాను. 50 పడకలను సాధ్యమైనంత తక్కువ పడకలకు తగ్గించినట్లైతే ఆరోగ్య శ్రీ పథకానికి హాస్పిటల్స్ సంఖ్య పెరగడానికి అవకాశం ఉంటుందని ఈ సందర్భంగా తెలియజేయుచున్నాను. అంతే కాకుండా ఈరోజు ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులందరికీ కూడా, మెడికల్ రీ ఎంబర్స్‌మెంట్ క్రింద రూ.2.00 లక్షలుంటుంది. వైద్యం గురించి మొదట ఖర్చు పెట్టి, తరువాత బిల్స్ పెట్టినట్లైతే, scrutiny చేసి ఖర్చు పెట్టిన మొత్తాన్ని రీ ఎంబర్స్ చేయడం జరుగుతుంది. కానీ కష్టమొచ్చినప్పుడే వైద్యం అందించాల్సి వుంటుంది కాబట్టి, ఏలాగు ప్రభుత్వం ప్రభుత్వోద్యోగులకు రెండు లక్షల రూపాయల వరకు మెడికల్ రీ ఎంబర్స్‌మెంట్ సౌకర్యం కల్పించింది, కావున ఈ పథకంలో హెల్త్ కార్డ్స్ ఇచ్చి, ఉద్యోగస్థులను కూడా చేర్చినట్లైతే, ఎక్కువ మంది ఉద్యోగ, ఉపాధ్యాయులకు అవకాశాలు బాగా వుంటాయని మీ ద్వారా సభ దృష్టికి తీసుకువస్తున్నాను. అంతే గాకుండా

ఈ పథకంలో కొన్ని, కొన్ని చోట్ల లోపాలు కూడా జరుగుతున్నాయని పత్రికల్లో వస్తున్న వివరాల ద్వారా గాని, ప్రతిపక్షాల ద్వారా గాని తెలుస్తుంది. కానీ, ప్రభుత్వం చిత్త శుద్ధితో అమలు చేస్తున్నప్పుడు ఏమైనా లోపాలునట్లైతే తప్పనిసరిగా విజిలెన్స్ సెల్‌ను గానీ, లేకపోతే ఆరోగ్య శ్రీ పథకం ఆపరేషన్స్‌ను కంట్రోల్ చేసే మానిటరింగ్ యూనిట్‌ను జిల్లాకు ఒకటి చొప్పున ఏర్పాటు చేసి, దాని ద్వారా లోపాలు లేకుండా సక్రమమైన వైద్య సేవలు అందించడానికి ప్రభుత్వం ప్రయత్నం చేసినట్లైతే ఇంకా మంచి ఫలితాలొస్తాయని సభకు మీ ద్వారా తెలియజేయుచున్నాను. అంతే గాకుండా, గవర్నమెంట్ హాస్పిటల్స్‌ను నిర్వీర్యం చేస్తున్నారని, కార్పొరేట్ హాస్పిటల్స్‌కు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారని, చాలా చోట్ల దుష్ప్రచారం చేస్తున్నారు. అది ఏమి సమస్య కాదు. గవర్నమెంట్ హాస్పిటల్స్‌లో మనం చేయలే ని వైద్యం ఏదైతే ఉంటుందో, గవర్నమెంట్ హాస్పిటల్స్‌లో చేయలేని ఆపరేషన్లు ఏవైతే వుంటాయో, వాటిని మాత్రమే కార్పొరేట్ ఆసుపత్రులకు ఆరోగ్య శ్రీ పథకం మెయింటెనెన్స్ చేస్తున్న హాస్పిటల్స్‌కు రెఫర్ చేసే విధంగా చర్యలు తీసుకున్నట్లైతే, ఇటు గవర్నమెంటు ఆసుపత్రులకు ఫైనాన్షియల్‌గా బాగుంటుంది. పర్మీషన్ వస్తుంది. మనం కూడా మంచిగా చేసుకోవడానికి అవకాశం వుంటుంది. ఐతే, గతంలో మంత్రి గారు కూడా చెప్పారు. గవర్నమెంటు ఆసుపత్రుల్లో పనిచేస్తున్న డాక్టర్లు విధులకు రావడం లేదు. జీతాలు తక్కువగా ఉండడం వల్ల అలా జరుగుతుందని చెప్పడం జరిగింది. అలాంటిదేమి లేదని నా అభిప్రాయం. ఎందుకంటే శ్రీకాకుళం లోని మెడికల్ కాలేజీలో పనిచేస్తున్నటువంటి డాక్టర్ల జీతాలు చూసినట్లైతే సుమారు రూ.80,000/-ల నుండి లక్ష రూపాయల వరకు వారికున్న ఎఫిషియన్సీని బట్టి జీతాలిస్తున్నారు. అలాగే మన గవర్నమెంట్ ఆసుపత్రుల్లో పని చేస్తున్న వైద్యులను కూడా ప్రత్యేక ఉద్యోగస్థుల దృష్టితో పరిగణించి అత్యంత ముఖ్యమైన ప్రాణాలు పోసే వృత్తిలో డాక్టర్లుంటారు కాబట్టి వాళ్లను వేరే దృష్టితో చూడకుండా వారికి అనుకూలమైన జీతాభత్యాలిచ్చి ఆరోగ్య శ్రీ పథకం క్రింద గవర్నమెంటు ఆసుపత్రుల్లో ఎక్కువ ఆపరేషన్లు చేసే విధంగా కృషి చేయవల్సిందిగా మంత్రి గారిని మీ ద్వారా కోరుకుంటున్నాను. ఇకపోతే, 108, 104 మొబైల్ హెల్త్ సెంటర్లు కూడా చాలా చక్కగా పనిచేస్తూ, మారు మూల ప్రాంతాల్లో కూడా ప్రజలకు ఒక నమ్మకాన్ని ప్రభుత్వం చేస్తున్న సేవల మీద కలిగిస్తూ పనిచేస్తున్నాయి. ఆ మెడికల్ సేవలు పెంచడానికి కూడా కృషి చేయాలని నేను కోరుకుంటున్నాను. ఐతే, చివరగా విశాఖపట్నంలోని కింగ్ జార్జ్ హాస్పిటల్ ప్రజలకు సేవలందిస్తుంది. కానీ, ఈ మధ్యన విశాఖ ఇన్స్‌ట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అని ప్రారంభించడానికి చర్యలు మొదలు పెట్టారు. కానీ నేటికి అవి ఇంకా పూర్తి కాలేదు. దయచేసి వాటిని వేగంగా పూర్తి చేసినట్లైతే మారుమూల ప్రాంతాలైన శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం జిల్లాలకు మంచి వైద్య సేవలందించడానికి వీలుంటుందని తెలియజేసుకుంటూ, ఈ అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కందుల లక్ష్మీ దుర్గేష్ ప్రసాద్: అధ్యక్షా, ప్రపంచ రాజకీయ చరిత్రలోనే ఒక సమగ్రమైనటువంటి వైద్య విధానానికి రూపకల్పన చేసి, సమాజంలోని అట్టడుగు స్థాయిలో వున్న పేద వాడికి అత్యున్నతమైనటువంటి వైద్య సహాయాన్ని అందించాలనేటటువంటి కార్యక్రమాన్ని అత్యంత పటిష్టంగా అమలు చేస్తూ, రాజీవ్ ఆరోగ్య శ్రీ పేరుతోటి ఈ రాష్ట్రంలో వైద్య రంగంలో విప్లవాత్మకమైన మార్పును తీసుకువచ్చినటువంటి గౌరవ ముఖ్య మంత్రి, డా.వై.ఎస్. రాజశేఖరరెడ్డి గారి ప్రభుత్వానికి ప్రత్యేకమైనటువంటి అభినందనలు తెలియజేస్తున్నాను. వైద్యం, విద్య ఈ రెండూ కూడ చాలా కాలంగా మనకు తెలిసి ఎన్నికల విధానాలుగా మాత్రమే మిగిలిపోయినాయి. గతంలో వున్నటువంటి పాలకులు చాలా రకాలుగా వైద్యం గురించి మాట్లాడినప్పటికీ కూడా ఎప్పుడూ కూడా ఇలాంటి ప్రత్యేకమైన కార్యక్రమాలు చేపట్టినటువంటి సందర్భాలను, కార్యక్రమాలను గాని మనం చూడలేదు. ఇవాళ సాక్షాత్తు, స్వయంగా వైద్యుడు కావడం వలన కావచ్చు. ప్రజల పట్ల, ప్రజా సమస్యల

పట్ల పూర్తి స్థాయిలో అవగాహన వుండడం వలన కావచ్చు. ఈ రెండు కారణాల వలన,ప్రధానంగా రెండు అంశాలను డా. వై.ఎస్.రాజశేఖర రెడ్డి అమలు చేస్తున్నారు. అదే రాజీవ్ ఆరోగ్య శ్రీ. ఆ పథకం ద్వారా చేస్తున్నటువంటి కార్యక్రమాల గురించి మాట్లాడితే, ఇంతకు ముందు కొంత మంది చెప్పినట్లుగా సమాజంలో వున్నటువంటి అన్ని వైద్య రుగ్మతలకు కేవలం రాజీవ్ ఆరోగ్య శ్రీ మాత్రమే సర్వ రోగ నివారిణి కాదనే మాటను మేము కూడా ఒప్పుకుంటున్నాం. ఐతే, ఇవాల్టి వరకూ మనం సమాజంలో వున్నటువంటి పేద వాడు గుండె జబ్బు లాంటి పెద్ద జబ్బు వస్తే, లేకపోతే క్యాన్సర్ వ్యాది వస్తే, మెదడుకు సంబంధించిన జబ్బు వస్తే, కిడ్నీకి సంబందించిన జబ్బు వస్తే, అది ఏ రకమైన జబ్బు అని చెప్పి స్క్రీనింగ్ సైతం చేయించుకోలేనటువంటి పరిస్థితుల్లో, మన బ్రతుకింతే, మన ఖర్మ ఇలా కాలిపోయింది, ఇలా చనిపోవడమే మనకు మిగిలిందని బాధ పడేటటువంటి పరిస్థితులను మనం చూశాం. అటువంటి పరిస్థితుల నుండి ఇవాళ జేబులో తెల్ల రేషన్ కార్డు వుంటే, తెల్ల రేషన్ కార్డు లేకపోయినప్పటికీ కూడా ఆరోగ్య శ్రీ కార్డు గాని వున్నట్లైతే, జేబులో రెండు లక్షల రూపాయలు వున్నట్టే నని నేను చెబుతున్నాను. బై పాస్ సర్జరీ గాని, మరో సర్జరీ, మరో సర్జరీ గాని, డబ్బు వున్న వాడితో పాటు సమానంగా అతను ఏ హాస్పిటల్‌కు వెళ్లగల్గుతాడో, అదే హాస్పిటల్‌కు తాను వెళ్లి అత్యుత్తమమైనటువంటి వైద్య సహాయం పొందగల్గేటటువంటి పరిస్థితి కల్పించిన ప్రభుత్వం మాత్రం ముమ్మాటికి ఈ కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. ఇది ముఖ్యంగా ఒక విప్లవాత్మకమైనటువంటి కార్యక్రమం. ఇందులో జరిగేటటువంటి అంశాలు పూర్తిగా ఇవాళ మనం ఏ మూలకు వెళ్లినప్పటికీ కూడా, మనం గాని, ప్రతిపక్షాలు గాని, ఎవరు గాని, ఎక్కడ మీటింగ్ పెట్టినా కూడా, రాజీవ్ ఆరోగ్య శ్రీ ద్వారా లబ్ధి పొందినటువంటి, గుండె ఆపరేషన్ చేయించుకునో, లేకపోతే, ఆరేళ్ల వయస్సు లోపల పిల్లలు చెవిటి, మూగ, గ్రుడ్డి అయినట్లైతే వారికి ఆరు లక్షల రూపాయల ఖర్చుతో చేసేటటువంటి ఆపరేషన్ సౌకర్యాన్ని పొందిన వారో, అలాంటి వారందరూ వచ్చి ఆనందంతో "మాకు కనబడుతున్నటువంటి దేవుడు రాజశేఖరరెడ్డి" అని మాత్రమే అని చెబుతున్నప్పుడు, ఈ పథకం యొక్క గొప్పతనమేమిటో, ఏ రకంగా ఈ పథకం ప్రజల్లోకి వెళ్లిందో, ప్రజలు ఏ రకంగా ఈపథకం ద్వారా లబ్ధి పొందుతున్నారో మనకు అర్థం అవుతుంది. ఇందులో కూడా కొన్ని ఆచరణలో చిన్న, చిన్న అవాంతరాలున్నాయి. ముఖ్యంగా మనం స్క్రీనింగ్ విషయం గురించి ఆలోచిస్తే, కార్పొరేట్ ఆసుపత్రుల్లో గాని, ప్రభుత్వ ఆసుపత్రుల్లో గాని స్క్రీనింగ్‌కు వెళ్లినప్పుడు, స్క్రీనింగ్‌లో గుండె జబ్బు ఉందో, లేదో గమనించాలంటే, రోగి ముందు పరీక్షలు తప్పనిసరిగా చేయించుకోవాల్సి వుంటుంది. ఆ పరీక్షలు చేయడానికి మాత్రం, ప్రత్యేకంగా అందులో లేదు, దీనికి ఆపరేషన్ అవసరం లేదు అంటే మాత్రం వారికి ప్రత్యేకించి ఆ కార్పొరేట్ హాస్పిటల్‌కు భీమా కంపెనీ నుండి డబ్బు అందదు. అటువంటి సందర్భంలో కొన్ని, కొన్ని ఇబ్బందులు జరుగుతున్నాయి. స్క్రీనింగ్ చేయడానికి ఇష్ట పడకపోవడమో, లేకపోతే ఇవాళ పూర్తి స్థాయిలో అవగాహన వచ్చి చాలా మంది రోగులు ఒకేసారి వెళ్లడం వలన తొందర, తొందరగా వారందరికి ఒకేసారి వైద్య సహాయం అందించలేకపోవడం వల్లనో, ఇటువంటి చిన్న, చిన్న ఇబ్బందులు వున్నాయి. వాటిని కూడా అధిగమించడానికి సరైనటువంటి ప్రతిపాదనలు మన దగ్గర వున్నాయి. కాబట్టి వాటిని అధిగమిస్తాం. కానీ, దీని యొక్క స్ఫూర్తిని అర్థం చేసుకుందాం. ఆరోగ్య శ్రీ యొక్క స్ఫూర్తి సమాజంలో ఎవరైతే ఇంతకాలం ఏ రకమైనటువంటి ప్రత్యేకమైనటువంటి శ్రద్ధాసక్తులకు గురవ్వలేదో, నిర్లక్ష్యానికి గురైనటువంటి వారిని అందరిని తీసుకువచ్చి, వారికి ఒక అవకాశం కల్పించడమనేది ఒక మహత్తర అవకాశం. మరొక ముఖ్యమైన అంశం 108 గురించి చాలా మంది చెప్పారు. 104 గురించి మాత్రం ఒక మాట నేను చెప్పదలచుకున్నాను. మనకు తెలిసి గతంలో పాలకులందరూ కూడా నిర్లక్ష్యం వహించారు. తొమ్మిదేళ్లు ఘనమైన పరిపాలన చేశామని చెప్పుకునే వాళ్లు కూడా ఏ ఒక్కరూ కూడా వైద్యం పట్ల సమగ్రమైనటువంటి విధానాన్ని ఏర్పరచుకోలేక పోయారు. ఇవాళ 104 ఏమి చెబుతుందంటే, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఏవైతే రాష్ట్రంలో వున్నాయో, ఈ ప్రాథమిక ఆరోగ్య

కేంద్రాలు చాలా వరకు మారు మూల గ్రామాల యొక్క అవసరాలను ఖాతరు చేయలేక పోతున్నాయనేటటువంటి మాట వినబడుతోంది. అందుకే, ఇవాళ గౌరవ ముఖ్య మంత్రిగారు ఒక ప్రత్యేక విధానాన్ని ఏర్పాటు చేశారు. ఏదైతే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వుందో అక్కడి నుండి మూడు కిలో మీటర్ల రేడియస్‌కు అవతల వున్నటువంటి గ్రామాలు, అవి సాధారణంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల యొక్క సేవలు పొందలేక పోతున్నాయి కాబట్టి అక్కడి ప్రజలందరూ కూడా వీటిని అందుకోవాలంటే మొబైల్ వ్యాన్ ద్వారా అక్కడకు వెళ్లి, స్క్రీనింగ్ చేసి ఒక well equipped vehicleతో వెళ్లి స్క్రీనింగ్ చేసి కాల్ సెంటర్‌తో మాట్లాడుకొని వైద్యం చేయించుకోవడానికి అవకాశమున్నటువంటి ఒక మహోత్తర కార్యక్రమమేదైతే వుందో అవే ఈ రెండు 108, 104. ఆరోగ్య శ్రీ పథకాన్ని మాత్రం పార్టీ రహితంగా కుల, మత వర్గ రహితంగా మన మందరం అభినందించాల్సినటువంటి విషయంగా అందరిని కోరుకుంటూ, ఆ రకమైన పథకాన్ని మరింత అద్భుతంగా అమలు చేయడానికి కావల్సిన సూచనలు ఇవ్వడం తప్పితే, స్ఫూర్తిని దెబ్బతీసే విధంగా దయచేసి మాట్లాడొద్దని, ప్రజా ప్రతినిధులుగా అది మనకు తగదని నిరాడంబరంగా తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

మ.1.20

శ్రీ బి. కమలాకర రావు : అధ్యక్షా, ఆరోగ్యశ్రీ పథకం సామాన్య ప్రజలకు, బీద ప్రజలకు ఆరోగ్య సేవలు ఎలా ఇవ్వగలుగుతామనే ఆలోచనతో డా.వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారు ఒక వైద్యుడుగా సృష్టించిన ఒక వినూత్నమై విశిష్టమైన ప్రక్రియ. ఇది రాజీవ్‌గాంధీ వంటి పెద్ద మనిషి పేరుతో స్పష్టత ఉన్న పేరుతో సార్ధక నామధేయంతో ఆవిర్భవించింది. ఆరంభ దశలో ఉన్నపుడు దీనిపై అపోహల గురించి మొట్టమొదట ప్రస్తావించింది నేనే. ఇలా అవకతవకలు జరగబోవచ్చని ప్రస్తావించింది నేనే. తర్వాత, అధ్యక్షుల ఆదేశం ప్రకారం చర్చ జరిగిన తర్వాత కూడా మినిస్టరు గారు, ఫ్లోర్ లీడర్సును పిలిచారు. దానిలో స్పెషల్ ఇన్వైటీగా నేను వెళ్లాను. ప్రతిసారీ చర్చలు జరుగుతున్నాయి. చర్చలలో ఇబ్బందుల ప్రస్తావన వచ్చినపుడు ప్రతిపక్షాలతో, నేను కూడా సామాన్యుల ఇక్కట్లను విన్నవించడం జరిగింది. దానికి గవర్నమెంటు స్పందించింది. వాటిని అధిగమించే చర్యలు తీసుకోవడం జరిగింది. దానికి గవర్నమెంటు వారికి ధన్యవాదాలు. అదే విధంగా ఏ కార్యక్రమమైనా ఇంకా మెరుగుకొరకు ఏదైనా చేయాల్సిన అవసరం ఉందేమోనని భావించే పార్టీ మాది కనుక 99% కాకుండా 100% చేయాలని భావించే పార్టీ మనది కనుక ఇంకా ఉచ్ఛ దశలోనికి తీసుకుపోవాలని కొన్ని సజెషన్సు ఇవ్వదలచుకున్నాను.

ఇంత పెద్ద ప్రక్రియ కనుక వైద్యుల అవసరం బాగా ఉంది. చాలామందిని రిక్రూట్ చేసుకున్నాము. ఇంకా రిక్రూట్ చేసుకోవాల్సిన అవసరం ఉంది. ఈ ప్రక్రియ ముందుకు జరగడానికి , ఇక్కడ ఆర్థిక శాఖా మంత్రి గారున్నారు, డిపార్టుమెంటు డిమాండ్సుకు స్పందిస్తారని భావిస్తున్నాను. అలాగే ఈ స్కీము ఎంత గొప్పది అంటే ప్లానింగ్ కమిషన్ మీటింగ్‌లో చర్చ జరిగింది. ప్లానింగ్ కమిషన్‌లో నేను స్టీరింగ్ కమిటీ మెంబరుగా ఉన్నాను. దీనిని గురించి అహ్లూవాలియా గారు నాతో మాట్లాడేరు. దాని తర్వాత ముఖ్యమంత్రి గారితో మాట్లాడి, ఇంత వినూత్న ప్రక్రియ మిగతా రాష్ట్రాలలో కూడా చేయాలని, ముఖ్యమంత్రి గారి ద్వారా విషయాలు కనుక్కుని అహ్లూవాలియా గారు మిగతా స్టేట్సుకి అడ్వయిజ్ చేస్తున్నారు. సెంట్రల్ గవర్నమెంటులో ఉన్న ఫండ్సు స్టేట్ గవర్నమెంట్సుకు ఇవ్వడానికి ఆరోగ్యశ్రీ ద్వారా పెడితే బాగుంటుందని, మిగతా స్టేట్సుకు అడ్వయిజ్ చేస్తూ, ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న దానిని ఎగ్జాంపుల్‌గా తీసుకుని మిగతా స్టేట్సులో ఆరోగ్యశ్రీని ఇంప్లిమెంటు చేయాలని ప్లానింగ్ కమిషన్, సెంట్రల్ గవర్నమెంటు మనలను ఆదర్శంగా తీసుకున్నారు.

అందుకొరకు ఇంకా జాగ్రత్తగా మనం ఉండాలి. ఆంధ్రప్రదేశ్‌ను మొత్తం దేశం అంతా చూస్తోంది కాబట్టి ఇంకా ఎక్కువ పనులు చేయాలనే భావనతో ఉండాలని ఈ సజెషన్. రాజశేఖర రెడ్డి గారు మా కాంగ్రెసు పార్టీ .. no doubt, we are doing better. But Sir, as the saying goes there will always be best. Best is the enemy of the better. That is why; my request is, achieve the best level in this direction. Sir, I would also like to make certain suggestions. Sir, we should involve corporate heads, NGOs, missionary people, to find out the lapses. We should also encourage social audit to this scheme. I am confident that there are not too many lapses, but if there are any, they will bring the same to the notice of the Government. The State of Andhra Pradesh should set an example to other States in implementing this scheme.

Sir, I thank you for giving me this opportunity.

శ్రీ చిగురుపాటి వరప్రసాద్ : అధ్యక్షా, ఈ ఆరోగ్యశ్రీ పథకం కింద మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు. ఇప్పటికి ఈ పక్షం నుంచి నలుగురు ఐదుగురు మాట్లాడేరు. చెప్పింది మళ్లీ రిపీట్ చేయకుండా, రెండు మూడు విషయాలు మీ ద్వారా ప్రభుత్వ దృష్టికి తేవాలనేది నా ఉద్దేశ్యం. విద్యకు రాజకీయం లేని చర్చ జరగాలి. కనీసం శాసనమండలిలో జరగాలి. ప్రస్తుతం ఉన్న పరిస్థితులలో అక్కడ కేంద్రంలో గాని, ఇక్కడ రాష్ట్రంలో గాని, ఇతర రాష్ట్రాలలో కూడా ఏదయినా ఒక అంశం మీద సమీకృత విధానం రూపొందించడం అవసరం. ప్రత్యేకించి, విద్య, వైద్యం అంశాలకు అది వర్తిస్తుంది. వీటిలో లాంగ్ టెర్మ్ గోల్సు ఉంటాయి. ఇమీడియెట్‌గా బెనిఫిషరీస్‌కి లబ్ధి చేకూర్చే పథకాలుగా ఉంటాయి అవి. లాంగ్ టెర్మ్ గోల్సుని ప్రతిసారీ నెగ్లెక్టు చేస్తున్నాం కాబట్టి వైద్యం విషయంలో విద్య విషయంలో ఇంతవరకూ కొన్ని రాష్ట్రాలతో పోలిస్తే వెనకబడ్డామని, ఇతర దేశాలతో సహా వెనకబడ్డామని గణాంకాలతో చెప్పారు. అనేక నేషనల్, ఇంటర్నేషనల్ సెమినార్సులో మెన్షన్ చేస్తున్నారని మనవి చేస్తున్నాను. అటువంటి లాంగ్ టెర్మ్ గోల్సుకి వైద్యం మీద సెపరేట్ చర్చ లేదు. కాబట్టి ఆరోగ్యశ్రీ మీద చర్చ వచ్చింది కాబట్టి మీ ద్వారా ప్రభుత్వం దృష్టికి తెస్తున్నాను. లాంగ్‌టెర్మ్ గోల్సులో క్లారిటి లేదని చెప్పడం జరిగింది. ముఖ్యమంత్రి గారున్నారు. వారు దాని మీద ఎంతో అవగాహన ఉన్న వ్యక్తి. వారి టైములో ఇలాంటి లాంగ్ టెర్మ్ గోల్సుకు బీజాలు నాటాలి. ప్రభుత్వాలు ఎక్కువ మారడానికి అవకాశాలు ఉన్న దేశం ఇది. ఏదో ఒక పార్టీ ఒక పథకం పెట్టి ఆ తర్వాత ఇంకో ప్రభుత్వం వచ్చి ఆ పథకాన్ని రాజకీయం చేస్తే, అది విద్య, వైద్యం అయితే సఫర్ అయ్యేది పూర్ పీపులే. గత 30-40 సంవత్సరాల నుంచి దేశంలో, ప్రత్యేకించి మన రాష్ట్రంలో చదువుకున్న వారు డబ్బులున్న వారి పిల్లలు గాని, పెద్దలు గాని ప్రైవేటు వైద్యం, ప్రైవేటు చదువులే గాని ప్రభుత్వ వైద్యం, ప్రభుత్వ విద్యల వైపు మొగ్గు చూపని పరిస్థితి. అలాంటిది, మనం చేసే శాసనాలు, చర్చలు మనకు వర్తించకుండా కేవలం పేద వారికే వర్తించే అంశాలుగా ఉన్నాయి. కాబట్టి అవి నాన్‌పొలిటికల్‌గా సమగ్రంగా విధానం ఉండాలని నా సూచన. ఇంకొక విషయం ఏమిటంటే, ఆరోగ్యశ్రీ పథకం ద్వారా డెఫినిట్‌గా బెనిఫిషరీస్ లబ్ధి పొందుతున్నారు. పొందిన మేరకు తప్పనిసరిగా అభినందించాలి. అందరూ కూడా. కొన్ని లోపాలు ఉన్నా, సరి చేసుకోవాలి. ఒకే ఇన్సూరెన్సు కంపెనీకి ఎందుకిచ్చారు? దాని మీద వివరణ ఇస్తే మరొక సభ్యుడు దాని మీద మాట్లాడటానికి అవకాశం ఉండదు. డాక్టర్సు కొరకు అడ్వర్‌టైజ్‌మెంటు ఇచ్చినప్పటికీ డాక్టర్సు, పేరామెడికల్ స్టాఫ్ దొరకడం లేదని అంటున్నారు. గత 4 సంవత్సరాల నుంచి అసెంబ్లీలో చెబుతున్నారు. దీనికి లాంగ్ టెర్మ్ గోల్ ఏం చేస్తున్నారు? డాక్టర్సు కొరకు అడ్వర్‌టైజ్‌మెంటు ఇచ్చినప్పటికీ దొరకనపుడు నాలుగేళ్ల తర్వాత కూడా ఇదే సమస్య రిపీట్ అయితే లాంగ్‌టెర్మ్‌గా ఏం చేస్తున్నాం? క్లారిటీ ఉండాలి. అన్ని పార్టీల వారిని సభ్యులుగా చేర్చాలి. మేధావులతో చర్చ జరగాలి. ఇతర దేశాలలో ఏం చేస్తున్నారో అధ్యయనం చేయాలి. క్లారిటీ తెచ్చుకోవాలి. చర్చ చేస్తే వైద్య విద్య మీద పొలిటికల్‌గా మాట్లాడే అవకాశాలు తగ్గుతాయని ప్రభుత్వానికి సూచిస్తున్నాను.

మరొక ముఖ్య విషయం. ఈ దేశంలో యువత 60% ఉన్నారు. ప్రపంచంలో ఏ దేశంలోనూ లేనంతమంది యువత ఇక్కడున్నారు. ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని వైద్య రంగంలో, ప్రత్యేకించి చిన్న పిల్లలకు సంబంధించి గత 10 సంవత్సరాల స్టాటిస్టిక్సు చూస్తే ఎవరెవరు ఎంత మంది పిల్లలు పౌష్టికాహార లోపం వల్ల మర ణించారో తెలుస్తుంది. వరదలు వచ్చినా, ఇంకొకటి వచ్చినా ఎందుకు ఇబ్బంది పడుతున్నారు? ప్రత్యేకించి యువత కూడా. 10 సంవత్సరాల స్టాటిస్టిక్సు తీసుకోవాలి. రాబోయే రోజులలో వరదలు, వర్షాలు రావడం ఖాయం. అలాంటి వాటిని దృష్టిలో పెట్టుకుని రాబోయే సంవత్సరాలలో పిల్లలు, పెద్దలు సఫర్ కాకుండా తీసుకోవలసిన జాగ్రత్తల మీద ప్రత్యేకమైన చర్చ జరగాలి. దాని మీద సమగ్రమైన విధానం రూపొందించాలి.

చివరగా, కేవలం ఇలాంటి వైద్యవిద్యకి మొత్తం సెషనులో కేవలం గంట, రెండు గంటల సమయం కాకుండా ప్రత్యేకించి ఒకటి రెండు రోజులు ఎప్పుడు సెషన్ జరిగినప్పటికీ అవకాశం ఇవ్వాలి. రెండు రోజులు దీని మీద చర్చ జరగాలని రెగ్యులర్‌గా నిర్ణయం తీసుకుంటే ఎక్కువ మందికి అవకాశం వస్తుందని తెలియజేస్తూ, నాకీ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ ముగిస్తున్నాను.

మ.1.30

శ్రీమతి గల్లా అరుణకుమారి(వైద్య విద్య మంత్రి) : అధ్యక్షా, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొన్న రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం యొక్క విషయమై శ్రీమతి మసాల పద్మజ, శ్రీయుతులు చుక్కా రామయ్య, పువ్వాడ నాగేశ్వరరావు, సీతారాములు, సుబ్రహ్మణ్యం, భట్టివిక్రమార్క, శ్రీనివాసులనాయుడు, దుర్గేష్ ప్రసాద్, కమలాకర రావు, చిగురుపాటి వరప్రసాద్ గార్లు మాట్లాడారు. వారు ఇచ్చిన సూచనలు తీసుకోవడం జరిగింది.

భారతదేశంలోనే ఎన్నడూ ఎవరూ ఎరుగని రీతిలో రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం ప్రవేశపెట్టి దాన్ని ప్రతి ఒక్కరికి అందేట్లు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకి, గౌరవ ముఖ్యమంత్రి గార్కే దక్కిందనడంలో సందేహం లేదు. ఇది ప్రపంచంలోనే వైద్య విప్లవం గా పరిగణించవచ్చు. ఇది ప్రభుత్వం యొక్క సాహసోపేత నిర్ణయం. డబ్బుతో కూడుకొన్న పని. ముఖ్యమంత్రి గారి సహాయ నిధి నుండి రూ.422 కోట్లను, ఒక లక్షా22వేల మందికి ఇవ్వడం జరిగింది. ఇందులో రూ.30వేలు సగటున ఒక్కో పేషంట్‌కి ఇవ్వడం జరిగింది. ప్రతిరోజూ పెద్ద పెద్ద జబ్బులు ఉన్న వారు, ముఖ్యమంత్రి గారి క్యాంపు కార్యాలయానికి వెళ్లి, ముఖ్యమంత్రి గార్ని స్వయంగా కలుసుకొని అర్జీలు ఇవ్వడం, వారు రాత్రిపూట అరగంట సమయాన్ని కేటాయించుకొని, వాటిని పరిశీలించి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి డబ్బుని మూడు రోజుల్లోకల్లా అందేట్లు ఆదేశాలు జారీ చేయడం జరుగుతోంది. ఈ 30వేల రూపాయలు పేషంట్‌కి చాలకపోగా, ప్రతి వారు ఆసుపత్రికి తిరిగి నానా ఇబ్బందులు పడే పరిస్థితులు ఉన్నాయి. వీరు పడుతున్న బాధలను చూసి ముఖ్యమంత్రి గారు చలించి పోయి రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకానికి రూపొకల్పన చేసి పేదలకు చేయూతనివ్వడానికి, వైద్య రంగాన్ని ప్రజల ముందుకు తీసుకువెళ్లడం జరిగింది. సోదరీమణి మసాల పద్మజ మాట్లాడుతూ, కార్పోరేటు ఆసుపత్రులకు డబ్బుని దోచిపెడుతున్నారని, ఇన్స్యూరెన్స్‌ని కూడా ఒకే సంస్థకి ఇచ్చారని అన్నారు.

(అంతరాయం)

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు : అడిగిన వాటికి సమాధానం చెప్పకపోతే ఎట్లా. ఏదైనా రహస్యం ఉంటే చెప్పకపోవచ్చు.

శ్రీమతి గల్లా అరుణకుమారి : సోదరీమణి పద్మజ గారు స్వయంగా డాక్టరు. ఇన్స్యూరెన్స్ కంపెనీలకు దోచిపెడుతున్నట్లు చెప్పారు. ఇన్స్యూరెన్స్ వారు, ప్రైవేటు ఆసుపత్రుల వారు ముఖ్యమంత్రి గార్కి చుట్టాలు కాదు. మాకు బంధువులు కారు. మాకు పేషంట్స్ ముఖ్యం. పది పదిహేను సంవత్సరాలుగా కుంటుపడిన వైద్య, ఆరోగ్యాన్ని మరియు ప్రభుత్వ ఆసుపత్రులకు చేయూతనిచ్చి, ప్రభుత్వాసుపత్రులకు తగినన్ని నిధులు కేటాయించి, వాటిని పైకి తీసుకురావడం జరుగుతోంది. అన్ని ప్రభుత్వాసుపత్రుల్లో ఆపరేషన్స్ నిర్వహించే నిమిత్తం సౌకర్యాలు లేకపోవడాన్ని గుర్తించి, రోగులకు సరైన న్యాయం చేయాలన్న ఉద్దేశ్యంతో, పేద మధ్య తర గతి వర్గాలు ఆపరేషన్స్ చేయించుకోలేని పరిస్థితుల్లో ఉంటే వారిని కాపాడడానికి ఈ ఆరోగ్యశ్రీ పథకాన్ని పెట్టడం జరిగింది. నేటికి ఈ కార్యక్రమాన్ని పెట్టి 16నెలలైంది. 3684 మెడికల్ క్యాంపులను కండక్ట్ చేయడం జరిగింది. 58,678 సర్జరీలు చేయడం జరిగింది. దీనికి గాను రూ.267 కోట్లు ఖర్చు చేయం జరిగింది. ప్రభు త్వాసుపత్రుల్లో సర్జరీల సంఖ్య 6233 జరిగాయి. ప్రైవేటు ఆసుపత్రులో 52,677 సర్జరీలు జరిగాయి. ప్రభు త్వాసుపత్రులకు రూ.30 కోట్లు ఖర్చు చేయగా ప్రైవేటు ఆసుపత్రులకు రూ.237 కోట్లు ఖర్చు చేశాము. క్యాంపులు చేసిన పేషంట్స్ 7,51,627 కాగా దీనికి గాను గుర్తించిన నెట్ వర్క్ హాస్పిటల్స్ 344, ప్రభుత్వ ఆసు పత్రులు 86 ప్రైవేటు ఆసుపత్రులు 258. జూలై 17వ తేదీ నుండి రాష్ట్ర వ్యాప్తంగా ఈ పథకాన్ని విస్తరించాము. తొలుత మూడు జిల్లాల్లో చేపట్టి, వాటి నుండి వచ్చిన సత్ఫలితాలను చూసి నేడు రాష్ట్ర వ్యాప్తంగా జూలై 17 నుండి ఆరోగ్యశ్రీ (2) పథకాన్ని అఖిల భారత కాంగ్రేస్ జాతీయ అధ్యక్షురాలు శ్రీమతి సోనియా గాంధీ గారి చేత ప్రారంభించామని తెలియజేస్తున్నాను. ఆరోగ్య శ్రీ (1) ద్వారా 330 సర్జికల్ ప్రొసీజర్స్ ఉండగా, ఆరోగ్యశ్రీ (2)లో 533 సర్జికల్ మెడికల్ ప్రొసీజర్స్ని పెట్టడం జరిగింది. మొత్తం 863 మెడికల్ సర్జికల్ ప్రొసీజర్స్ ఉన్నాయి. 344 మెడికల్ ప్రొసీజర్స్ కాగా మిగిలినవి సర్జికల్ ప్రొసీజర్స్. మూగ, చెముడు ఉండేవారికి 98 ఆపరేషన్స్ చేయడం జరిగింది. దీనికి గాను ఆరు కోట్ల 58 లక్షల రూపాయలను ఖర్చు చేయడం జరిగింది. ముఖ్యమంత్రి గారి సాహసోపేతమైన నిర్ణయం వల్లే ఈ కార్యక్రమం రావడం జరిగింది. దీంట్లో 44శాతం మహి ళలైతే, పిల్లలు 11 శాతం. 45 సంవత్సరాల లోపు ఉన్న 65 శాతం మందికి సర్జరీలు చేయడం జరిగింది. ఒకే ఇన్స్యూరెన్స్ కంపెనీకి ఇచ్చారని, కడపతో సంబంధం ఉందని, ముఖ్యమంత్రి గారి కుటుంబానికి సంబంధం ఉందిని అపవాదులు వేయడం జరిగింది. ఇది ఎవరో కన్నుకప్పి చేసిన కార్యక్రమం కాదు. రాజీవ్ ఆరోగ్య శ్రీ కార్యక్రమం మొదలు పెట్టినప్పటి నుండి బిడ్డింగ్ అప్లికేషన్స్ని ఓరియంటల్ ఇన్స్యూరెన్స్ కంపెనీ, న్యూ ఇండియా ఇన్స్యూరెన్స్, యునైటెడ్ ఇండియా ఇన్స్యూరెన్స్, రిలయన్స్ ఇన్స్యూరెన్స్, చోళమండలం, టాటా ఏజన్సీ, ఐ.సి.ఐ.సి.ఐ. లాంబార్డ్, అపోలో , డి.వి.కె, స్టార్ ఇన్స్యూరెన్స్ కంపెనీలు పాల్గొనడం జరిగింది. వీటిలో ఐ.సి.ఐ.సి.ఐ. లాంబార్డ్ రూ.800 కోట్ల వరకు బిడ్ చేయడం జరిగింది. అందరిలోకి తక్కువగా ఎవరైతే బిడ్ చేశారో వారిదే తీసుకోవడం జరిగింది. పేద వారి కోసం ప్రవేశపెట్టిన కంపెనీ కాబట్టి

మ.1.40

యావరేజ్గా ఒక బిపిఎల్ కుటుంబానికి రూ. 250 చొప్పున సంవత్సరానికి అని, తర్వాత ఇప్పటి వరకూ 23 జిల్లాలకు గాను రూ. 368.69 కోట్లు ప్రీమియం చెల్లించడం జరిగింది. ఇప్పుడు బిడ్ చేసింది , ఎవరు అయితే లోగా బిడ్ చేశారో వారికి ఇవ్వడం జరిగింది. అందులో ఈ స్టార్ ఎలయిడ్ ఇన్స్యూరెన్సు వారు లోగా

బిడ్ చేసి ముందుకు రావడం జరిగింది కాబట్టి వారికి ఇవ్వడం జరిగింది. ఇందులో వాళ్లకు బంధువులా, నీళ్లకు బంధువులా అని ఏదీ లేదు. అందరూ పాల్గొన్నారు. మరి లాస్ట్ వరకూ ఒక ఇన్స్యూరెన్సు వారు పాల్గొని మేము పార్టిసిపేట్ చేస్తామని చెప్పి చివరకు ఎమ్ఓయు చూసిన తర్వాత ఈ రూల్సు రెగ్యులేషన్సు మేము మీట్ కాలేము అని విరమించుకోవడం చేస్తామని చెప్పడం జరిగింది. అప్పుడు మేం ఎంతో ఇబ్బంది పడి , ఈ స్టార్ హెల్తు ఇన్స్యూరెన్సు వారు వస్తే వారికి మళ్లీ ఇవ్వడం జరిగింది. ఈ విధంగా చేశాం తప్ప, ఈ ఇన్సూ్యరెన్సు వారికి ఎంత డబ్బు వుంది? అది చిన్న కంపెనీనా, పెద్దదా అని ,చూడలేదు అధ్యక్షా. చిన్న కంపెనీని ఎంకరేజ్ చేయకూడదా? పెద్ద కంపెనీలనే ఎంకరేజ్ చేయాలా? మనం కూడా ఎక్స్‌పీరియన్సు లేని వారిని....

డా వై.ఎస్. రాజశేఖర రెడ్డి : అదీ మరి చిన్న కంపెనీ ఏం కాదు. అది కాదు రెగ్యులేటరీ అథారటీ క్లియరెన్సు ఇచ్చినవై వుండాలి.

శ్రీమతి గల్లా అరుణ కుమారి: వారు చిన్న కంపెనీకి ఎందుకు ఇచ్చారని అడిగారు సార్. రెగ్యులేటరీ అథారటీ క్లియరెన్సు ఇచ్చిన వారే దానిలో పార్టిసిపేట్ అయ్యారు. దానిలో దీనికి ఇవ్వడం జరిగింది. అంతే తప్ప ఇన్సూ్యరెన్సు వారు ఒక్కరే వచ్చి వారికి ఇవ్వడం జరగలేదు.

అంతేగాకుండా ఈ గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో మలేరియా, డయేరియా వంటివి వస్తున్నాయని వాటిని గురించి పట్టించుకోవడం లేదని అంటున్నారు. ఆరోగ్యశ్రీ పథకంలో 108 లో ఎమర్జెన్సీ సర్వీసులు ,104 హెల్త్ హెల్ప్ లైన్ మరియు ఫిక్స్‌డ్ డే హెల్త్ సర్వీసులు మొదలు పెట్టడం జరిగింది. లిటిల్ హార్ట్ కార్యక్రమం ద్వారా వచ్చిన పిల్లలకు గుండె ఆపరేషన్సు, మారుమూల గిరిజన గ్రామీణ ప్రాంతాలలో వైద్య నర్సింగ్ కళాశాలలు మరియు ఏఎన్ఎమ్ఎస్ స్కూల్సు కూడా ఏర్పాటు చేయడం జరిగింది. గ్రామీణ ఆరోగ్య మిషన్ ద్వారా గ్రామీణ గిరిజన ప్రాంతాలలో వైద్య సేవలను మెరుగుపర్చడం జరిగింది. వైద్య పేరా మెడికల్ నియామకాలు చేశారు. వైద్య ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమానికి బడ్జెటు భారీగా పెంచడం జరిగింది. రాష్ట్రంలో భారత ప్రజారోగ్య ఫౌండేషన్ ఏర్పాటు చేయడం జరిగింది. బోధనా సిబ్బందికి యుజిసి స్కేల్సు కూడా అమలు చేయడం జరిగింది. డిఎఫ్ఐడి సహకారంతో ఆరోగ్య సంస్కరణలు చేశాం . వైద్య విద్యా పరిషత్తు హాస్పటల్ మరియు రెండు బోధనా ఆసుపత్రులను స్థాయిని పెంచడం జరిగింది.

అదిగాకుండా, ఆరోగ్యశ్రీ సర్జరీ ప్యాకేజ్‌లో సర్జరీ చేసిన వారికి, చేయని వారికి కూడా స్క్రీనింగ్‌గు చేయడానికి కావలసినంత అమౌంటు వుంది. ఇది క్యాష్ లెస్ అంటే డబ్బు లేకుండా అమలు చేస్తామని ఆసుపత్రులన్నీ ఒప్పందం చేసుకున్నాయి అధ్యక్షా.

ముఖ్యమంత్రి గారు కూడా ప్రతి మీటింగులో చెబుతున్నారు, పేషెంటు హెల్తు కార్డుగాని, వైటు రేషన్ కార్డు గాని వున్న వాళ్లు ఎవరైనా హాస్పటలుకు వెళ్లినట్లైతే, వాళ్లు హాస్పటల్‌లో చేరినప్పటినుంచి వచ్చేంత వరకు వైద్య పరీక్షలు గాని, ఆపరేషన్సు చేయడం గాని, మందులు ఇవ్వడం గాని, వైద్యం చేయడం గాని అన్నీ చేసి వారు బయటకు పంపించే పరిస్థితి ఇందులో వుంది. కాబట్టి రాజీవ్ ఆరోగ్యశ్రీలో ఇంకొక మంచి పని చేశారు. ఇది వరకు రూ. 20 వేలు ఆదాయం వుండే వారికి రేషను కార్డు రావడం జరిగేది. ఇప్పుడు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ముఖ్యమంత్రి గారు మంచి ఆలోచన చేసి రూరల్ ఏరియాలలో రూ. 60 వేలు, అర్బన్‌లో రూ. 75 వేలు కు ఆదాయాన్ని పెంచి వారికి రేషన్ కార్డులు ఇవ్వడం జరుగుతోంది. దీనిని

అనుసరించి రాష్ట్రంలోని 70 శాతం ప్రజలకు రేషన్ కార్డులు రావడం జరుగుతోంది. వారందరికీ హెల్తు కార్డులు ఇవ్వడం జరుగుతోంది. అదే విధంగా రాష్ట్రంలోని 1.82 లక్షల కుటుంబాలకు అంటే మొత్తం రాష్ట్రంలో 90 శాతం జనాలకు ఇవన్నీ వర్తింప జేయబడుతున్నాయి. కమిటీలు అవీ అని వారన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీలో ప్రతి ఒక్కరికీ కూడా ఏ పార్టీ అయినా, ఎవరైనా సరే ఫలానా వారికి గుండె జబ్బు వచ్చింది అని తీసుకు వచ్చినట్లైతే వారందరికీ కూడా వైద్యం చేయడం జరుగుతోంది.

నేను ఫస్టు ఈ మంత్రి పదవి లోకి వచ్చినప్పుడు, ఈ శాఖ నాకు వచ్చినప్పుడు, ముందుగా శ్రీకాకుళం జిల్లాకు వెళ్లడం జరిగింది. మొదటి విడతలో రోగులతో ఇంటరాక్ట్ అవడం జరిగింది. ఇక్కడ శ్రీకాకుళం జిల్లాకు చెందిన వారు ఎవరైనా వుంటే వారికి తెలిసే వుంటుంది. అప్పుడు పాలకొండ అనే ప్రాంతంలో ఆనంద చౌదరీ అనే అతనికి హార్టు ఆపరేషన్ చేయడం జరిగింది. అతనిని మేం చూడటానికి వెళ్లడం జరిగింది. అప్పుడు అతడు చాలా సంతోష పడటం జరిగింది. అతను ఇలా అన్నాడు. ' ' అమ్మా నేను ఈ మండలంలో తెలుగు దేశం పార్టీలో చాలా యాక్టివ్‌గా వుండేటువంటి లీడర్‌ని '' అన్నాడు. నేను ఈ విషయం ఎందుకు చెబుతున్నాను ఇంతకు ముందు కొందరు మెంబర్సు పొలిటికల్‌గా మాట్లాడారు కాబట్టి నేను కూడా లెక్కలే కాకుండా జరిగిన వాస్తవాలు కూడా కొద్దిగా చెప్పాల్సి వస్తున్నది. మీ దృష్టికి తీసుకు రావలసి వస్తున్నది. జరిగిన వాస్తవం ఏమిటంటే , ఆయన తన పేరు ఆనంద చౌదరి అనీ, అతను ఆ మండలంలో తెలుగు దేశం పార్టీకి చెందిన యాక్టివ్ లీడరుననీ, తాను తెలుగు దేశం పార్టీకి చెందిన జెండాను మోసి మోసి అతని భుజాలు కాయలు గాసాయని , అయినా తాను తన గుండె జబ్బుకు సంబంధించిన విషయమై చంద్ర బాబు నాయుడి గారి వద్దకు వెళ్లానని, అక్కడ వున్న లీడర్సు దగ్గరకు వెళ్లడం జరిగిందని తెలిపారు. అయినా కాని ఎవరూ కూడా కొంచెం కూడా వైద్యం విషయమై ఉపకారం చేయలేదు. కాని ఈ రోజు ఈ రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం పెట్టినప్పుడు నేను ఆ క్యాంపుకు వెళ్లడం జరిగింది అన్నాడు. అక్కడ వున్న వారందరికీ తాను ఏపార్టీకి చెందిన వాడో తెలుసుట. అలా తెలిసినప్పటికీ, అక్కడ వున్న వారు తనను ఏ పార్టీకి చెందిన వాడని అడగకుండా , తనకు ఏ జబ్బు వుందని తెలుసుకుని , దగ్గరకు తీసుకుని తనకు ఈ ఆపరేషను చేశారని చెప్పడం జరిగింది. అతనికి 8 మంది బిడ్డలు, నలుగురు అక్క చెల్లెళ్లు వున్నారనీ, మొత్తం తమ కుటుంబం 60 మంది అని , తాను ఆ కుటుంబానికి పెద్దననీ, ఆరోగ్యానికి పెద్దననీ చెప్పడం జరిగింది. నన్ను రక్షించి నందుకు నేను నిజంగా ఈ గుండెల్లో ఈ ముఖ్యమంత్రి గారిని దాచుకుని సేవచేసుకుంటానని ఎంతో సంతోషంగా చెప్పడం జరిగింది అధ్యక్షా. ( అధికార పార్టీ నుండి కరతాళ ధ్వనులు )

అదే విధంగా ఈ రాష్ట్రంలో రాజీవ్ ఆరోగ్యశ్రీ ఈ రాష్ట్రంలో వున్న పేద వారందరికీ ఆరోగ్యం కోసం పెట్టారో, అదే విధంగా రాష్ట్రంలోని మూగ– చెవుడు అనే వారు ఇంక ఎవరూ వుండ కూడదు అనే ఉద్దేశ్యంతో రూ. 6 లక్షలు గాని, రూ. 8 లక్షలు అయినా గాని ఈ మూగ చెవుడు రోగులకు వెచ్చించి , ఫారిన్ నుంచి అధునాతనమైన ఎక్విప్‌మెంట్ తెప్పించి ఆపరేషన్ చేయించడం జరిగింది. ఈ మధ్య చిత్తూరు జిల్లాలో మీటింగు పెట్టినప్పుడు పలమనేరులో ఆపరేషను అయిన ఈ మూగ చెవుడు పిల్లలను మా ఆరోగ్యశ్రీ చీఫ్ ట్రస్టు వారు తీసుకు రావడం జరిగింది. అప్పుడు ముఖ్యమంత్రి గారు ఆ ఆపరేషను అయిన పిల్లలను వారి పేరేమిటని అడిగారు. అప్పుడు ఆ పిల్లలు తమ పేర్లు చెప్పగలుగుతున్నారు. అదే విధంగా ఆ పిల్లల తల్లిదండ్రులు వచ్చి ' నాయనా మేము చరిత్రలలో చూశాం, పురాణాలలో చదివాము, సినిమాలలో చూశాం. దేవుడు చేయి ఇలా పెట్టగానే మూగ, చెవుడు, కుంటి వున్న వారు ఏ అవకరాలూ లేకుండా సాధారణంగా మారిపోతారు. బాగు అవుతుందని చూశాము. నిజానికి మేము ఏం పాపం చేశామో, ఏం ఖర్మ చేశామో,

ఇటువంటి పిల్లలు పుట్టారు ఎలాగురా అని అనుకుంటున్న, బాధ పడుతున్న తరుణంలో మీరు కలియుగ దైవం లాగా వచ్చి మా పిల్లలకు ఈ వైద్యం చేయించడమే కాకుండా, ఆపరేషన్సు చేయించడమే కాకుండా, మాట తెప్పించడమే కాకుండా వాళ్ల ద్వారా మమ్మల్ని , నోరారా అమ్మా , నాన్నా అని పిలిపించుకునే యోగ్యత కల్పించారు. కాబట్టి, ' మీరు మా కలియుగ దైవం . మీ సేవ మేం ఎప్పుడూ చేసుకుంటాం ' అని కూడా వారు చెప్పడం జరిగింది అధ్యక్షా. ప్రజా పథ పెట్టినప్పుడు మీరు కూడా వెళ్లి వుంటారు. ప్రతి ఒక్క శాసన సభ్యుడూ, అందరూ కూడా వచ్చి వుంటారు. ఎక్కడకు వెళ్లినా కూడా 10 నుంచి 20 మంది దాకా వైద్యం చేయించుకున్న పేషెంట్సు వస్తున్నారు. హార్టు ఆపరేషను చేయించుకున్న వారంతా తమ చొక్కాల గుండీలు విప్పి చూపిస్తున్నారు. ' చూడండమ్మా మాకు హార్టు ఆపరేషను జరిగింది, మేమందరం చాలా బాగున్నాం . మేమందరం మీకు ఋణపడి వుంటాం, ఈ మచ్చ మాసిపోనంతవరకూ మీ ముఖ్యమంత్రిని, మీ పార్టీని మిమ్మల్ని మరచి పోమని చెప్పి చెబుతున్నారు. ఆ విధంగా ఇటువంటి విప్లవాత్మకమైన వైద్య విప్లవాన్ని ప్రజల ముందుకు తీసుకు వెళ్లి ఇన్ని ఆపరేషన్సు అవి జరుపుతూ వుంటే, మరి గవర్నమెంటు హాస్పటల్సు కోసం వేచి చూస్తే ఇన్ని ఆపరేషన్సు జరిగేవా? నేను గవర్నమెంటు హాస్పటల్‌ను కించపరచడం లేదు. ఒక పేషెంట్ ' అమ్మా రాజ శేఖర రెడ్డి గారు 10 సంవత్సరాల క్రితమే ముఖ్యమంత్రి అయితే ఈ వైద్య రంగం ఇంకా ఎంతో బాగు పడి వుండేదని ' అన్నాడు . పది సంవత్సరాల క్రితం మా ముఖ్యమంత్రి గారు ముఖ్యమంత్రి గారు అయి వుంటే ఎటువంటి లోపాలూ లేకుండా ఈ పిహెచ్‌సి సెంటర్సు నుండి , ఈ ఏరియా హాస్పటల్సే కాదు పెద్ద పెద్ద హాస్పటల్సు కూడా ఎంతో బాగుండేవి అధ్యక్షా. ఈ రోజు వైద్య రంగానికి మేం ఎంత ఖర్చు పెట్టామో, వారు ఎంత ఖర్చు పెట్టారో లెక్కలు చూసుకోమనండి అధ్యక్షా. కొన్ని కార్యక్రమాలు చేసేపుడు కొన్ని పొరపాట్లు జరుగుతాయి. వాటిని గురించిన సూచనలు ఇవ్వమని ప్రతిసారి గౌరవ సభ్యుల్ని అడుగుతున్నాం, వారు ఇచ్చిన సూచనలు తీసుకుంటున్నాం .

మ.1.50

వాటి గురించి విచారిస్తున్నాము. కొన్ని పొరపాట్లు జరగవచ్చు, వాటిని సరిదిద్దుకుంటాం. అదేవిధంగా, కొన్ని ఆసుపత్రులలో మిస్‌యూజ్ జరిగితే, వాటిని బ్లాక్ లిస్ట్‌లో పెట్టడం జరిగింది. కాబట్టి, నేను చెప్పేది ఒక్కటే అధ్యక్షా, కొన్ని కార్పోరేట్ ఆసుపత్రులు గాని, ఇన్సూరెన్స్ వాళ్లు గాని, చుట్టాలు బంధువులు కాదు. ఈ పథకం ప్రకారం మాకు పేషెంట్ ముఖ్యమని, నేను గౌరవ సభ్యులకు మనవిచేస్తున్నాను. పేషెంట్‌కి ఏవిధమైన హాని జరిగినా ఈ ప్రభుత్వంగాని, మేముగాని, అధికారులు గాని ఊరుకునే ప్రసక్తే లేదు. ఈ పథకాన్ని ముందుకు తీసుకువెళ్లి, ప్రతి ఒక్కరి ఆరోగ్యం బాగుచేయాలని, అందరూ కష్టపడుతున్నారు.

ఉదాహరణకు, అనంతపురం జిల్లాలో ఆరోగ్య శ్రీ పథకం పెట్టేనాటికి, పుట్టపర్తి సాయిబాబా ట్రస్ట్ ద్వారా గుండె ఆపరేషన్స్ చేయించుకోవడానికి 800 మంది, అయిదారు సంవత్సరాల నుండి, వెయిటింగ్ లిస్ట్‌లో ఉన్నారు. 800 మంది అయిదారు సంవత్సరాలు వెయిటింగ్ లిస్ట్‌లో ఉండి, ఎప్పుడు వాళ్ల గుండెకు అపరేషన్లు జరిగేది, వాళ్లు బ్రతికేనా.. సచ్చేనా.. అర్థం కాని పరిస్థితుల్లో, ప్రభుత్వం ఈ ఆరోగ్య శ్రీ పథకాన్ని, ప్రభుత్వం ప్రవేశపెట్టింది. తరువాత కేవలం మూడు నెలల్లోనే 800 ఆపరేషన్లను పూర్తి చేయడం జరిగింది. ఇదంతా ఎందుకు చెపుతున్నానంటే, పేదవాడు ఎప్పుడూ చేయించుకోలేని, పెద్దపెద్ద ఆపరేషన్లు చేయడం కోసం ఈ ప్రభుత్వం ఎంత డబ్బైనాసరే ఖర్చుపెట్టడానికి, ముందుకు వచ్చి, రూ.455 కోట్ల, ఆరోగ్య శ్రీ పథకానికి, 104, 108 అన్నీ కలిపి రూ.1000 కోట్ల ఖర్చు పెట్టడానికి ముందుకు వచ్చి, ఖర్చుపెడుతోంది. ఇందులో మీరందరూ కూడా చెప్పిన సూచనలన్నీ, పరిగణనలోనికి తీసుకొని పరిశీలించడం జరుగుతుంది. ఇందులో

గౌరవసభ్యులందరూ కూడా ఎక్కడైనా గాని చిన్నచిన్న పొరపాట్లు జరిగితే మా దృష్టికి తీసుకురాండి. అయితే, అక్కడ వాళ్లు చనిపోయారు.. ఇక్కడ వీళ్లు చనిపోయారని గాలి కబుర్లు కాకుండా..., పూర్తి వివరాలు, ఏ పేషెంట్, ఎక్కడ, ఏ హాస్పటల్ ఎందుకు జరిగిందట్లా, అని వివరాలతోసహా మా దృష్టికి తీసుకురండి, వాటిని ఎట్టి పరిస్థితులలోను ఎంతటివారైనా వదిలేది లేదు, వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఇందులో పెషెంట్ ముఖ్యం, ఈ విషయంలో మనమందరం కలుద్దాం. మీరు మేము కలసి దీనిని ముందుకు తీసుకుపోవాలని కోరుకుంటూ సెలవుతీసుకుంటున్నాను.

శ్రీ పి. సుబ్బా రెడ్డిః అధ్యక్షా, గౌరవ మంత్రిగారు ఉపన్యాసం చాలా బాగా ఎలాబరేట్‌గా ఇచ్చారు. పైగా తొందరలో సుధీర్ఘంగా మాట్లడడం వలన తొందరలో ఒక చిన్న పొరపాటు జరిగిందని నేను భావిస్తున్నాను. "పేదల కోసం పెట్టిన కంపెనీ " అని మాట్లాడారు. దయచేసి ఆ పదాలను రికార్డులలో నుంచి తొలగించాలి. "పేదల కోసం పెట్టిన పథకం " ఇది.

శ్రీమతి గల్లా అరుణ కుమారిః గౌరవ సభ్యులు ఏవిధంగా విన్నారో మరి కంపెనీ అనే మాట నేను ఉపయోగించలేదు. కావాలంటే సి.డి వెరిఫై చేయించండి.

శ్రీ పి. సుబ్బా రెడ్డిః అది పేదల కోసం పెట్టిన పథకం, పొరపాటున దొర్లిందేమో...

శ్రీ దాడి వీరభద్ర రావుః అధ్యక్షా, ఆసుపత్రులు ఆరోగ్య శ్రీ పథకం నిర్వహించేటప్పుడు, ఇంకా కొంత అనిశ్చితమైన పరిస్థితులు ఉన్నాయి. వాటికి తగిన సూచనలు అందించి, స్ట్రిక్ట్‌గా వాటిని అమలు చేస్తే, ప్రజలకు ఇబ్బంది లేకుండా ఉంటుంది. ఉదాహరణకు గ్లోబల్ ఆసుపత్రికి ఒక కిడ్నీ పేషెంట్ వెళ్లితే, కిడ్నీకి సంబంధించి కొన్ని మాత్రమే మాకు ఇచ్చారు, మిగిలినవి యశోద ఆసుపత్రికి ఇచ్చారు. అక్కడికి వెళ్లి టెస్ట్‌లు చేపించుకొని రమ్మని, అక్కడకి రిఫర్ చేయడం జరిగింది. ఈ టెస్ట్‌లన్నీ చేపించుకున్న తరువాత మళ్లీ వేరే ఆసుపత్రికి వెళ్లవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. ఇంతకుముందే ఒక హార్ట్ పేషెంట్ కేర్ హాస్పటల్‌కి వెళ్లితే, మాకు టెస్ట్‌లు చేయడానికి ప్రొవిజన్ లేదు, టెస్ట్‌లన్నింటికీ డబ్బులు కట్టండి, సర్జరీ చేయాలంటే మాత్రం టేకప్ చేస్తామన్నారు. మళ్లీ వాళ్లు స్టార్ హాస్పటల్‌కి వెళ్లితే, మాదగ్గర టెస్ట్‌లకు కూడా అవకాశం ఉంది. మేము టెస్ట్‌కూడా చేస్తామని, వారు టెస్ట్‌లు చేయడం జరిగింది.

కాబట్టి, ఈ సందిగ్ధత ఎందుకు వచ్చింది? ప్రభుత్వం సరైన గైడ్‌లైన్స్ ఇచ్చారా? లేదా? అవసరమైనట్లయితే, ఆసుపత్రులన్నింటితో ఒక సమావేశం ఏర్పాటు చేసి, ఈ గ్యాప్ ఆఫ్ కమ్యూనికేషన్ ఎందుకు వచ్చిందో చూడాలి. పేషెంట్లకు ఒక ఆసుపత్రినుండి వేరే ఆసుపత్రికి వెళ్లే ఓపిక ఉండదు. కాబట్టి, మిగిలిన వాటికి డబ్బు చెల్లించి, అక్కడే వైద్యం చేపించుకునే పరిస్థితి వస్తుంది. అది లేకుండా ఉండేవిధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము.

అదిగాక, ఇందులో చాలా ల్యాప్సెస్ కనిపిస్తున్నాయి. గౌరవ సభ్యులు పువ్వాడ నాగేశ్వరరావుగారు కొన్ని కేసులు చెప్పడం జరిగింది. కడప జిల్లాలో కూడా మరికొన్ని ల్యాప్సెస్ జరగడం జరిగింది. ఆరోగ్య శ్రీ పథకం క్రింద వైద్య సేవలు పొందిన వారు, నిరంజన్ కాలనీకి చెందిన మనోజ్ కుమారు చనిపోయాడనేది ఒకటి. రెండు, తొండూరు మండలంలో క్రిష్టగారి పల్లికి చెందిన ఖాసిం అనే వ్యక్తి గుండె జబ్బుకి వైద్య పరీక్షలు చేపించుకొని

మార్గమధ్యంలోనే చనిపోయాడు. ఇలాంటివి అక్కడక్కడ వస్తున్నాయి. అలాగే చెపుతున్నాను....(మైక్ కట్ అయ్యింది)

డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డిః అట్లా కాదు, వీరభద్ర రావు గారు ఎక్కడైనా ఆపరేషన్ చేపించుకోవడానికి వెళ్లిన వాళ్లు నూటికి నూరు పాళ్లు అందరూ వెనక్కి వస్తారన్నది నమ్మకమా? అసలు మనం ఇక్కడ నుంచి రోడ్డు దాటి మన క్వార్టర్స్‌కి చేరతామనే గ్యారంటీ ఇవ్వగలుగుతామా? ఏదైనా జరగవచ్చు.. ఎక్కడైనా జరగవచ్చు.. ఎప్పుడైనా జరగవచ్చు.. ఇంకా మీరు అన్నారు కదా, ఎక్కడన్నా చిన్నచిన్న లోటుపాట్లు ఏమైనా ఉంటే, ఇంకా వాళ్లను పిలవాలి. We will have some work-shops, టీతింగ్ ప్రాబ్లంస్ ఉంటాయి. Such a big major programme this is. టీతింగ్ ప్రాబ్లమ్స్ ఏమిలేవు, నూటికి నూరు పాళ్లు అంతా చక్కగా జరుగుతుందని, మేము సర్టిఫికెట్ ఇవ్వడం లేదు. ఇంకా, చిన్నచిన్న సమస్యలు ఉన్నాయి. మీరు అన్నట్లు, ఒక ఆసుపత్రిలో మాకు ఇది లేదు. 863 diseases are not being treated in all the 400 and odd hospitals. కాబట్టి, అటువంటప్పుడు, మీరు చెప్పే సమస్యలు వస్తునే ఉంటాయి.

అందుకనే ఈమధ్యలోనే ఒక వర్క్‌షాప్ పెట్టుకొని, ఇటువంటి చిన్నచిన్న టీతింగ్ సమస్యలు ఏమి రాకుండా చూడడానికి, ఒక వర్క్‌షాప్‌తోనే పూర్తై పోతాయని అనడం లేదు. పీరియాడికల్‌గా ఇటువంటి వర్క్‌షాప్స్ పెట్టి, పేషెంట్స్‌కి కూడా ఒక హెల్ప్ లైన్ ఉంది ప్రత్యేకంగా, ఆ హెల్ప్ లైన్‌లో ఎక్కడైనా కంప్లైంట్ ఇచ్చేదానికి, ఎక్కడ ఏవిధమైన సమస్య వచ్చినా కూడా కంప్లైంట్ ఇవ్వమని చెపుతున్నాము. అది కొంత ఎక్కువగా పాపులరైజ్ చేయవలసి వస్తుంది. అది కాకుండా 10 percent 3rd party verification పెడుతున్నారు. ఆ పది శాతంలో మా దృష్టికి వచ్చినప్పుడు, మాకంతటికి మేముగా పేషెంట్ దగ్గరికి వె ళ్తున్నాము ఎక్కడైనా సమస్యలు వచ్చినప్పుడు. నిన్న ఆదిలాబాద్‌కి వెళ్లితే ఆదిలాబాద్‌లో మా ఎం.పి గారే చెపుతున్నారు. ఏదో హాస్పటల్‌కి వెళ్లాను అక్కడ 23 మంది పేషెంట్లు ఉన్నారు. 23 మందితోనూ మాట్లాడాని, 20 మంది చిన్నచిన్న కంప్లైంట్స్ ఉన్నాయని చెప్పారు. 23 మంది పేషెంట్లు అక్కడ ఉంటే, 20 మందికి చిన్నచిన్న కంప్లైంట్స్ ఉన్నాయని మా ఎం.పినే పబ్లిక్ మీటింగ్‌లో అన్నారు. దాచిపెట్టుకోవలసిన అవసరం మాకు లేనేలేదు.

It is a very innovative programme. బేసిక్‌గా పబ్లిక్ ప్రయివేట్ పార్టిసిపేషన్‌తో బాగా జరుగుతున్న ప్రోగ్రాం. As on today according to my information, 6,033 మంది డిఫరెంట్ పేషెంట్స్ ఈ 344 హాస్పటల్స్‌లో ఉన్నారు. అంటే, క్రొత్తగా ఈ కార్పోరేట్ హాస్పటల్స్, ఏదైనా సీరియస్ కేసులు హ్యాండిల్ చేయాలంటే మామూలు సాధారణ హాస్పటల్స్ హ్యాండిల్ చేయలేవు. ఇవన్నీ దాదాపు ఒక లెవెల్ దాటి ఫైరేంజ్ మెడికల్ ట్రీట్‌మెంట్స్ అంటారు. ఈ ఫైరేంజ్ మెడికల్ ట్రీట్‌మెంట్ ఏర్పాటుచేసుకోవడానికి, as on today 6,033 పడకలు కార్పోరేట్ ఆసుపత్రిలో గాని, పెద్దపెద్ద ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రత్యేకమైన ట్రీట్‌మెంట్లుగాని చేస్తున్న, బెడ్స్ స్ట్రెంత్ ఇంత ఉంది. ఈ 6,033లో కూడా thousand beds are in various Government Hospitals. ఈ ప్రభుత్వ ఆసుపత్రులలో కూడా, వీటికి వర్తింపజేస్తున్న డిఫరెంట్ డిఫరెంట్ ప్యాకేజస్‌లో ఏమౌతుందంటే, అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో హార్ట్ ఆపరేషన్లు చేయలేము. డిఫరెంట్ డిఫరెంట్ ప్యాకేజస్, కొన్నికొన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో చేస్తున్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో చేసినప్పుడు, ఆ ప్రభుత్వ ఆసుపత్రులకు కూడా డబ్బు ఇవ్వబడుతుంది. ఈ ప్రభుత్వ ఆసుపత్రులలో ఏమిచేస్తున్నారంటే, డాక్టర్లు గాని, దీనికి సంబంధించిన సిబ్బందిగాని, అంటే నర్సింగ్

సిబ్బందిగాని, ప్యారామెడికల్స్ గాని, వార్డ్ బోయి వరకు కూడా, సపోజ్ పర్టికులర్ ప్యాకేజ్‌లో ఒక రూ.20,000/- డబ్బు హాస్పటల్‌కి వస్తుందనుకోండి. ఆ వచ్చిన రూ.20,000/-లో 35 శాతం సిబ్బందికి పోతుంది. మిగిలిన 65 శాతం ఒక ప్రత్యేకమైన నిధిగా అదే ఆసుపత్రిలో ఏర్పాటు చేసుకొని, బేసిక్‌గా ఇంకా చిన్నచిన్న ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌గాని, ఎక్విప్‌మెంట్స్‌గాని, మోడ్రనైజేషన్‌కి గాని దానిని వాడుకుంటారు. దానిని కూడా స్ట్రీమ్ లైన్ చేసి, ఫార్మలైన్ చేసి, ఆన్ లైన్ చేసే ఏర్పాట్లు చేస్తున్నాము. ప్రస్తుతం, ప్రతిది ఆన్ లైన్ అవుతుంది. ఇన్ని హాస్పటల్స్ ఉన్నప్పుడు కొన్ని ప్రయివేటు హాస్పటల్స్ మోసం చేయడానికి కూడా అవకాశం ఉంది.

మ.2.00

పేషెంటును సెలక్ట్ చేసుకొని, వాళ్లు హాస్పటల్‌కు తీసుకొని వెళ్లి వాళ్లకు ఫలానా జబ్బు ఉన్నదని చెప్పి ఆపరేషన్ చేసినంత మాత్రాన వారికి వెంటనే ఇవ్వము. ఫలానా జబ్బు ఉందని వాళ్లు ఐడెంటిఫై చేసి సంబంధించిన డీటైల్స్, ఇన్‌వెస్టిగేషన్స్ అన్ని ఫోటోస్‌తో సహా ఆన్‌లైన్‌లో పెట్టాలి . అలా పెట్టినప్పుడు ఆరోగ్యశ్రీ సెంటర్ ఉంటుంది, ఈ యొక్క ఆరోగ్యశ్రీ సెంటర్ డాక్టర్లు ఆన్‌లైన్‌లో చూసి పేషెంట్లకు సంబంధించిన వివరాలు, ఇన్‌వెస్టిగేషన్స్ అన్ని కూడా ఎగ్జామిన్ చేసి క్లియరెన్స్ ఇచ్చిన తర్వాతనే ఆపరేషన్ చేయాలి. అట్లా కాకుండా వాళ్లంతకు వాళ్లు వెళ్లి పేషెంట్లను సెలక్ట్ చేసుకొని, ఆపరేషన్స్ చేసినాము అంటే సాంక్షన్ చేసే పరిస్థితి ఉండదు . ఇంత చేసినా కూడా ఎక్కడో ఒక దగ్గర చిన్న, పెద్ద ఆసుపత్రులలో తప్పులు జరుగుతుంటాయి, కొన్ని చోట్ల పొరపాట్లు జరుగుతుంటాయి, కొన్ని చోట్ల కావాలని తప్పులు చేసేవాళ్లు కూడా ఉంటారు . కాబట్టి పది శాతం మళ్లీ ర్యాండం చెకప్ చేసే పరిస్థితి కూడా ఉంటుంది . ఆన్‌లైన్ బాగా ఎఫెక్టివ్‌గా జరుగుతుంది కాబట్టి సపోజ్ ఇప్పుడు సమయం 2.07 నిమిషాలు అయింది, 2.06 నిమిషాలకు ఒక పేషెంట్ అడ్మిట్ అయినా కూడా అతని ఫోటో అతనికి సంబంధించిని బెడ్‌సైడ్ డీటెయిల్స్, ఫోటోగ్రాఫ్, ఏమేం ఇన్‌వెస్టిగేషన్స్ ఎప్పుడెప్పుడు జరుగుతున్నాయి, ఏం ట్రీట్‌మెంట్లు అవసరం అనే డీటెయిల్స్ అన్నీ కూడా ఆన్‌లైన్‌లో ఉంటాయి . కాబట్టి పారదర్శకత అనేది చాలా ముఖ్యం ఇంత పెద్ద ప్రోగ్రాంకు, ఏ ఒక్క చిన్న తప్పు కూడా జరుగకుండా ఉండటానికి చాలా ప్రయత్నం చేస్తున్నాం .

రాజీవ్ ఆరోగ్యశ్రీలో 108, 104 చాలా ముఖ్యమైన ప్రోగ్రామ్స్. 108 ప్రోగ్రాంకు కూడా almost about 95% of the total money గవర్నమెంటుకు వస్తుంది . 108 గురించి నేను ప్రత్యేకంగా చెప్పనవసరం లేదనుకుంటాను, already ఇంతకు ముందు చెప్పాను, everyone in this House must have experienced, how effectively it is functioning. అలాగే 104 అనే కొత్త కార్యక్రమాన్ని పెడుతున్నాం, అది ఈ మాసంలోనే మహబూబ్‌నగర్, ఆదిలాబాద్ జిల్లాల్లో మొదలైంది . శ్రీకాకుళం, కడప జిల్లాల్లో కూడా ఈ మాసంలోనే ఒకటి రెండు వారాలలో మొదలౌతుంది . By October 15th or before the end of October రాష్ట్రం మొత్తం 23 జిల్లాల్లో ఏర్పాటవుతుంది . ఇందులో కూడా almost about 475 మొబైల్ హాస్పటల్స్ అంటే fixed day health service. మొబైల్ హాస్పటల్స్ ప్రైమరీ హెల్త్ సెంటర్‌కు మూడు కిలో మీటర్ల కంటే దూరం ఎక్కువగా ఉన్న 1500 కంటే ఎక్కువ ఉన్న ప్రతి హాబిటేషన్‌కు నెలకు ఒకసారి పోతాయి . పట్టణాలలో అయితే అందరు చదువుకున్నవారు కాబట్టి పీరియాడికల్‌గా 40 సంవత్సరాలు దాటిన తర్వాత ప్రతి ఒక్కరు ఆరు నెలలు, సంవత్సరానికి ఒకసారయినా హెల్త్ చెకప్, మెడికల్ చెకప్ చేసుకోవలసిన అవసరం చాలా ఉందనేది మనందరికీ తెలుసు, మనమైతే చేయించుకుంటాం . కాని గ్రామాలలో చాలా మందికి బ్లడ్ ప్రెజర్, షుగర్ ఉంటుంది, అది రెగ్యులర్‌గా చెకప్ చేయించుకోవాలనే అవగాహన కూడా చాలా మందికి ఉండదు

. ఎప్పుడో ఒకసారి ఉన్నట్టుండి some sort of cerebral hemorrhage లేక పక్షపాతం వచ్చి హాస్పటల్‌కు వెళ్తే అప్పుడు డాక్టర్లు చెబుతారు మీకు ఎన్నో రోజుల నుంచి బ్లడ్ ప్రెజర్, షుగర్ ఉందని చెబితే తప్ప వారికి తెలియదు . అట్లా కాకుండా 104 ప్రోగ్రాంలో almost about రూ.221 కోట్ల బడ్జెట్ ఉంది . మొబైల్ వ్యాన్స్ అన్నీ గ్రామాలకు వెళ్తాయి . రొటీన్ చెకప్స్ వంటి చిన్న చిన్న టెస్టులు అన్నీ చేస్తారు, గ్రామాలలో అందరినీ సెన్సటైజ్ చేసి పారా మెడికల్ సిబ్బంది అక్కడ ఉంటారు, ఆ యొక్క పారా మెడికల్ సిబ్బంది రొటీన్ ఇన్‌వెస్టిగేషన్స్ అన్నీ కూడా చేయగల్గుతారు . ఏదైనా డాక్టర్ల అవసరం పడితే కన్‌సల్ట్ చేయడానికి అందులో ఆన్‌లైన్ ఫెసిలిటీ ఏర్పాటు చేయబడింది . కేవలం చెకప్ చేయడమే కాదు యాంటీనాటినల్స్ వంటివి కూడా ఉంటాయి. అంతే కాకుండా కేవలం రెగ్యులర్ పేషెంట్లకు చెకప్ చేయడమే కాదు చెకప్ చేసిన తర్వాత వాళ్లకున్న జబ్బును బట్టి మళ్లీ ముప్పై రోజులకు మందులు కూడా ఉచితంగానే ఇస్తున్నాం . దీనికి సంబంధించి ప్రత్యేకంగా వంద కోట్ల రూపాయల బడ్జెట్ కూడా ఇచ్చే ఏర్పాటు చేశాం . కాబట్టి ఇంత పెద్దది ఎక్కడా జరుగలేదనుకుంటాను . 104 వంటి సర్వీసులు అన్ని ప్రైమరీ హెల్త్ సెంటర్స్‌లో కూడా మేం పెట్టబోతున్నాం . 475 మొబైల్ హాస్పటల్స్‌లో ఏ విధంగా ఇన్‌వెస్టిగేషన్ సెంటర్స్ ఉన్నాయో ఆ విధంగా దాదాపు 1500 ప్రైమరీ హెల్త్ సెంటర్స్ అన్నింటిలో కూడా in a phased manner ఇటువంటి ఇన్‌వెస్టిగేషన్స్ అన్ని కూడా ఫెసిలిటేట్ చేసి అల్టిమేట్‌గా we want to see to it, that all the Primary Health Centres, all the Government Hospitals ముప్పై పడకల ఆసుపత్రి కానివ్వండి, వెయ్యి పడకల ఆసుపత్రి కానివ్వండి, మెడికల్ కాలేజి ఆసుపత్రి కానివ్వండి ఇవన్నీ కూడా to the best extent possible strengthen కావాలి . ప్రతి చోట కూడా ఎక్కడెక్కడ అవసరమైతే అక్కడ వేకెన్సీస్ ఫిలప్ కావాలి . వేకెన్సీస్ ఫిలప్ చేయడానికి కూడా చాలా effort తీసుకున్నాం . కొన్ని ప్రైమరీ హెల్త్ సెంటర్స్‌లో 20, 30, 40 సంవత్సరాలైనా కూడా ఏ ఒక్క డాక్టరూ వెళ్లడు . అటువంటి ప్రైమరీ హెల్త్ సెంటర్లకు డాక్టర్ల రిక్రూట్‌మెంట్ ప్రత్యేకంగా చేశాం . అటువంటి ప్రైమరీ హెల్త్ సెంటర్లకు స్పెషల్ రిక్రూట్‌మెంట్ చేశాం కాబట్టి ఆ యొక్క ప్రైమరీ హెల్త్ సెంటర్లలోనే పని చేయాలి, అయిదు సంవత్సరాలు అక్కడనుంచి ట్రాన్స్‌ఫర్ అడుగకూడదు . ఒకవేళ ట్రాన్స్‌ఫర్ అయినా కూడా ఒక ప్రైమరీ సెంటర్ నుంచి ఇంకొక ప్రైమరీ సెంటర్‌కు మాత్రమే ట్రాన్స్‌ఫర్ లింక్ పెట్టాం .

మెడికల్ ఆఫీసర్స్, టీచింగ్ స్టాఫ్‌తో కలిపి 3,388 plus 507 నోటిఫికేషన్స్ ఇచ్చాం . దంత వైద్యులు 212 మందిని ఇప్పటి వరకు రిక్రూట్ చేశాం, 25 నోటిఫికేషన్ ఇచ్చాం . 1995 నుంచి 2005 వరకు ఒక్క దంత వైద్యుడు కూడా రిక్రూట్ కాలేదు . స్టాఫ్ నర్సులు 2,965 మందిని రిక్రూట్ చేశాం, 1500 మందిని నోటిఫై చేశాం . పారా మెడికల్ స్టాఫ్ 1194 మందిని నోటిఫై చేశాం, మళ్లీ 518 ప్రాసెస్‌లో ఉన్నాయి . MPHA-Male 1224 కొత్తగా రిక్రూట్ చేశాం. MPHA-Female 6225 కొత్తగా రిక్రూట్ చేశాం . వీళ్లందరూ కాకుండా 70,700 మంది ఆశ వాలంటీర్స్ ఉన్నారు . ప్రతి వెయ్యి ఉన్న హాబిటేషన్‌లోనూ ఒక్క ఆశ వర్కర్ ఉంటారు . ఆశ వర్కర్స్ 104 సర్వీసెస్‌ను కూడా tie-up చేస్తున్నారు . ఏ గ్రామంలోనైనా ఎక్కడైనా చిన్న విరేచనాలు వచ్చినా లేదా మలేరియా లాంటివి వచ్చినా వెనువెంటనే వారు 104 కు ఫోన్ చేసే అవకాశం ఉంటుంది . 104 services round the clock మాదిరిగా పని చేస్తుంది . ఇంకొక విషయం ఏమిటంటే మేమేదో గవర్నమెంటు హాస్పటల్స్‌ను నిర్వీర్యం చేస్తున్నామని అందరు అనుకుంటున్నారు . 6000 పడకలలో 5000 పడకలు ప్రైవేట్ హస్పటల్స్ నుంచి సామాన్య పేషెంట్లకు below poverty line ఉండే వారికి అందరికి leverage చేస్తున్నామంటే it does not mean that, గవర్నమెంట్ హాస్పటల్స్‌ను నిర్వీర్యం చేయడం కానే కాదు రాజీవ్ ఆరోగ్యశ్రీ భీమాలో ఉన్న 803 different diseases ఇవన్నీ జనరల్‌గా సాధారణగవర్నమెంటు ఆసుపత్రులలో ట్రీట్‌మెంట్ చేసేవాటికి వర్తించనివి . ఇటువంటి విధానం వర్తింపచేయాలంటే వంద పడకల ఆసుపత్రి లేక

మెడికల్ కాలేజీ ఆసుపత్రి వంటివి మాత్రమే take-up చేయగల్గుతున్నాయి . ప్రైమరీ హెల్త్ సెంటర్స్‌లోనో లేకపోతే ముప్పై పడకల ఆసుపత్రులలోనో ట్రీట్‌మెంట్ అయ్యే వాటికి ఈ యొక్క రాజీవ్ ఆరోగ్యశ్రీ వర్తించదు, అటువంటి వారు చేయలేరు .

ఇక బడ్జెట్ విషయం గురించి చూస్తే 2003-2004 తెలుగు దేశం పార్టీ అధికారంలో ఉన్న చివరి సంవత్సరంలో రూ. 1688 కోట్ల రూపాయలు మాత్రమే బడ్జెట్ అలొకేషన్ plan, non-plan together. మేం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎంత పెరిగిందంటే రూ.1688 కోట్లు ఇప్పుడు రూ.3,368 plus National Rural Health Mission క్రింద ఇంకా రూ.1200 కోట్లు. ఇవన్నీ కాకుండా సి.యం రిలీఫ్ ఫండ్ నుంచి రూ.450 కోట్లు దీంట్లో టై అప్ చేస్తున్నాం అంటే ఎంతో ఆలోచన చేయండి . Almost రూ.5000 కోట్ల రూపాయల బడ్జెట్ మెడికల్ రిక్వైర్‌మెంటుకు ఈ ఒక్క సంవత్సరంలోనే ఖర్చు పెడుతున్నాం .

మ. 2.10

(సభలో చప్పట్లు). So, on the one hand, we are taking care to see that every Government Hospital is strengthened. On the other hand, we are leveraging this sake 863 different packages in Corporate Hospitals. మెడికల్ చార్జస్, మెయింటెనెన్స్ ఇంతకు రూ. 8,000/- లు వుంటే ఇప్పుడు రూ. 16,000/-లు ఇవ్వడం జరుగుతుంది. So, in every possible way. After all, providing basic, needful medical and health facility to every person is the responsibility of the Government. We are very much aware about it. At no cost we want to dilute the Government medical services, but at the same time, we want leverages to the public through private participation. Some of the corporate hospitals are also in the service of common man. ఆ విధంగా మనం చేయగల్గుతున్నాం కాబట్టి, ఏ ఒక్కరూ పొరపాటున కూడా ఇది గవర్నమెంటు హాస్పటల్స్‌ను నిర్వీర్యం చేస్తున్నామని చెప్పడానికి వీలు లేదని నేను మనవి చేస్తున్నాను. ఇక రెండవది కూడా ఇన్సూరెన్సు కంపెనీని ఐడెంటిఫై చేసే విషయంలో, it was a totally transparent tender process. Number of Insurance Companies have participated. We have given only to the lowest bidder. అంతే తప్ప, ఏ ఒక్క చోట కూడా పొరపాటు జరుగలేదు. దానికి ఒక పెద్ద టీమ్ ఏర్పాటు చేయడం జరిగింది. ఇన్సూరెన్స్ కంపెనీలకు సంబంధించిన ఐదారుగురు నిష్ణాతులతో కలిపి ఒక ప్రత్యేకమైన టీమ్ పెట్టి ఎక్కడ ఒక చిన్న పొరపాటు కూడా జరుగకుండా దీన్ని చూసే ప్రయత్నం చేస్తున్నాం and we want to see to it, that the best of the medical facilities are available to the common man. Thank you. ( సభలో చప్పట్లు).

సార్, మంచి ఇన్సూరెన్స్ కంపెనీలను ignore చేసి, క్రొత్త కంపెనీకి ఇచ్చారనేది మాత్రం నిజం.

(అంతరాయం)

సార్, ఎంత చేసిననూ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలోనూ, గవర్నమెంటు హాస్పిటల్స్‌ను ignore చేస్తున్నారనే మాట బాగా ప్రచారంలో వున్నది.

(అంతరాయం)

గౌరవ ముఖ్యమంత్రి గారు హామి ఇచ్చారు. గవర్నమెంటు హాస్పిటల్స్‌లో వున్న స్టాఫ్ అంతా కూడా ఇప్పుడు సూపర్ స్పెషాలిటి హాస్పిటల్స్‌కు వెళ్లిపోతున్నటువంటి పరిస్థితి వచ్చింది. కాబట్టి గవర్నమెంటు హాస్పిటల్స్, ఏరియా హాస్పిటల్స్ ఏవైతే వున్నాయో, వాటి గవర్నమెంటు టీచింగ్ హాస్పిటల్స్ నుంచి కూడా

ప్రైవేట్ కార్పొరేట్ హాస్పిటల్స్‌కు వెళ్లే పరిస్థితి వచ్చింది. కాబట్టి వీటిని మేము strengthen చేస్తున్నామనేటటువంటి సిగ్నల్స్ స్ట్రిక్టుగా ఇస్తేనే తప్ప, రిటెన్షన్ అనేటటువంటిది గవర్నమెంటు హాస్పిటల్స్‌కు వుండడం కష్టమైపోతుంది. కాబట్టి డాక్టర్స్‌ను రిటైన్ చేసేందుకు ప్రభుత్వం తగినటువంటి ఏర్పాటు చేస్తేనే తప్ప పరిస్థితిలో మార్పు వుండదు. ఇవాళ చాలా గవర్నమెంటు హాస్పిటల్స్ నందు కుక్క కాటుకు మందు కూడా ఇవ్వనటువంటి పరిస్థితి వుంది. గవర్నమెంటు హాస్పిటల్స్ నందు ఓ.పి. విభాగాలు పడిపోయేటటువంటి పరిస్థితి వుంది. వీటన్నిటికి గల కారణాలను ప్రభుత్వం పరిశీలన చేయవల్సిన అవసరం వుంది. ప్రాథమిక హాస్పిటల్స్‌ను అభివృద్ధి చేసి ఇంప్రూవ్ చేయాలి. ఇంకా అదనంగా establish చేసినట్లయితే బాగుంటుందని ప్రభుత్వానికి సూచనలు ఇస్తున్నాం. ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రైవేటు హాస్పిటల్స్ మీద ప్రజల తాలుకు ఆరోగ్యం depend అయ్యే పరిస్థితిని సృష్టించకుండా ప్రభుత్వ హాస్పిటల్స్‌ను కూడా strengthen చేసేటటువంటి కార్యక్రమాలను చేపట్టవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాం.

MR.CHAIRMAN: The House is adjourned to meet again tomorrow at 10 .a.m.

**(THEN THE HOUSE WAS ADJOURNED AT 2.15 PM TO MEET AGAIN AT 10.00 A.M. i.e. ON THURSDAY, THE 28th OF AUGUST, 2008).**

\- - - - -